# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

14.03.2026 శనివారం Saturday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 233 | పేజీలు : 12 Pages : 12 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana



## రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789


## ఇంధన, గ్యాస్ కొరతపై సర్కారు అలర్ట్

- అత్యవసర సేవలకు ఆటంకం లేకుండా చర్యలు
- కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు



**దేశవ్యాప్తంగా నెలకొన్న ఇంధన, గ్యాస్ సరఫరా పరిస్థితులపై తెలంగాణ ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టింది. రాష్ట్రంలో అత్యవసర సేవలకు ఎటువంటి ఆటంకం కలగకుండా గ్యాస్ సరఫరాను క్రమబద్ధీకరిస్తామని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.**

**హైదరాబాద్, మార్చి 13:** శుక్రవారం ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్యాస్ సరఫరా అనేది కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశమని, మార్కెట్‌లో నెలకొన్న స్వల్ప కొరతను దృష్టిలో ఉంచుకుని కేంద్రం జారీ చేసిన మార్గదర్శకాలను రాష్ట్రంలో పకడ్బందీగా అమలు చేస్తున్నామని తెలిపారు. గ్యాస్ ఉత్పత్తిని పెంచామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన నేపథ్యంలో, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలతో సమన్వయం కోసం ప్రభుత్వం

మిగతా 3 లో

## చర్లపల్లికి మరో 'అమృత్ భారత్'



4

- అస్సాంలో ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభించిన ప్రధాని మోదీ
- తెలుగు రాష్ట్రాల రైల్వే ప్రయాణికులకు శుభవార్త

## ఆర్టీసీలో సమ్మె సైరన్

03

డిమాండ్లతో కూడిన నోటీస్ ఇచ్చిన జేఏసీ

## మూసీ పునరుజ్జీవం మనందరి బాధ్యత

### అభివృద్ధిని అడ్డుకోవద్దు.. సలహాలు ఇవ్వండి

ప్రతిపక్షాలకు రేవంత్ రెడ్డి సీఎం సూచన

**గోదావరి జలాలతో మూసీకి కళ.. రూ. 75 కోట్లతో బాపూఘాట్ వద్ద గాంధీ విగ్రహం**

ప్రజలు మమ్మల్ని నమ్మి అధికారం ఇచ్చారన్నారు. వారికి తాము కాపాలదారులుగా ఉంటామని స్పష్టం చేశారు. సింగపూర్, దుబాయ్, లండన్, సియోల్ నగరాలలో తాను పర్యటించానని చెప్పారు. మనకు ఏం అవసరమో అక్కడ స్టడీ చేసి వచ్చామన్నారు. మేం తెచ్చే ప్రాజెక్ట్ ఎవరికీ వ్యతిరేకం కాదన్నారు. బుల్‌డోజర్లతో కూల్చేస్తున్నారని అంటున్నారని చెప్పారు. అవి చదువుకున్నవాళ్లు మాట్లాడే మాటలా అని ప్రతిపక్షాలను ఆయన సూటిగా ప్రశ్నించారు. మూసీ ప్రాజెక్టును అడ్డుకునే వాళ్లు మూడు నెలలు అక్కడ నివసిస్తారా? అంటూ ప్రతిపక్ష పార్టీలకు చెందిన అగ్రనేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు.



**హైదరాబాద్, మార్చి 13:** మూసీ ప్రాజెక్టుపై ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం హైదరాబాద్‌లో మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుపై నిర్వహించిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తమ ప్రభుత్వానికి రాజకీయ భేదాలు ఉండొచ్చు కానీ, అభివృద్ధి విషయంలో 'పొలిటికల్ పెరాలసిస్' లేదని ఆయన కుండబద్దలు కొట్టారు. హైదరాబాద్ ఆర్థిక వ్యవస్థను ప్రపంచస్థాయికి తీసుకెళ్లేందుకే ఈ

మిగతా 3 లో



04

## ఇరాన్ వ్యూహాత్మక అడుగులు


అమెరికాపై పట్టుకు వేగంగా కదులుతున్న పావులు

గల్ఫ్ దేశాలకు ప్రాణసంకటంగా ఇరాన్ దాడులు

## మావోయిస్ట్ అగ్రనేత సంస్మరణ సభ

03

హాజరైన 230 మందికి ఎన్ఐఏ నోటీసులు



2

## ఒమన్‌లో డ్రోన్ దాడి

**ఇద్దరు భారతీయుల మృతి**

ఒమన్‌లోని సోహార్ నగరంలో జరిగిన డ్రోన్ దాడిలో ఇద్దరు భారతీయులు ప్రాణాలు కోల్పోయారు. మరో 11 మందికి గాయాలు కాగా.. వీరిలో 10 మంది భారతీయులేనని సమాచారం. ఐదుగురు ప్రస్తుతం చికిత్స తీసుకుంటున్నారని భారత విదేశాంగ వెల్లడించింది.

## భారతి బిల్డర్స్‌కు 4.74 కోట్ల భారీ జరిమానా

### తెలంగాణ రెరా కొరడా

ప్రీ-లాంచ్ పేరుతో అక్రమ వసూళ్లు..

ప్రాజెక్టు పూర్తి చేయడంలో విఫలం

కొనుగోలుదారులకు 60 రోజుల్లోగా వడ్డీతో సహా నగదు వాపసు చేయాలని ఆదేశం




03

## మూసీ నది శుద్ధికి అభ్యంతరం లేదు

### ఇళ్ల కూల్చివేతనే మా అభ్యంతరం!

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్



మూసీ నది పునరుజ్జీవనాన్ని బీజేపీ ఎప్పుడూ వ్యతిరేకించలేదని, అయితే అభివృద్ధి పేరుతో పేదల ఇళ్లను కూల్చివేయడాన్ని మాత్రం తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ నేతలు బీజేపీపై చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టారు. 'గాంధీ సరోవర్' పేరుతో నివాసాలను ధ్వంసం చేయడం అంగీకారయోగ్యం కాదని పేర్కొన్నారు.

02

## హైదరాబాద్‌వాసులకు మరో అర్బన్ పార్క్

గుర్రంగూడ అటవీ భూములను రిజర్వ్ ఫారెస్ట్‌గా గుర్తింపు

ఉత్తర్వుల జారీచేసిన తెలంగాణ ప్రభుత్వం



నగరవాసులకు ప్రభుత్వం ఓ తీపి కబురు అందించింది. నగర శివార్లలో మరో భారీ పచ్చని ప్రదేశం 'అర్బన్ ఫారెస్ట్ పార్క్' రూపంలో అందుబాటులోకి రానుంది. ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న న్యాయ పోరాటానికి తెరదించుతూ, ఆమన్‌గల్ డివిజన్ పరిధిలోని గుర్రంగూడ అటవీ భూములను 'రిజర్వ్ ఫారెస్ట్'గా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

3



## ముస్లింల సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్

**గజ్వేల్ ఇఫ్తార్ విందులో హరీష్ రావు విమర్శలు**

కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింల సంక్షేమం కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు. గజ్వేల్ అభివృద్ధి కోసం ఇచ్చిన నిధులు తిరిగి వెనక్కి తీసుకుంది. కొత్త నిధులు ఇవ్వాల్సింది పోయి, ఉన్న నిధులు లాక్కోవడం దారుణం

03



# ఆర్టీసీలో సమ్మె సైరన్

**హైదరాబాద్, మార్చి 13:** తెలంగాణ ఆర్టీసీలో మరోసారి సమ్మె సైరన్ మోగింది. టీజీఎస్ ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలు సమ్మె నోటీసులు ఇచ్చారు. శుక్రవారం నాడు బస్ భవన్‌లో ఆర్టీసీ ఉన్నతాధికారులకు జేఏసీ నేతలు సమ్మె నోటీసులు ఇచ్చారు. అనంతరం లేబర్ కమిషనర్ కార్యాలయంలో సమ్మె నోటీసు ఇచ్చారు. ఆర్టీసీ సమ్మె తేదీపై 14 రోజుల తరువాత నిర్ణయం తీసుకుంటామని.. తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే సమ్మెకు వెళ్లడం ఖాయమని జేఏసీ నేతలు తేల్చి చెప్పారు.తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే పక్రియను వెంటనే చేపట్టాలన్నారు. 2021 వేతన సవరణ 30 శాతం ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలి. మహాలక్ష్మి పథకం కింద ప్రతినెలా రూ.350 కోట్లు కోత లేకుండా ఇవ్వాలి.పాత బకాయిలు రూ.2,500 కోట్లు వెంటనే విడుదల చేయాలి.ఆర్టీసీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి.ట్రేడ్ యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేసి గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలి. అన్ని కేటగిరీల్లో పనిచేసే ఉద్యోగులపై అధిక పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు.

# హైదరాబాద్‌వాసులకు మరో అర్బన్ పార్క్

## గుర్రంగూడ అటవీ భూములను రిజర్వ్ ఫారెస్ట్‌గా గుర్తింపు

## ఉత్తర్వుల జారీచేసిన తెలంగాణ ప్రభుత్వం

**హైదరాబాద్, మార్చి 13:** నగరవాసులకు ప్రభుత్వం ఓ తీపి కబురు అందించింది. నగర శివార్లలో మరో భారీ పచ్చని ప్రదేశం 'అర్బన్ ఫారెస్ట్ పార్క్' రూపంలో అందుబాటులోకి రానుంది. ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న న్యాయ పోరాటానికి తెరదించుతూ, ఆమన్‌గల్ డివిజన్ పరిధిలోని గుర్రంగూడ అటవీ భూములను 'రిజర్వ్ ఫారెస్ట్'గా మారుస్తూ తెలంగాణ ప్రభుత్వం శుక్రవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం నగర పర్యావరణానికి పెద్ద పీట వేయనుంది. సుమారు 424 ఎకరాల 31 గుంటల భారీ విస్తీర్ణంలో ఈ అటవీ భూభాగం విస్తరించి ఉంది. తెలంగాణ ఫారెస్ట్ చట్టం-1967లోని సెక్షన్ 15 ప్రకారం.. పర్యావరణ, అటవీ శాఖ ఈ హోదాను కల్పించింది. ఈ భూముల్లోని సాహెబ్‌నగర్ కలాన్ గ్రామానికి చెందిన 102 ఎకరాలపై సుదీర్ఘ కాలంగా కోర్టులో వివాదం నడిచింది. దీనిని 'సాహెబ్‌నగర్ కలాన్ కేసు'గా పిలుస్తారు. చివరకు సుప్రీంకోర్టు అటవీ శాఖ వాదనను సమర్థిస్తూ తీర్పు ఇవ్వడంతో ఆక్రమణదారుల నుంచి ఈ భూమికి విముక్తి లభించింది. నగరం కాంక్రీట్ జంగిల్‌గా మారుతున్న తరుణంలో? ప్రజలకు స్వచ్ఛమైన గాలిని అందించే 'గ్రీన్ లంగ్ స్పేస్'గా దీనిని తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించింది. పర్యాటకుల కోసం ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేయనున్నారు. ఇక్కడ కుటుంబాలతో కలిసి వారాంతాల్లో సమయాన్ని గడిపేలా విశ్రాంతి ప్రదేశాలు, చిన్నారుల కోసం ప్లే ఏరియాలు రానున్నాయి. అడవుల ప్రాముఖ్యతను వివరించేలా నాలెడ్జ్ సెంటర్లను ఇక్కడ నిర్మించే అవకాశం ఉంది. రిజర్వ్ ఫారెస్ట్ హోదా రావడం వల్ల ఇక్కడ ఉన్న స్థానిక వృక్ష సంపద, జీవవైవిధ్యానికి చట్టపరమైన రక్షణ లభిస్తుంది. ఇకపై ఇక్కడ ఎలాంటి అనధికారిక నిర్మాణాలు లేదా ఆక్రమణలకు తావు ఉండదు. హైదరాబాద్ చుట్టుపక్కల ఇప్పటికే ఉన్న గజ్వేల్, శామీర్‌పేట వంటి అర్బన్ పార్కుల తరహాలోనే.. గుర్రంగూడ పార్క్ కూడా బిఎన్ రెడ్డి నగర్, హస్తినాపురం, సాగర్ రోడ్ ప్రాంతాల వారికి ప్రధాన పర్యాటక కేంద్రంగా మారనుంది.

## అసెంబ్లీ ప్రశ్నలకు సమాధానాలు

# సిద్ధం చేయండి: సీఎస్

**హైదరాబాద్,మార్చి13 :** ఈనెల 16 వ తేదీ నుండి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతున్నందున ఇప్పటి వరకు వచ్చిన ప్రశ్నలకు సంబంధించిన సమాధానాలు వెంటనే సమర్పించాలని అన్ని విభాగాల ఉన్నతాధికారులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణ రావు ఆదేశించారు. సెంబ్లీ సమావేశాల ప్రారంభం నేపథ్యంలో పెండింగులో ఉన్న ప్రశ్నలకు రావాల్సిన సమాధానాలు, సమావేశాల నిర్వహణ తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శులతో సి.ఎస్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, శాసన మండలి, శాసనసభ సమావేశాల నేపథ్యంలో గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలన్నింటికీ రేపటిలోగా సమాధానాలు పంపించాలని అన్నారు. ప్రధానంగా, నీటిపారుదల, వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్ పరిపాలన, ఇంధనశాఖ, రెవిన్యూ తదితర శాఖలకు సంబంధించి అధికంగా ప్రశ్నలున్నాయని, వీటన్నింటికీ వెంటనే సమాధానాలు పంపాలని అన్నారు. బ్జడెట్ సమావేశాలు గవర్నర్ ప్రసంగం తో ప్రారంభమవుతాయన్నారు. బ్జడెట్ సమావేశాల నిర్వహణపై ఉప ముఖ్యమంత్రి ఆదివారం నాడు ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నార ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్యకార్యదర్శులు, కార్యదర్శులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటి ప్రవేశాలకు షెడ్యూల్ విడుదల

## మార్చి 16న నోటిఫికేషన్

## 18 నుంచి మే 10వ తేదీ వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు

**నిర్మల్,మార్చి13 :** తెలంగాణలోని రాజీవ్ గాంధీ విజ్ఞాన, సాంకేతిక విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని బాసర, మహబూబ్‌నగర్ ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లలో 2026-27 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు షెడ్యూల్ విడుదలైంది. ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో ప్రవేశాల షెడ్యూల్‌ను ఆర్జీయూకేటీ బాసర వీసీ గోవర్ధన్ శుక్రవారం విడుదల చేశారు. దీని ప్రకారం.. మార్చి 16న నోటిఫికేషన్, మార్చి 18 నుంచి మే 10వ తేదీ వరకు ఆన్‌లైన్ దరఖాస్తుల పక్రియ కొనసాగనుంది. అర్హులైన అభ్యర్థులు టీజీఆన్‌లైన్ సెంటర్లు/మీసేవ/యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రొవిజినల్ జాబితాను మే 30న ప్రకటించి తొలి విడత కౌన్సెలింగ్‌ను జూన్ 5న నిర్వహించనున్నట్లు వీసీ తెలిపారు. ఈ షెడ్యూల్ విడుదల కార్యక్రమంలో ఓఎస్డీ ప్రొఫెసర్ ఈ. మురళీ దర్శన్, ప్రవేశాల కన్వీనర్ శీలం శేఖర్, కో-కన్వీనర్ బండి హరికృష్ణ, అసోసియేట్ డీన్‌లు డా.మహేష్, డా. విఠల్, డా.దేవరాజ్, సునీత తదితరులు పాల్గొన్నారు.

# మూసీ పునరుజ్జీవం మనందరి బాధ్యత

మొదటి పేజీ తరువాయి

ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా చేపట్టామని స్పష్టం చేశారు. ప్రపంచంలోని సింగపూర్, లండన్, సియోల్ వంటి నగరాలను అధ్యయనం చేసిన తర్వాతే ఈ ప్రణాళిక రూపొందించామని సీఎం వివరించారు. "నిజాం రాజులు వందేళ్ల క్రితం అందించిన జలాశయాలు నేటికీ మన దాహార్తిని తీరుస్తున్నాయి. అదే స్ఫూర్తితో భవిష్యత్ తరాల కోసం మూసీని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత మనపై ఉంది" అని పేర్కొన్నారు. మూసీని వ్యతిరేకిస్తున్న బిఆర్ఎస్, బీజేపీ నేతలు అడ్డుపడటం మానేసి, ప్రాజెక్టును మరింత మెరుగ్గా ఎలా చేయాలో సలహాలు ఇవ్వాలని కోరారు. ఆ సలహాలను స్వీకరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కేవలం రంగారెడ్డి జిల్లా ప్రయోజనాలే కాకుండా, కలుషిత నీటితో ఇబ్బంది పడుతున్న నల్గొండ జిల్లా రైతాంగం గురించి కూడా ఆలోచించాలని సీఎం కోరారు. గోదావరి జలాల్లో 20 టీఎంసీలను మూసీకి తరలించే పనులు ప్రారంభించామని, తద్వారా మూసీలో నిరంతరం 2.5 టీఎంసీల స్వచ్ఛమైన నీరు ప్రవహించేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. బాపూఘాట్ వద్ద రెండు నదుల సంగమ ప్రాంతాన్ని కన్యాకుమారి తరహాలో తీర్చిదిద్దుతామని, అక్కడ రూ. 75 కోట్లతో బాపూ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బుల్‌డోజర్ల ప్రస్తావన తెస్తూ ప్రతిపక్షాలు పేదలను భయపెట్టడం మానుకోవాలని, అభివృద్ధి ఎవరికీ వ్యతిరేకం కాదని సీఎం రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు.



# ఇంధన, గ్యాస్ కొరతపై ప్రభుత్వం అప్రమత్తం

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసింది. రాష్ట్ర స్థాయి పర్యవేక్షణ కోసం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో సివిల్ సప్లై కమిషనర్, పోలీస్ అధికారులు మరియు ఇతర ఉన్నతాధికారులతో కూడిన కమిటీని నియమించారు. అదేవిధంగా ప్రతి జిల్లాలో కలెక్టర్, ఎస్పీ, వైద్య అధికారులు మరియు కంపెనీ ప్రతినిధులతో కూడిన కమిటీలు క్షేత్రస్థాయిలో సరఫరాను పర్యవేక్షిస్తాయని మంత్రి వివరించారు. హైదరాబాద్‌లోని సివిల్ సప్లై కార్యాలయంలో ప్రత్యేకంగా 'కమాండ్ కంట్రోల్ రూమ్'ను ఏర్పాటు చేసి, సరఫరాలో తలెత్తే అంతరాయాలను నివారించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. హోటళ్లు, రెస్టారెంట్ల యజమానుల విజ్ఞప్తి మేరకు తమను



కూడా అత్యవసర సేవల కింద గుర్తించాలన్న విన్నపాన్ని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రాష్ట్రంలో ఇంధన, గ్యాస్ కొరత లేకుండా చూసే పూర్తి బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని భరోసా ఇచ్చారు.

# మావోయిస్ట్ అగ్రనేత సంస్మరణ సభ

## హాజరైన 230 మందికి ఎన్ఐఎ నోటీసులు

**కరీంనగర్, మార్చి 13:** ఇటీవల మావోయిస్టు అగ్రనేత రామచంద్రారెడ్డి (వికల్ప్) అంత్యక్రియలు, సంస్మరణ సభకు హాజరైన మాజీ మావోయిస్టులపై జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఎ దృష్టి సారించింది. ఈ క్రమంలో సుమారు 230 మందికి నోటీసులు జారీ చేయడం ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో పెద్ద చర్చకు దారితీసింది. గతేడాది అక్టోబరు 18 న హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని కోహెడలో మావోయిస్టు అగ్రనేతలు రామచంద్రారెడ్డి, కడారి సత్యనారాయణరెడ్డిల జ్ఞాపకార్థం 'నారాయణపూర్ అమరుల సంస్మరణ సభ' నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగు రాష్ట్రాల్లోలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున మాజీ మావోయిస్టులు, ప్రజా సంఘాల నాయకులు హాజరయ్యారు. సభలో పాల్గొన్న వారిపై ఎన్ఐఎ ఆకస్మికంగా నోటీసులు జారీ చేసింది. ఈ సభలో పాల్గొన్న కొందరు నాయకులు ప్రభుత్వ వ్యతిరేక, వివాదాస్పద వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలున్నాయి. ముఖ్యంగా గాదె ఇన్నయ్యలాంటి వారిపై ఇప్పటికే దేశద్రోహం కేసులు నమోదయ్యాయి. నిషేధిత సంస్థలతో సంబంధాలు లేదా ఆ సంస్థల భావజాలాన్ని ప్రచారం చేస్తున్నారా అనే కోణంలో లోతైన విచారణ చేపట్టడానికి ఈ నోటీసులు ఇచ్చారు. జస్టిస్ చంద్రకుమార్, సోనీ సోరి, పినాకపాణి వంటి ప్రముఖులు ఈ సభలో పాల్గొనడం కూడా దర్యాప్తు సంస్థల దృష్టిని ఆకర్షించింది. నోటీసులు అందుకున్నవారిలో మెజారిటీ వ్యక్తులు హుజూరాబాద్, సైదాపూర్, భీమదేవరపల్లి, ముల్కనూరు, కమలాపూర్, ధర్మసాగర్, పరకాల, టేకుమట్ల, వేలేరు ప్రాంతాలకు చెందినవారు ఉన్నారు. దశాబ్దాల క్రితమే జనజీవన స్రవంతిలో కలిసిపోయిన తమకు, ఇప్పుడు పాత సంబంధాల పేరుతో నోటీసులు రావడంపై మాజీ మావోయిస్టులు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.




# దేశంలో గ్యాస్ కొరత లేదు

## ప్యానిక్ బుకింగ్స్ అవసరం లేదు.. కేంద్రప్రభుత్వం స్పష్టీకరణ



**న్యూఢిల్లీ, మార్చి 13:** పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా ఎల్‌పీజీ కొరత ఆందోళన కలిగిస్తున్న నేపథ్యంలో కేంద్రం కీలక ప్రకటన చేసింది. ఎలాంటి భయాందోళనలు వద్దని, 'ప్యానిక్ బుకింగ్' అవసరం లేదని తెలిపింది. సంక్షోభం లేదని వివరించింది. గృహావసరాల కోసం ఎలాంటి అంతరాయం లేకుండా పైపుల ద్వారా సహజ వాయివు , కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ సరఫరాకు భరోసా ఇచ్చింది. పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాతా శర్మ శుక్రవారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ, ఆసుపత్రులు, హాస్టల్స్‌కు ఎల్‌పీజీ సరఫరాకు తొలి ప్రాధాన్యం ఇస్తున్నట్టు చెప్పారు. మార్చి 2026తో పోల్చుకుంటే దేశంలో ఎల్‌పీజీ ఉత్పత్తి 40 శాతం పెరిగిందని, అదనంగా రాష్ట్రాలకు 48,000 కిలోలీటర్ల (సుమారు 48 మిలియన్ లీటర్లు) కిరోసిన్ పంపిణీ చేశామని తెలిపారు. హోటళ్లు, రెస్టారెంట్లకు బొగ్గు సరఫరా చేయాలని కోల్ ఇండియాను ప్రభుత్వం ఆదేశించిందని చెప్పారు. మధ్యప్రాచ్యంలో యుద్ధానికి ముందు యావరేజ్‌గా 55.7 లక్షల బుకింగ్‌లు ఉంటే మార్చి 12 నాటికి అది 75.7 లక్షలకు పెరిగిందని, భయాల కారణంగానే బుకింగ్‌లు అనూహ్యంగా పెరిగాయని సుజాతా శర్మ తెలిపారు. ఎల్పీజీపై ఒత్తిడి తగ్గేందుకు పీఎన్‌జీ కనెక్షన్లకు మళ్లాలని ప్రజలను కోరారు. క్రూడాయిల్‌కు సంబంధించి 258 మిలియన్ మెట్రిక్ టన్నుల రిఫైనింగ్ కెపాసిటీ మనకు ఉందని, పెట్రోల్, డీజిల్ ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని కలిగి ఉన్నామని వివరించారు. ప్రధానమైన అర్బన్ సిటీలు, కేంద్రాల్లో కమర్షియల్ వినియోగదారుల ఆందోళన, సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని చెప్పారు. కమర్షియల్ వినియోగదారులు స్థానిక సీజీడీ (సిటీ గ్యాస్ డిస్టిబ్యూష్రన్) నెట్‌వర్క్ ప్రొవైడర్‌ను కానీ, సంబంధిత డీలర్‌ను కానీ సంప్రదించి పీఎన్‌జీ కనెక్షన్ పొందవచ్చని సూచించారు. దేశంలోని అన్ని పెట్రోల్ పంపుల్లో తగినన్ని పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయని, బంక్‌లు ఖాళీ అయినట్టు 25,000 డిస్టిబ్యూటర్లలో ఏ ఒక్కరి నుంచీ తమకు సమాచారం లేదని సుజాతా శర్మ తెలిపారు. వదంతులను విశ్వసించవద్దని, ప్యానిక్ బైయింగ్‌కు దూరంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# భారీ జీఎస్టీ కుంభకోణం బట్టబయలు

## రూ.84.15 కోట్ల మోసం

**హైదరాబాద్,మార్చి13:** తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ భారీ జీఎస్టీ కుంభకోణాన్ని బయట పెట్టింది. సుమారు రూ.84.15 కోట్ల విలువైన ఐటీసీ మోసం జరిగినట్లు గుర్తించింది. ప్రధాన నిందితుడు, ఎస్‌కేజీ ట్రేడింగ్ కంపెనీ ప్రొప్రైటర్ సందీప్‌ను అధికారులు అరెస్టు చేశారు. నిందితుడు నకిలీ ఇన్వాయిస్‌ల ద్వారా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పొందినట్లు గుర్తించారు. సందీప్‌కు సంబంధమున్న ఇతర సంస్థల్లోనూ అక్రమాలు జరిగినట్లు తేలింది. ఈక్రమంలో వాటి రిజిస్ట్రేషన్లను అధికారులు రద్దు చేశారు. సందీప్‌ను జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు.




# భారతి బిల్డర్స్‌కు 4.74 కోట్ల భారీ జరిమానా

## తెలంగాణ రెరా కొరడా

## ప్రీ-లాంచ్ పేరుతో అక్రమ వసూళ్లు..

## ప్రాజెక్టు పూర్తి చేయడంలో విఫలం

## కొనుగోలుదారులకు 60 రోజుల్లోగా వడ్డీతో సహా నగదు వాపసు చేయాలని ఆదేశం

**హైదరాబాద్, మార్చి 13:** నిబంధనలకు విరుద్ధంగా 'ప్రీ-లాంచ్' స్కీమ్‌ల పేరుతో కొనుగోలుదారుల నుండి నిధులు వసూలు చేసి, నిర్మాణ పనులు చేపట్టని భారతి బిల్డర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థపై తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (T-RERA) భారీ జరిమానా విధించింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కొంపల్లిలోని 'భారతీ లేక్ వ్యూ అపార్ట్‌మెంట్స్' ప్రాజెక్టుకు సంబంధించి మొత్తం రూ. 4,74,17,729 కోట్ల జరిమానా విధిస్తూ అథారిటీ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో విధించిన జరిమానాకు అదనంగా తాజా ఉల్లంఘనల కింద ఈ మొత్తాన్ని నిర్ణయించింది. 2021లో ఎటువంటి చట్టబద్ధమైన అనుమతులు, రెరా రిజిస్ట్రేషన్ లేకుండానే 24 నెలల్లో ప్రాజెక్టు పూర్తి చేస్తామంటూ బిల్డర్ కొనుగోలుదారుల నుండి నిధులు సేకరించారు. అయితే, ప్రాజెక్టులో ఎటువంటి పురోగతి లేకపోవడంతో బాధితులు రెరాను ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన అథారిటీ, భారతి బిల్డర్స్‌ను లిలి'డిఫాల్టర్ ప్రమోటర్'లిలిగా ప్రకటించింది. బాధితులు చెల్లించిన పూర్తి మొత్తాన్ని వడ్డీతో కలిపి 60 రోజుల్లోగా వాపసు చేయాలని స్పష్టం చేసింది. ఈ బాధ్యతను భారతి బిల్డర్స్ మరియు భాగస్వామ్య సంస్థలు ఉమ్మడిగా భరించాలని తీర్పునిచ్చింది. ఈ సందర్భంగా రెరా అథారిటీ రియల్ ఎస్టేట్ కొనుగోలుదారులకు కీలక హెచ్చరికలు జారీ చేసింది. రెరా రిజిస్ట్రేషన్ లేని ప్రాజెక్టుల్లో 'ప్రీ-లాంచ్' ఆఫర్లలో పెట్టుబడులు పెట్టడం చట్టరిత్యా నిషిద్ధమని పేర్కొంది. ఇటువంటి స్కీమ్‌ల వల్ల కొనుగోలుదారులు ఎస్క్రో ఖాతా భద్రతను, ప్లానింగ్ అథారిటీ వద్ద ఉండే మార్టిగేజ్ రక్షణలను కోల్పోతారని హెచ్చరించింది. ఏదైనా ప్రాజెక్టులో ఫ్లాట్ లేదా ప్లాట్ కొనే ముందు అధికారిక పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ వివరాలను తప్పనిసరిగా తనిఖీ చేసుకోవాలని అథారిటీ సూచించింది.



నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI
కరీంనగర్ | శనివారం 14 మార్చి 2026



సంపాదకీయం

# అపరిపక్వ విపక్షనేత రాహుల్ గాంధీ!

భారత ప్రజాస్వామ్యంలో విపక్ష నేత అంటే బురదజల్లే నేత అని అర్థం రూఢి అవుతోంది. అధికారంలో ఏ పార్టీ ఉన్నా విపక్షంలో ఉన్నవారు నాలుగు రాళ్లు వేయడం, బురద జల్లడం, ప్రభుత్వం ఏం చెబుతుందో తెలుసుకోకుండానే సభనుంచి నిష్క్రమించడం పరిపాటిగా మారింది. సరిగ్గా లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ ఇప్పుడు అదే పాత్రలో ఒదిగి పోయారు. పశ్చిమాసియా యుద్ధంతో ప్రపంచమంతా వణుకుతోంది. అమెరికా, ఇజ్రాయిల్ ఆయుధ బలంతో ఇరాన్‌ను ధ్వంసం చేయడం ద్వారా ప్రపంచంలోని మారుమూల పల్లె కూడా ప్రభావితం అవుతోంది. మనవద్ద గ్యాస్, ఇంధన కొరతలను ఎదుర్కొంటున్నాం. ఇదేమీ మోడీ తెచ్చుకున్న విపత్తు కాదు. లేదా కావాలని కోరుకున్నదీ కాదు. అధికారంలో కాంగ్రెస్ ఉండివుంటే ఇంతకన్నా దారుణంగా ఉండేది. ఎందుకంటే బిజెపి అధికారంలోకి వచ్చిన తరవాతనే క్రూడాయిల్ దిగుమతి పెరిగింది. ఇంధన సామర్థ్యం పెరిగింది. దేశంలో రిఫనరీల సామర్థ్యం పెంచి వ్యాపారం చేసుకునే స్థాయికి ఎదిగింది. గ్యాస్ అందరికీ అందుబాటులోకి వచ్చింది. మారుమూల పల్లెలకు సైతం గ్యాస్ చేరుతోంది. ఇతర దేశాలకు కూడా ఇంధనం సరఫరా చేసే స్థాయికి భారత్ ఎదిగింది. వివిధ దేశాలతో సత్సంబంధాలే ఇందుకు నిదర్శనం. ఇంత సంక్షోభంలోనూ ఇరాన్ మనపట్ల సానుకూలంగా ఉందంటే, మనం అనుసరిస్తున్న విదేశాంగ విధానమే కారణం. రాహుల్ చెప్పటినట్లు నడుచుకుంటే దేశం ఏనాడో భ్రష్టు పట్టిపోయేది. ఇకపోతే ఈ సంక్షోభంలోనూ మనం బంగ్లాదేశ్‌కు ఇంధనం సరఫరా చేయగలిగాం. పార్లమెంటులో రాహుల్ చేసిన ప్రసంగం చిన్నపిల్లవాడికన్నా అధ్వాన్నంగా ఉంది. దేశంలో ప్రస్తుతం నెలకొన్న వంట గ్యాస్ కొరతకు, ఎప్‌స్టిన్ ఫైల్స్‌లో పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి పేరు ఉండడానికి సంబంధం ఉందంటూ విపక్షనేత రాహుల్ లోక్‌సభలో గురువారం చేసిన ఆరోపణలు ఆయన అజ్ఞానానికి నిదర్శనంగా చూడాలి. రాజకీయ పరిపక్వత లేని నేత విపక్ష నేతగా ఉన్నందుకు సిగ్గుపడాలి. పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం కారణంగా వంట గ్యాస్ కొరత ఏర్పడింది. అయినా కేంద్రం దానిని మానిటర్ చేస్తోంది. ఇంధన భద్రతపై ప్రభుత్వం రాజీ పడినందువల్లనే ఈ పరిస్థితి తలెత్తిందని రాహుల్ చేసిన విమర్శలు దేశం పట్ల ఆయనకున్న అవగాహన ఇదేనని అర్థం చేసుకోవాలి. దేశ ఇంధన అవసరాలపై అమెరికా ఆంక్షలు విధించే స్థితికి తీసుకొచ్చిందని దుయ్యబట్టారు. మనం ఆయిల్‌ను ఎవరి నుంచి కొనుగోలు చేయాలి, గ్యాస్‌ను ఎక్కడి నుంచి తీసుకురావాలి అన్న నిర్ణయాలను అమెరికాకు విడిచిపెట్టాం అనడంలో అర్థం లేదు. విదేశాల నుంచి వాణిజ్యానికి కూడా కొన్ని పరిమితులు ఉంటాయి. రష్యా నుంచి ఆయిల్ కొనాలా, వద్దా అన్నది కూడా వాణిజ్య ఒపపందాలకు ముడిపడి ఉన్న అంశం. ఈ మాత్రం తెలియని వ్యక్తి విపక్ష నేతగా ఎలా ఉంటున్నారో ప్రజలు తెలుసుకోవాలి. ఇకపోతే మాట్లాడేదంతా మాట్లాడిన అన్నా చెల్లెళ్లు రాహుల్, ప్రియాంకలు ప్రభుత్వం సమాధానం ఇచ్చే వరకు వేచి చూడకుండా సభ నుంచి నిష్క్రమించారు. ఇది చాలు..వారు ఎంత చిత్తశుద్ధిగా ఉన్నారో తెలియడానికి. బయటకు వెళ్లి ధర్నాలు చేయడం తప్ప రాహుల్‌కు తెలిసిందేమీ లేదు. ఇదంతా ఒక ఎత్తయితే ఇరాన్ మన దేశం పట్ల చాలా సానుకూలంగా ఉండడంతో తొలి చమురు నౌక భారత్ చేరుకోగలిగింది. అలాగే రష్యా నుంచి మనం ఇంధన దిగుమతులకు అమెరికా తలూపింది. ఇవన్నీ కూడా విదేశాంగ నీతిలో ఓ భాగం. ఇకపోతే ఈ యుద్ధం ఎప్పటికి ముగుస్తుందో తెలియదు. అందువల్ల దేశంలో ఉన్న ఇంధన వనరులను జాగ్రత్తగా వాడుకోవాల్సిందే. తమ దేశంపై అమెరికా, ఇజ్రాయిల్ అక్రమంగా సాగిస్తున్న యుద్ధానికి సహకరిస్తున్న స్థావరాలను మూసివేయల్సిందిగా పొరుగున గల గల్ఫ్ అరబ్ దేశాలను ఇరాన్ సుప్రీం నేత ఆయతుల్లా ముజ్తబా ఖమేనీ కోరారు. లేనిపక్షంలో వాటిపై దాడులు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఇరాన్ సుప్రీంనేతగా ఎన్నికైన తర్వాత తొలిసారిగా అమెరికా, ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణహోమంపై తీవ్రంగానే స్పందించారు. పూర్తిగా సాధించేవరకు ప్రతీకారానికి ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించారు. కీలకమైన హోర్మూజ్ జలసంధిని గురువారం కూడా మూసివేయాలని ఆదేశించారు. ఇంత జరుగుతున్న ట్రంప్ ఇంకా తన వంకర బుద్ధిని మార్చుకోవడం లేదు. ముడి చమురు ధరల కన్నా కూడా ఇస్లామిక్ రిపబ్లిక్ 'దుష్ట సామ్రాజ్యాన్ని' నిలువరించడమే తమకు మరింత ముఖ్యమని ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఆయన దుర్మార్గాన్ని బయటపెడుతున్నాయి. చమురు ద్వారా లాభాలు ఆర్జించడం కన్నా ఇరాన్ అణ్వాయుధాలను సమకూర్చుకోకుండా అడ్డుకోవాలన్నదే ప్రాధాన్యత అని చెప్పారు. ఇరాన్ అణుశక్తిని సమకూర్చుకోవడాన్ని అనుమతించేది లేదంటూ వ్యాఖ్యానించారు. 'పని పూర్తి చేయాలని' అమెరికా కృతనిశ్చయంతో ఉన్నదని ట్రంప్ తెలిపారు. యుద్ధంలో సమర్థవంతంగా విజయాన్ని సాధించామని, అయినప్పటికీ సైనిక చర్యలు కొనసాగు తాయన్నారు. మనవరకు మనం ఇంధన అవసరాలు తీర్చుకోవడం ముఖ్యం. దేశంలో ఇంధన సంక్షోభ పెచ్చరిల్లుతున్న సమయంలో భారత్‌కు పెద్ద ఊరట లభించింది. భారత్ పతాకంతో ఉన్న నౌకలను హర్మూజ్ జలసంధిని దాటేందుకు ఇరాన్ అనుమతించింది. భారత్, ఇరాన్ విదేశాంగ మంత్రులు జైశంకర్, అబ్బాస్ అరాగ్చీ ఫోన్లో మాట్లాడిన అనంతరం మన దేశానికి ఈ ఉపశమనం దక్కింది. పుష్పక్, పరిమళ్ అనే రెండు భారతీయ నౌకలు క్షేమంగా హర్మూజ్ జలసంధిని దాటాయి. ఇంకా ఇలాంటి ప్రయత్నాలు ఉండనున్నాయి. ఇది ఓ రకంగా మనం అనుసరిస్తున్న విదేశాంగ విధాన విజయానికి సూచిక.

# ఇరాన్ వ్యూహాత్మక అడుగులు

- అమెరికాపై పట్టుకు వేగంగా కదులుతున్న పావులు
- గల్ఫ్ దేశాలకు ప్రాణసంకటంగా ఇరాన్ దాడులు

**న్యూఢిల్లీ, మార్చి 13:** అమెరికా, ఇజ్రాయిల్ కలిసి చేస్తున్న యుద్ధంతో ఇప్పుడు ప్రపంచం యావత్తూ అతలాకుతలం అవుతోంది. ప్రధానంగా ఇంధన సంక్షోభంలోకి నెట్టబడ్డాయి. ఈ యుద్ధం నుంచి వెన్నక్కి తగ్గలేక, ముందుకు వెళ్లలేక గింజుకుంటున్నాయి. ఈ యుద్ధంతో ఇజ్రాయిల్ పెద్దగా నష్టపోకున్నా, అమెరికా మాత్రం ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతోంది. అలాగే ఇరాన్‌ను దెబ్బతీయాలన్న లక్ష్యం నెరవేరలేదు. అంతేగాకుండా ప్రజల మద్దతుతో ఇరాన్ మరింత బలంగా దాడులను తిప్పికొట్టడానికి సిద్ధం అవుతోంది. ఇది ఓ రకంగా అమెరికాకు పెద్ద నష్టం కానుంది. రష్యా ఉక్రెయిన్‌పై యుద్ధం చేసి కాళ్లూచేతులు కాల్చుకుంటోంది. ఇప్పుడు అమెరికాదీ అదే పరిస్థితి. ఇరాన్ సుప్రీం నేత ఆయతుల్లా ముజ్తబా ఖమేనీ ప్రస్తుత హెచ్చరికలు అమెరికాకు గుణపాఠం కావాలి. అమెరికా, ఇజ్రాయెల్... ఇరాన్‌ల మధ్య యుద్ధం తీవ్రస్థాయి ప్రాదేశిక రాజకీయ సంక్షోభంగా మారింది. ఈ పోరు ఇతర గల్ఫ్ దేశాలకూ, సముద్ర రవాణా మార్గాలకూ, అంతర్జాతీయ ఇంధన మార్కెట్లకూ విస్తరించడం ఆందోళన కలిగిస్తోంది. హర్మూజ్ జలసంధ వద్ద ఇరాన్ పట్టుతో ప్రపంచ దేశాలకు గమ్యం లేకుండా పోయింది. ఈ పరిస్థితిని అమెరికా అర్థం చేసుకునే స్థితిలో లేదు. ఇరాన్ అధినాయకుడు ఆయతుల్లా అలీ ఖమేనీని అమెరికా, ఇజ్రాయెల్‌లు హతమార్చడం ద్వారా ప్రత్యర్థి దేశపు బలాన్ని అంచనా వేయలేక పోయారు. అధినేతను తొలగిస్తే ఆ దేశాన్ని లొంగదీసుకోవాలన్న ఎత్తుగడలు దెబ్బతిన్నాయి. తమ అధినాయకుడి మరణం లేదా బలిదానం షియా వర్గాన్ని మరింత భీకర ప్రతిఘటనకు పురిగొల్పుతుంది. తమ అధినేత మరణం ప్రజల్లో ప్రతీకారేచ్ఛను పెంచుతుంది. దేశాన్ని బలహీనపరచే బదులు ప్రభుత్వానికి ప్రజల



మద్దతును మరింత విస్తృతం చేస్తుంది. సైనిక దాడుల్లో సాధారణ పౌరులు మరణించడం ద్వారా అమెరికా తలనొప్పులు తెచ్చుకుంది. పలుప్రాంతాల్లో ప్రజాగ్రహాన్ని పెంచుతోంది. బాధితుల వివరాలు సామాజిక మాధ్యమాల్లో, పత్రికలూ టీవీ ఛానళ్లలో వేగంగా ప్రసారమవుతూ అంతర్జాతీయ ప్రజాభిప్రాయాన్నీ, దౌత్య సంబంధాలనూ ప్రభావితం చేస్తున్నాయి. మరోవైపు, తనపై అమెరికా, ఇజ్రాయెల్ ఉమ్మడి దాడికి సహకరించిన ఇతర గల్ఫ్ దేశాలపై ఇరాన్ ప్రతీకార దాడులు చేపట్టింది. ఖతార్, బహ్రెయిన్, కువైట్ తదితరాలపైనా... ముఖ్యంగా అక్కడి అమెరికా సైనిక స్థావరాలపైనా డ్రోన్లు, క్షిపణులతో విరుచుకుపడింది. ఇరాన్ నేరుగా అమెరికా భూభాగంపై దాడి చేయలేక పోవచ్చు కానీ, పశ్చిమాసియాలోని అమెరికా సైనిక వసతులను కకావికలం చేయగలదు.

అందుకనే గల్ఫ్ దేశాలు ఇప్పుడు సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. ఇలా జరుగుతందని అమెరికా ఊహించకపోవడం కూడా యుద్ధ వైఫల్యంగానే భావించాలి. ఓ రకంగా ఇరాన్ తెలివిగా అమెరికాను దెబ్బతీస్తోంది. అనేక గల్ఫ్ దేశాలు తమ విధానాలకు అనుగుణంగా అగ్రరాజ్య స్థావరాలకు ఆతిథ్యమిస్తున్నాయి. ఈ స్థావరాలు పశ్చిమాసియా అంతటా నిఘా కార్యకలాపాలు, నౌకాదళ మోహరింపులు, యుద్ధ విమానాల ప్రయాణాలకు వీలుకల్పిస్తున్నాయి. ప్రస్తుత యుద్ధంలో ఈ స్థావరాలపై ఇరాన్ గురిపెట్టడం ద్వారా అమెరికాను దెబ్బ కొట్టడంలో కృతకృత్యమయ్యిందనే చెప్పాలి. అందుకే ఇరాన్‌పై దాడి ద్వారా అమెరికా సాధించింది సున్నాయే కాక, ఈ యుద్ధంలో విజేత ఇరాన్ అనే చెప్పాలి. ఈ క్రమంలో తటస్థంగా ఉండాలని భావించిన దేశాలు కూడా ఇప్పుడు యుద్ధంలో ఇరుక్కుపోయే పరిస్థితి ఏర్పడింది. ఇంధన సరఫరా గొలుసులకు కేంద్రమైన పశ్చిమాసియా మొదటి నుంచీ అగ్రరాజ్యాల పోటీకి వేదికగా ఉంది. రష్యా, చైనాలకు ఇరాన్‌తో వ్యూహాత్మక సంబంధాలున్నాయి. అవి నేరుగా జోక్యం చేసుకోకున్నా- దౌత్య, ఆర్థిక మద్దతుతో ప్రభావితం చేస్తున్నాయి. హర్మూజ్ జలసంధి ఇరాన్ అదుపులో ఉండటం ఆ దేశానికి వ్యూహాత్మక బలంగా చూడాలి. అదే తమ ట్రంప్ కార్డు అని ఇరాన్ నూతన అధినేత కూడా వ్యాఖ్యానించారు. ఇకపోతే గల్ఫ్ పరిణామాలు భారతదేశంపై ప్రత్యక్షంగా ప్రభావం చూపుతున్నాయి. ఇండియా ముడి చమురు కోసం పశ్చిమాసియాపైనే ఎక్కువగా ఆధారపడుతోంది. హర్మూజ్ జలసంధి ద్వారా నౌకల రాకపోకలకు అంతరాయం కలగడంతో అది భారతదేశ ఇంధన భద్రతను, ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీస్తోంది. అయితే ఇవన్నీ ఇప్పట్లో కలొఇక్కి వస్తాయని అనుకోవడానికి లేదు. ప్రత్యమ్నాయాలు చూసుకోవాల్సిందే.

# టెహ్రాన్‌లో భారీ పేలుడు



**టెహ్రాన్:** ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో భారీ పేలుడు సంభవించింది. అమెరికా-ఇజ్రాయెల్ దాడులకు వ్యతిరేకంగా టెహ్రాన్ స్క్వేర్‌లో ఆందోళనకారులు నిరసన వ్యక్తం చేస్తుండగా ఈ ఘటన చోటు చేసుకున్నట్లు అక్కడి అధికారిక మీడియా వెల్లడించింది. ఇరాన్‌లోని మరో నగరం ఖజ్విన్‌లోనూ భారీ పేలుడు సంభవించింది. ఈ దాడులు ఎవరు చేశారనే విషయం తెలియరాలేదు. అయితే, ఖజ్విన్, టెహ్రాన్‌లో పేలుళ్లు జరుపుతామని ఇజ్రాయెల్ ముందే హెచ్చరించింది. మరోవైపు.. దాడులు జరుగుతున్నప్పటికీ వేలాది మంది పౌరులు టెహ్రాన్ వీధుల్లోకి వచ్చి ఇజ్రాయెల్, అమెరికాకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తుండటం గమనార్హం.

- ఇరాన్‌కు ట్రంప్ మరో వార్నింగ్

## ఏం జరుగుతుందో చూడండి: ట్రంప్

ఇరాన్‌కు ట్రంప్ మరోసారి హెచ్చరికలు చేశారు. మతి చెడిన నేతలకు ఇవాళ ఏం జరుగుతుందో మీరే చూస్తారన్నారు. "ఇరాన్ నౌకాదళం ఇప్పటికే కనుమరుగయ్యింది. వైమానిక దళం కూడా ఇక ఉండదు. క్షిపణులు, డ్రోన్లు పూర్తిగా ధ్వంసం అవుతున్నాయి. వారి నాయకులు తుడిచిపెట్టుకు పోయారు. 47 ఏళ్లుగా అమాయకులను పొట్టన పెట్టుకుంటున్నారు. అమెరికా అధ్యక్షుడిగా వారిని అంతం చేస్తున్నా" అని సోషల్ మీడియాలో ట్రంప్ పేర్కొన్నారు. అయితే, ఇరాన్ త్వరలో లొంగిపోనుందని ఇటీవల జరిగిన జీ7 నేతల వర్చువల్ సమావేశంలో ట్రంప్ పేర్కొన్నట్లు యాక్సియోస్ వార్తా సంస్థ కథనం వెల్లడించింది.

## నలుగురు అమెరికా సైనికులు మృతి..

ఇక, అమెరికాకు చెందిన రీఫ్యూయలింగ్ విమానం కేసీ-135 ట్యాంకర్ ఇరాక్‌లో కుప్పకూలిన ఘటనలో నలుగురు సిబ్బంది ప్రాణాలు కోల్పోయినట్లు అమెరికా మిలటరీ సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. ప్రమాద సమయంలో విమానంలో ఆరుగురు సిబ్బంది ఉండగా.. అందులో నలుగురు చనిపోయినట్లు పేర్కొంది. సహాయక చర్యలు కొనసాగిస్తున్నామని, ఘటనకు దారితీసిన పరిస్థితులపైనా దర్యాప్తు చేస్తున్నామని తెలిపింది.

# చర్లపల్లికి మరో 'అమృత్ భారత్'

- అస్సాంలో ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభించిన ప్రధాని మోదీ
- తెలుగు రాష్ట్రాల రైల్వే ప్రయాణికులకు శుభవార్త

**అస్సాం:** తెలుగు రాష్ట్రాల రైల్వే ప్రయాణికులకు, ముఖ్యంగా హైదరాబాద్ వాసులకు దక్షిణ మధ్య రైల్వే ఒక తీపి కబురు అందించింది. అస్సాం రాజధాని గౌహతి సమీపంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కామాఖ్య నుంచి హైదరాబాద్‌లోని చర్లపల్లి టెర్మినల్ వరకు సరికొత్త అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు అందుబాటులోకి వచ్చింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అస్సాంలో ఈ రైలును



ప్రారంభించారు. సికింద్రాబాద్, నాంపల్లి స్టేషన్లపై ఒత్తిడి తగ్గించేందుకు అభివృద్ధి చేసిన చర్లపల్లి శాటిలైట్ టెర్మినల్‌కు ఈ రైలు రావడం విశేషం. వందే భారత్ రైళ్ల తరహాలోనే అత్యాధునిక సాంకేతికతతో.. తక్కువ ఖర్చుతో సామాన్యుల కోసం రూపొందించిన రైలే ఈ 'అమృత్ భారత్'. ఈ రైలుకు రెండు వైపులా ఇంజన్లు ఉంటాయి. దీనివల్ల వేగం పుంజుకోవడం సులభం అవుతుంది.. ప్రయాణ సమయం కూడా ఆదా అవుతుంది. ఇందులో కేవలం స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు మాత్రమే ఉంటాయి. తక్కువ ధరలో సుదూర ప్రయాణం చేసే వారికి ఇది వరం అని చెప్పవచ్చు. సెన్సార్ వాటర్ ట్యాప్స్, మొబైల్ ఛార్జింగ్ పాయింట్లు, మెరుగైన సీటింగ్, వెలుతురు వంటి ఆధునిక వసతులు ఇందులో ఉన్నాయి.

-- తెలుగు రాష్ట్రాల్లో స్టాపింగ్ పాయింట్లు ఇవే..

ఈ రైలు అస్సాం నుంచి బయలుదేరి పశ్చిమ బెంగాల్, ఒడిశా మీదుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలను కలుపుతూ సాగుతుంది. మన రాష్ట్రాల్లో ప్రధానంగా శ్రీకాకుళం రోడ్, విజయనగరం జంక్షన్, పెందుర్తి, దువ్వాడ, సామర్లకోట జంక్షన్, రాజమహేంద్రవరం, తణుకు, భీమవరం టౌన్, గుడివాడ, విజయవాడ, గుంటూరు రైల్వే స్టేషన్లలో ఆగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో నల్గొండ రైల్వే స్టేషన్ ఆగుతుంది. ఆ తర్వాత అక్కడ నుంచి చర్లపల్లి రైల్వే స్టేషన్‌కు చేరుతుంది.

## నెలసరి సెలవులు తప్పనిసరి చేస్తే
# మహిళా ఉపాధికి విఘాతం

- నిబంధనలు విధిస్తే ఉద్యోగాల్లోకి తీసుకోవడానికి యజమానులు వెనుకాడుతారు
- పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు
- ప్రభుత్వాలే నిర్ణయించాలని సూచన

**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా మహిళా ఉద్యోగులకు, విద్యార్థినులకు నెలసరి సెలవులు (మెన్‌స్ట్రువల్ లీవ్) కల్పించేలా రాష్ట్రాలను ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు శుక్రవారం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇటువంటి సెలవులను చట్టం ద్వారా తప్పనిసరి చేస్తే, అది మహిళల ఉపాధి అవకాశాలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. నిబంధనలను కఠినతరం చేస్తే మహిళలను ఉద్యోగాల్లోకి తీసుకోవడానికి యాజమాన్యాలు విముఖత చూపే అవకాశం ఉందని, ఇది వారి వృత్తిపరమైన ఎదుగుదలకు ఆటంకంగా మారుతుందని ధర్మాసనం పేర్కొంది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ నేతృత్వంలోని బెంచ్ ఈ పిటిషన్‌ను విచారిస్తూ.. ఈ అంశంలో ఉన్న సామాజిక, ఆర్థిక కోణాలను ప్రస్తావించింది. సెలవులు ఇవ్వడం వల్ల మహిళా ఉద్యోగులకు ప్రోత్సాహం లభిస్తుందన్న వాదన ఉన్నప్పటికీ, దానిని యజమానులపై బలవంతంగా రుద్దితే అది ప్రతికూల పరిస్థితులకు దారితీస్తుందని సీజేఐ వ్యాఖ్యానించారు. "చట్టం ద్వారా సెలవులను అనివార్యం చేస్తే, ప్రైవేట్ సంస్థలు మాత్రమే కాదు, ప్రభుత్వ రంగంలో కూడా మహిళలను తీసుకోవడానికి వెనుకాడుతారు. యాజమాన్యాల మనస్తత్వాన్ని మనం అర్థం చేసుకోవాలి" అని కోర్టు స్పష్టం చేసింది. నెలసరిని ఒక ప్రతికూల అంశంగా లేదా బలహీనతగా చిత్రీకరిస్తే అది మహిళలను ఆత్మన్యూనతకు గురిచేసే ప్రమాదం ఉందని న్యాయస్థానం అభిప్రాయపడింది. కేరళ వంటి రాష్ట్రాల్లో ఇప్పటికే విద్యార్థినులకు కొంత మినహాయింపులు ఇస్తున్నారని, కొన్ని ప్రైవేట్ కంపెనీలు స్వచ్ఛందంగా సెలవులు ప్రకటిస్తున్నాయని కోర్టు గుర్తుచేసింది. అయితే, దేశవ్యాప్త విధానంపై కోర్టు ఆదేశాలు ఇవ్వడం కంటే, ప్రభుత్వం అన్ని వర్గాల (స్టేక్‌హోల్డర్ల) తో చర్చించి తగిన



నిర్ణయం తీసుకోవడమే సరైనదని పేర్కొంటూ పిటిషన్‌ను కొట్టివేసింది.

# న్యాయం కావాలి!

## కోర్టు పరిధిలో భూ 'పంచాయతీ'

**ఆ భూమి మాదంటే.. మాదని 'దస్తావేజుల' ప్రదర్శన**

298 సర్వే నెంబర్ భూమి హక్కుదారులు 293 సర్వే నెంబర్ భూమిని కబ్జా చేశారని కలెక్టర్‌కు 'చాంద్ పాషా' ఫిర్యాదు

లేదు లేదు.. అది మాదే మాకు ముంబై వాళ్లు అమ్మారంటూ 'తిప్పిరి గంగాధర్' వాదన

అసలు 'హక్కుదారులం' మేము..అది కోర్టు పరిధిలో ఉందని 'బెజ్జారపు శ్రీనివాస్ - ఎలిమి నరసింహ గుప్త'లు ఎంట్రీ

20 ఏళ్ల తర్వాత మళ్లీ వెలుగులోకి వచ్చిన 'భూ-వివాదం'





నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)

"ఒక 'భూస్వామి కుటుంబం'.. తనకు చెందిన 500 గజాల భూమిని ఒకరికి తెలీకుండా మరొకరికి విక్రయించడంతో.. కొనుగోలు చేసిన 'మూడు పార్టీలు' ఎడతెగని పంచాయతీ పెట్టుకున్నాయి.ఎవరికి వారు 'ఆ-భూమి' మాదంటే-మాదేనని పేర్కొంటూ 'వారి పేరిట' రిజిస్ట్రేషన్ అయిన 'దస్తవేజుల'ను ప్రదర్శిస్తుండంతో 'భూ-పంచాయతీ' చాలా పెద్దదిగానే స్పష్టమవుతోంది.! మాకు మున్సిపాలిటీ అనుమతి ఇచ్చింది కాబట్టే.. మేము 'ఇంటి నిర్మాణం' చేసుకుంటున్నాం.. కానీ, కొందరు మమ్మల్ని కులం పేరుతో దూషిస్తూ 'ఈ-భూమి' మాదంటూ బెదిరిస్తున్నారని 'తిప్పిరి గంగాధర్' కూతురు సుమ 'మీడియా' ముందు గోడును వెళ్లబోసుకోవడంతో 'వివాదం రోడ్డెక్కింది'.! అదంతా అబద్ధం..ఆ భూమి నాది..నాకు ఆరోగ్యం బాగాలేక నా అన్న కొడుక్కి 'జీపిఏ' చేసిచ్చానని 'చాంద్ పాషా' అనే వ్యక్తి తెరపైకి రావడంతో ఈ 'భూ-పంచాయతీ' మలుపు తిరిగింది.దీంతో పాటు తనకు 'కొందరితో-ప్రాణహానీ' ఉందని జిల్లా అదనపు కలెక్టర్ కు ఫిర్యాదు కూడా చేశారు.ఇవి ఇలా ఉండగా..అసలు 'ఆ-భూమి' ఒరిజనల్ 'హక్కుదారులం' మేము అంటూ 'బెజ్జారపు శ్రీనివాస్ - ఎలిమి నరసింహ గుప్త'లు ఎంట్రీ ఇవ్వడంతో 'వివాదం' అనూహ్య మలుపు తిరిగింది.నిజానికి 'ఈ-భూమి' గత 12 ఏళ్లుగా మెట్ పల్లి కోర్టు పరిధిలో ఉందని వారు పేర్కొనడంతో..అసలు 'ఈ భూమి.. నిజమైన హక్కుదారులు' ఎవరు.? కోర్టు ఎవరికి అనుకూలంగా తీర్పునిస్తుంది.? ఈ 'పంచాయతీ'ని ఎవరు పరిష్కరిస్తారు.? ఒకరినొకరు 'బెదిరించుకుంటున్నది' నిజమేనా.? తెరవెనుక ఎవరున్నారు.? బలైయ్యేది ఎవరు.? గట్టెక్కేది ఎవరు.? ఇప్పుడు అందరిలోనూ ఒకటే 'ఉత్కంఠ'.! రేపు ఏం జరుగనుందని కోరుట్ల పట్టణ ప్రజల్లో ఆసక్తి నెలకొంది.! కాగా..'ఆ-మూడు పార్టీలు' ఎవరి ప్రయత్నాల్లో వారు తలమునకలై ఉన్నారు..దస్తావేజుల ప్రకారం 'ఆ-భూమి' మాకే దక్కాలని.!!"

## మేము బొంబాయి వాళ్ల దగ్గర కొన్నాం

**(తిప్పిరి గంగాధర్ వాదన )**

కరీంనగర్‌లో నివాసముండే వై.స్వరాజ్య లక్ష్మీ 1980 ఆగష్టు 29న బొంబాయిలో ఉండే పోతని రాజుబాయికి 298 సర్వే నెంబర్ లోగల 4గుంటల భూమిని విక్రయించినట్టు తిప్పిరి గంగాధర్ చూపిస్తున్న దస్తావేజులో ఉంది.ఆ తర్వాత 2012 జనవరి 11న బొంబాయిలో ఉండే పోతని భూమయ్య అనే బ్యాంక్ ఉద్యోగి ద్వారా తాను 'సవరణ దస్తావేజు'ను పొందినట్టు తిప్పిరి గంగాధర్ పేర్కొంటున్నారు.దీంతో తాను ఇంటిని నిర్మించుకునేందుకు 2023 మే 25 కోరుట్ల మున్సిపల్ నుంచి జీం1 అనుమతి కూడా వచ్చిందని వివరిస్తున్నారు.ఈ నేపథ్యంలో తాను పునాదులు తవ్వుకుంటే 'కొందరు' ఈ భూమి హక్కుదారులు మేము అంటూ 'ఫేక్ డాక్యుమెంట్లు' చూపిస్తూ.. 'బెదిరిస్తూ.. కులం పేరుతో దూషించారని' తిప్పిరి గంగాధర్ కూతురు సుమ ఒక 'వీడియో'ను మీడియాకు విడుదల చేయడంతో వివాదం 'రోడ్డెక్కింది'.!



## అసలైన 'హక్కుదారులం' మేము!

**(మాకు కోర్టు పై గౌరవముందంటున్న 'శ్రీనివాస్-గుప్తా సేట్' )**

ఇదే కృష్ణ మందిరం ముందున్న 484 గజాల స్థలానికి సంబంధించిన అసలైన 'హక్కుదారులం' మేము అంటున్నారు.. 'బెజ్జారపు శ్రీనివాస్ - ఎలిమి నరసింహ గుప్తా'లు.! లింగాల వెంకట్రావు నుంచి మంతెన గంగారాంలకు మధ్య ఉన్న పంచాయితీ కోర్టు పరిధిలో 1969లోనే పరిష్కరింపబడి 57/1982 ద్వారా 'జిపిఏ హోల్డర్'అయిన మంతెన గంగారాం కోరుట్ల కు చెందిన 'వడ్లకొండ శ్రీనివాస్-ఎలిగేటి సుమన్'లకు రిజిస్ట్రేషన్ చేయించగా..ఆ తర్వాత 3536/ద్వారా 2012లో మాకు రిజిస్ట్రేషన్ చేసిచ్చారని పేర్కొంటున్నారు.కొద్దిరోజులకు 'తిప్పిరి గంగాధర్' నుంచి తమకు సమస్యలు వచ్చాయని తాము కోర్టును ఆశ్రయించామని..గత 12 ఏళ్లుగా 'ఇదే భూమి' మెట్ పల్లి కోర్టు పరిధిలో ఉందని వివరించారు.కోర్టు ఎవరికీ 'ఆర్డర్' ఇవ్వలేదని.. ఇప్పుడు 'అదే భూమి'లో తిప్పిరి గంగాధర్ ఎలా నిర్మాణం చేపడతారని ప్రశ్నించారు.మాకు కోర్టు పై గౌరవముందని..తీర్పు ఎవరికి అనుకూలంగా వచ్చినా.. శిరసావహిస్తామని 'శ్రీనివాస్-గుప్తా సేట్' లు పేర్కొంటున్నారు.!



> అయితే.! ఎవరికి వారు 'ఆ భూమి' హక్కుదారులం మేమే అంటూ పేర్కొంటుండడం.. ఒకరు పనులు చేసుకుంటుండడం.. ఒకరు పనులు ఆపడం.. ఘర్షణ వాతావరణం నెలకొంది. ఆ స్థలం ఎవరికి చెందుతుందో కోర్టు ఎవరికి అనుకూలంగా తీర్పు ఇస్తుందో .!? అని ఆ స్థల యజమానులు ఓ రకమైన 'ఉద్రిక్త' పరిస్థితుల్లో ఎదురుచూస్తున్నారు.!!

## వాళ్లది 298 సర్వే నెంబర్.. మాది 293 సర్వే నెంబర్.. 'మా భూమి-కబ్జా' చేశారు.!

**( నాకు ప్రాణహాని ఉందని చాంద్ పాషా కలెక్టర్‌కు ఫిర్యాదు )**

కృష్ణ మందిరం ముందున్న నేషనల్ హైవే పక్కన ఉన్న సర్వే నెంబర్ 293లోగల 504 గజాల స్థలం నాది అంటూ చాంద్ పాషా అనే వ్యక్తి తన పేరిట ఉన్న రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను చూపిస్తున్నారు.వీరికి కూడా వై.స్వరాజ్య లక్ష్మీ 2005లో రిజిస్ట్రేషన్ చేసిచ్చారని పేర్కొంటున్నారు.ఆ స్థలం పక్కనే నాకు సొంతిల్లు ఉందని.. నాకు పనికొస్తుందని.. కోరుట్లకు చెందిన తునికి భాస్కర్,మాచాపూర్ వెంకటేశ్వర్ రావులు తనను కరీంనగర్ తీసుకెళ్లి రూ.4లక్షలకు ఈ భూమిని కొనిపించారని పేర్కొంటున్నారు.కాగా..ఆ స్థలాన్ని తాను 177 గజాలు ఉంచుకుని తన భార్య నయిమున్నీసా బేగం పేరిట 326 గజాలు రిజిస్ట్రేషన్ చేయించానన్నారు.ఆమె నాకొడుకు అబ్దుల్ తౌసిఫ్ పేరిట 149 గజాలను 'గిఫ్ట్ డీడ్' చేయించారని వివరించారు.కాగా..2014 నుంచి తనకు 'తిప్పిరి గంగాధర్' నుంచి సమస్య ఎదురవుతోందని..అతనిది 298 సర్వే నెంబర్ లో భూమి ఉంటే ..293 సర్వే నెంబర్ లో నా భూమి కబ్జా చేశారని ఆరోపిస్తున్నారు.అయితే తనకు వయసైపోవడంతో , ఆరోగ్యం సహకరించనందున గత నెలలో తన అన్న కొడుకు అక్రమ్ పేరిట 'జిపిఏ' చేసిచ్చినట్టు తెలిపారు.నాకు 'తిప్పిరి గంగాధర్' తోపాటు ఆయన వెనుక ఉన్న గ్యాంగ్ అజర్ భాయ్, సుజాహిత్ అలీ, ఎండీ రషీద్, ఖలీద్, ఇర్ఫాన్, ఎండీ మతిన్, డాన్ షకీల్, అబ్దుల్ ఘని అనే వ్యక్తులు కలిసి తన భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు.నాకు వీరి నుంచి 'ప్రాణహాని' ఉందని..మీరే న్యాయం చేయాలని చాంద్ పాషా కలెక్టర్ కు వినతి పత్రాన్ని ఇచ్చారు.!







# అంబేద్కర్ యువజన సంఘం కమిటీలు రద్దు

**త్వరలో నూతన కమిటీల నిర్మాణం జిల్లా అధ్యక్షులు కొండేటి వెంకట్**



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అంబేద్కర్ యువజన సంఘం (రిజిస్ట్రేషన్ నెం. 1033/77) రాష్ట్ర కమిటీ వ్యవస్థాపకులు రిటైర్డ్ డాక్టర్ జె.బి. రాజు చీఫ్ అడ్వైజర్, తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిప్పలపల్లి అవిలయ్య, రాష్ట్ర కార్యదర్శి బి. నాగరాజు తెలంగాణలో అంబేద్కర్ యువజన సంఘాలను గ్రామ స్థాయి నుండి మండల స్థాయి, పట్టణ స్థాయి, నియోజకవర్గ స్థాయి కమిటీలను కొత్తగా నిర్మాణం చేసి ఇట్టి సంఘాన్ని తెలంగాణవ్యాప్తంగా బలోపేతం చేయాలని రాష్ట్ర కమిటీ అధ్యక్షులు చిప్పలపల్లి అవిలయ్య అధ్యక్షతన, రాష్ట్ర జనరల్ బాడీ సమావేశాన్ని హైదరాబాద్ నిర్వహించి, తీర్మాణం చేశారు. అట్టి రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం తీర్మాణం ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా సంఘాలను బలోపేతం చేసే క్రమంలో గ్రామ, మండల. పట్టణ. నియోజకవర్గస్తాయి నూతన కమిటీలను పునర్నిర్మాణం చేసి, ప్రకటించుటకు రాష్ట్ర కమిటీ వారు జిల్లాల వారీగా నల్లగొండ జిల్లా అధ్యక్షులైన కొండేటి వెంకట్ ని, జిల్లా వ్యాప్తంగా కమిటీలను కొత్తగా నిర్మాణం చేసి, రాష్ట్ర కమిటీకి నివేదిక అందించాలని తెలిపారు. రాష్ట్ర జనరల్ బాడీ సమావేశ తీర్మాణం ప్రకారం, వారి ఆదేశాలను నుండి మిర్యాలగూడ పట్టణ కమిటీ డివిజన్ కమిటీ కాలపరిమితి తేది 11.02.2024 నుండి తేది 11.02.2026 వరకు తీరినందున మరలా నూతన పట్టణ, నియోజకవర్గస్థాయి కమిటీలను నిర్మాణం చేయుటకు నల్లగొండ జిల్లా కమిటీ మన సంఘం రాష్ట్ర కమిటీ జాయింట్ సెక్రటరీ సమక్షంలో తీర్మాణం చేశారు. కావున ఉత్సాహ వంతులైన దళిత, గిరిజన, బహుజన ముస్లిం, మైనార్టీ సమాజికవర్గాల వారి పట్ల అవగాహన కలిగి డా. బి.ఆర్. అంబేద్కర్ సిద్ధాంతాల పట్ల సామాజిక ఉద్యమ నేపథ్యం కలిగిన యువకులను, మన సంఘం రాష్ట్ర జాయింట్ కార్యదర్శి పెరుమాళ్ల బాలస్వామి, సమక్షంలో కొత్త కమిటీలను ఎన్నుకొనున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## 100% ఫలితాలు సాధించాలి

**పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి.....**



**నేటి సాక్షి,నారాయణపేట, (ఇమామ్ సాబ్ ):** నారాయణపేట జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష హాల్ టికెట్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూ విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాయవలెను పాఠశాలలో అందరూ విద్యార్థులు ఉత్తీనులై పాఠశాల కు గ్రామానికి మంచి పేరు తేవాలని జిల్లాస్థాయిలో మొదటి రెండు స్థానాల్లో ర్యాంకులు సాధించాలని పరీక్ష కేంద్రాలకు ఒక గంట ముందు వెళ్లాలని తెలియజేశారు నిద్ర సమయానికి పోవాలని సెల్ఫోన్ కు దూరంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ భాను ప్రకాష్ మధుసూదన్, లక్ష్మణ్ శ్రీదేవి,ప్రతాప్, నరసింహ,నర్సింలు,రఘురాం రెడ్డి, శిరీష,వెంకటేష్,సాయి కృష్ణ పాల్గొన్నారు.

## 'మాత పితృ వందనం'తో పరీక్షల బాట

**ఎండపల్లి పాఠశాలలో విద్యార్థులకు హాల్ టికెట్లు**



**నేటి సాక్షి, ఎండపల్లి:** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం "మాత పితృ వందనం" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి పదో తరగతి విద్యార్థులకు తల్లిదండ్రుల సమక్షంలో హాల్ టికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పాద పూజ చేసి దీవెనలు పొందారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆశీర్వాదాలు అందిస్తూ రాబోయే పదో తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు. దీనికి ముఖ్య అతిథులుగా హాజరైన గ్రామ సర్పంచ్ మారం సునీత-జలేందర్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల దీవెనలు పొందడం విద్యార్థులకు ఎంతో ప్రేరణనిస్తుందని, తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవాలని పేర్కొన్నారు. అలాగే ఉపాధ్యాయులు విద్యార్థులకు పరీక్షలపై సూచనలు అందిస్తూ సమయపాలనతో చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సముద్రాల హరికృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచించారు. అనంతరం ఆయన విద్యార్థులకు హాల్ టికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసరి కళ్యాణి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పదోవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద (144 సెక్షన్)

**నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**

**నేటి సాక్షి నారాయణపేట, (ఇమామ్ సాబ్) :** మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నారాయణపేట జిల్లా పరిధిలోని 43 పరీక్ష కేంద్రాలలో నిర్వహించే పదోవ తరగతి పబ్లిక్ పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు సెక్షన్ 163 బన్స్ (144 సెక్షన్) యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరీక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు....

# మెట్‌పల్లి పద్మశాలి సంఘంలో వివాదం.

- రూ.2.5 కోట్ల చందాల లెక్కలపై సభ్యుల ప్రశ్నలు
- మార్కండేయ మందిర నిర్మాణ నిధుల వినియోగంపై పారదర్శకత కోరుతున్న సభ్యులు
- పదవీకాలం ముగిసినా ఎన్నికలు నిర్వహించలేదంటూ ఆరోపణలు
- అడ్‌హాక్ కమిటీ ఏర్పాటుకు ఆదివారం కీలక సమావేశం

**నేటి సాక్షి - మెట్‌పల్లి,(రాధారపు నర్సయ్య):** మెట్‌పల్లి పట్టణ పద్మశాలి సంఘంలో మార్కండేయ మందిర నిర్మాణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో ఆర్థిక లావాదేవీలు, సంఘ ఎన్నికల నిర్వహణపై వివాదం ముదురుతోంది. దాదాపు రూ. 2.5 కోట్లకు పైగా చందాలు వసూలు చేసినప్పటికీ వాటి లెక్కలు సభ్యులకు వెల్లడించలేదని ఆరోపిస్తూ కుల సభ్యులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. మెట్‌పల్లి పట్టణంలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ మందిర నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. అయితే ఈ నిర్మాణానికి సంబంధించిన ఆర్థిక లావాదేవీలు, సంఘ కార్యకలాపాలపై కుల సభ్యుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రస్తుత సంఘ కార్యవర్గం తీరుపై సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ వివరణ కోరుతున్నారు. ప్రస్తుత సంఘ అధ్యక్షుడు ద్యావనపెల్లి రాజారాం ఆధ్వర్యంలో మార్కండేయ మందిర నిర్మాణానికి దాదాపు రూ. 2.5 కోట్లకు పైగా చందాలు వసూలు చేసినట్లు సభ్యులు చెబుతున్నారు. అయితే ఈ నిధుల వినియోగానికి సంబంధించిన పూర్తి లెక్కలు ఇప్పటివరకు సభ్యులకు లేదా 24 వార్డుల ప్రతినిధులకు వెల్లడించలేదని ఆరోపిస్తున్నారు. చందాలు ఇచ్చిన దాతలకు, కుల బాంధవులకు నిధుల వినియోగంపై పూర్తి పారదర్శకత ఉండాలని సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. సంఘం నియమావళి ప్రకారం కార్యవర్గానికి మూడేళ్ల పదవీకాలం ఉండగా, ఆ కాలం పూర్తయినా ఎన్నికలు నిర్వహించకపోవడంపై కూడా విమర్శలు వినిపిస్తున్నాయి. జూలై నెలలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఉన్నందున అప్పటి వరకు ఎన్నికలు నిర్వహించబోమని అధ్యక్షుడు రాజారాం పేర్కొన్నట్లు సమాచారం. అయితే కొందరు సభ్యులు దీనిని ఎన్నికలను వాయిదా వేయడానికి తీసుకున్న నిర్ణయంగా అభిప్రాయపడుతున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు కేసుల సురేందర్ ఆధ్వర్యంలో ఆదివారం (15-03-2026) ఉదయం 11 గంటలకు సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో అడ్‌హాక్ కమిటీని ఎన్నుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు.అడ్‌హాక్ కమిటీ సూచనల మేరకు దేవాలయ నిర్మాణం, సంఘ ఎన్నికలపై తదుపరి నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సమావేశానికి పద్మశాలి సంఘ సభ్యులు, ప్రస్తుత అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, 24 వార్డుల కమిటీ ప్రతినిధులు హాజరై తమ అభిప్రాయాలు, సూచనలు ఇవ్వాలని నిర్వాహకులు కోరారు. సంఘంలో నెలకొన్న వివాదాలకు ఈ సమావేశం కీలకంగా మారనుంది..!

# బీడీ కార్మికులకు పెరిగిన కరువుభత్యం అమలు చేయాలి

- వెంటనే అమలు చేయాలని యజమానులకు విజ్ఞప్తి
- వినిమయ ధరల సూచిక పెరుగుదలతో అదనపు భత్యం
- కోరుట్లలో బీడీ కార్మిక సంఘం నాయకుల ప్రకటన



**నేటి సాక్షి - కోరుట్ల, (రాధారపు నర్సయ్య):** కోరుట్ల డివిజన్ కేంద్రంలోని బీడీ కార్మిక సంఘం ఏఐటీయూసీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో సుతారి రాములు మాట్లాడారు. 1994 సంవత్సరంలో బీడీ కార్మికుల ఐక్య పోరాటంతో కరువుభత్యాన్ని అమలు చేయాలని ఒప్పందం కుదిరిందని తెలిపారు. అప్పటి నుంచి ప్రతి ఏడాది వినిమయ ధరల సూచిక ఆధారంగా యజమానులు కరువుభత్యాన్ని అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. 2025 జనవరి నుండి డిసెంబర్ 31 వరకు వినిమయ ధరల సూచిక 1913 పాయింట్ల నుండి 1968 పాయింట్లకు పెరిగిందని తెలిపారు. అంటే మొత్తం 55 పాయింట్లు పెరిగినట్లు అవుతుందని చెప్పారు. ఒక పాయింట్‌కు 10 పైసల చొప్పున లెక్కిస్తే బీడీ కార్మికులకు అదనంగా రూ. 5.50 కరువుభత్యం పెరుగుతుందని వివరించారు. ఈ లెక్కల ప్రకారం గత సంవత్సరం కూలీ, డి.ఏ మరియు ఇతర బెనిఫిట్లతో కలిపి బీడీ కార్మికులు వెయ్యి బీడీలు చుట్టినందుకు రూ. 268.31 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. అలాగే నెలసరి ఉద్యోగులైన బీడీ చాటల్ కార్మికులు, బీడీ ప్యాకర్స్‌కు ప్రతి నెల వేతనంతో పాటు రూ. 165 కరువుభత్యం కలిపి చెల్లించాలని సూచించారు. పెరిగిన కరువుభత్యాన్ని వెంటనే అమలు చేయాలని బీడీ యజమానులకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీడీ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చెన్న విశ్వనాథం, సహాయ కార్యదర్శులు మునుగూరి హనుమంతు, వెన్న మహేష్, జిల్లా కోశాధికారి ఎండి ముక్రం తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో మహిళా కౌన్సిలర్ హక్కులపై వివాదం





- 22వ వార్డు కౌన్సిలర్ స్థానంలో భర్తే వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు
- మహిళా ప్రజాప్రతినిధులకు గౌరవం ఇవ్వాలని డిమాండ్
- బీజేపీ ఫ్లోర్ లీడర్ మాడవేణి నరేష్ విమర్శలు

**నేటి సాక్షి - కోరుట్ల,(రాధారపు నర్సయ్య):** కోరుట్ల మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు కౌన్సిలర్ స్థానాన్ని మహిళ గెలుచుకున్నప్పటికీ, ఆమె స్థానంలో భర్తే అన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మహిళా ప్రజాప్రతినిధుల హక్కులను గౌరవించాలంటూ బీజేపీ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. కోరుట్ల మున్సిపాలిటీలో 22వ వార్డు నుంచి బీఆర్ఎస్ తరఫున టేకుల శిరీష కౌన్సిలర్‌గా ఎన్నికైనప్పటికీ, ఆమె స్థానంలో భర్త టేకుల నరేష్ వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పలు అధికారిక కార్యక్రమాలు, అభివృద్ధి పనుల్లో కౌన్సిలర్ స్థానంలో భర్తే పాల్గొంటున్నారని స్థానికులు అంటున్నారు. మహిళల కోసం కేటాయించిన ప్రజాప్రతినిధి స్థానాల్లో మహిళలే బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉండగా, వారి భర్తలు వ్యవహరించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని విమర్శలు వినిపిస్తున్నాయి. మహిళలకు రాజకీయాల్లో అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా రిజర్వేషన్లు అమలు చేస్తున్నప్పటికీ, ఆ స్థానాల్లో భర్తలు లేదా కుటుంబ సభ్యులు వ్యవహరించడం సరైంది కాదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంపై భారతీయ జనతా పార్టీ మాజీ కౌన్సిలర్, బీజేపీ ఫ్లోర్ లీడర్ మాడవేణి నరేష్ స్పందిస్తూ తీవ్రంగా ఖండించారు. మహిళా కౌన్సిలర్‌కు దక్కాల్సిన గౌరవం ఇవ్వాలని, ప్రజలు ఎన్నుకున్న మహిళా ప్రతినిధులే కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన డిమాండ్ చేశారు. 22వ వార్డు కౌన్సిలర్‌గా ఎన్నికైన టేకుల శిరీష అన్ని అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలులో స్వయంగా పాల్గొనాలని ఆయన సూచించారు. మహిళా ప్రజాప్రతినిధులను పక్కన పెట్టి ఇతరులు వ్యవహరించడం సరికాదని, మహిళలకు గౌరవం ఇవ్వాలని ఆయన కోరారు.

# ఆసిఫాబాద్ అభివృద్ధికి ప్రజలంతా సహకరించాలి

**మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్, వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్**

**నేటి సాక్షి, కొమరం భీమ్ ఆసిఫాబాద్:** ఆసిఫాబాద్ పట్టణాన్ని ఆదర్శవంతమైన నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా చేపట్టిన "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం 9వ వార్డులో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్, వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్ కౌన్సిలర్లతో కలిసి పాల్గొని పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. అలాగే స్థానిక ప్రజలతో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి మరియు ప్రజా ఆరోగ్య పరిరక్షణ తమ ప్రథమ ప్రాధాన్యత అని తెలిపారు. కేవలం అధికారుల వల్ల మాత్రమే మార్పు సాధ్యం కాదని, ప్రజల సహకారం కూడా అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రతి ఇంట్లో తడి చెత్త, పొడి చెత్తలను వేర్వేరుగా వేరు చేయాలని ప్రజలకు సూచించారు. అలాగే ఇంటి వద్దనే హోమ్ కంపోస్టింగ్ విధానాన్ని అమలు చేస్తే చెత్త సమస్యను సమర్థవంతంగా తగ్గించవచ్చని చెప్పారు. దోమల వ్యాప్తిని నివారించేందుకు కుండీలు, కూలర్లు వంటి చోట్ల నిల్వ ఉన్న నీటిని తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ రహిత ఆసిఫాబాద్ లక్ష్యంగా వ్యాపారులు, హోటల్ నిర్వాహకులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని వెంటనే మానుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో భాగంగా 9వ వార్డులో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించి వీధులను శుభ్రపరిచారు. దోమల నివారణ కోసం మందు స్ప్రే చేయించడంతో పాటు, మంచినీటి ట్యాంకర్లను శుభ్రం చేసి ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందేలా చర్యలు తీసుకున్నారు.




ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చిలువేరు వెంకన్న, సాలం బిన్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ గజనంద్, టీఎంసీ, ఆర్పీ సిబ్బంది మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# 'తెలివితక్కువ జట్టు' అదే..

## టీమిండియాపై మైఖేల్ వాన్ సంచలన వ్యాఖ్యలు!

**ఢిల్లీ:** టీ20 ప్రపంచకప్‌లో వరుసగా రెండోసారి విశ్వవిజేతగా నిలిచి టీమిండియా చరిత్ర సృష్టించిన వేళ.. భారత జట్టు ప్రస్థానంపై ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు క్రీడాలోకంలో పెను దుమారం రేపుతున్నాయి. సాధారణంగా భారత జట్టుపై ఏదో ఒక విమర్శ చేసే వాన్, ఈసారి మాత్రం దక్షిణాఫ్రికా జట్టును టార్గెట్ చేస్తూ 'తెలివితక్కువ జట్టు' అని సంబోధించడం అందరినీ ఆశ్చర్యపరిచింది. భారత్‌ను టోర్నీ నుంచి తరిమేసే అవకాశం వచ్చినా వాడుకోలేకపోయారంటూ ఆయన చేసిన విశ్లేషణ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అసలు దక్షిణాఫ్రికాను వాన్ ఎందుకు విమర్శించారు? భారత్ గెలుపు వెనుక సౌతాఫ్రికా చేసిన ఆ 'పొరపాటు' ఏంటి? అనేది తెలుసుకుందాం.

టీ20 వరల్డ్ కప్ 2026 విజేతగా భారత్ నిలవడంపై ఇంగ్లాండ్ మాజీ దిగ్గజం మైఖేల్ వాన్ తనదైన శైలిలో స్పందించారు. ఒక పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఆయన, దక్షిణాఫ్రికా చేసిన ఒక పొరపాటు వల్లే భారత్ కప్ గెలవగలిగిందని విశ్లేషించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.."ఈ టోర్నమెంట్‌లో అత్యంత తెలివితక్కువ జట్టు ఏదైనా ఉందంటే అది దక్షిణాఫ్రికానే. సూపర్-8 దశలో వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా ఓడిపోయి ఉంటే, భారత్ టోర్నీ నుంచి నిష్క్రమించేది. కానీ, ఆ మ్యాచ్‌లో గెలిచి టీమ్ ఇండియా రేసులో ఉండేలా సౌతాఫ్రికా అవకాశం కల్పించింది. మీరు ప్రపంచకప్ గెలవాలనుకుంటే, మీకంటే బలమైన జట్టును టోర్నీ ప్రారంభంలోనే ఇంటికి పంపాలి. కానీ సౌతాఫ్రికా ఆ పని చేయలేకపోయింది" అని వాన్ విమర్శించారు. సూపర్-8లో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో భారత్ 76 పరుగుల తేడాతో భారీ ఓటమిని మూటగట్టుకుంది. దీంతో నెట్ రన్‌రేట్ దారుణంగా పడిపోయి, భారత్ సెమీస్ అవకాశాలు ప్రమాదంలో పడ్డాయి. అయితే దక్షిణాఫ్రికా చేతిలో వెస్టిండీస్ ఓడిపోవడం భారత్‌కు కలిసొచ్చింది. ఆ తర్వాత జింబాబ్వే, వెస్టిండీస్‌లపై వరుస విజయాలు సాధించి భారత్ సెమీస్‌కు దూసుకెళ్లింది. సెమీఫైనల్‌లో ఇంగ్లాండ్‌ను చిత్తు చేసి, ఫైనల్లో న్యూజిలాండ్‌ను ఓడించి కప్‌ను కైవసం చేసుకుంది. భారత్‌కు అవకాశం ఇచ్చిన దక్షిణాఫ్రికా మాత్రం సెమీఫైనల్లో న్యూజిలాండ్ చేతిలో ఓడిపోయి టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ.. భారత్ లాంటి పటిష్టమైన జట్టుకు లైఫ్ లైన్ ఇవ్వడమే దక్షిణాఫ్రికా చేసిన పెద్ద తప్పని మైఖేల్ వాన్ ఎద్దేవా చేశారు.




# ఐపీఎల్ 2026 కష్టమే..

## ఆందోళనలో ఫ్రాంచైజీలు!

### క్రీడా రంగాన్ని కలవరపెడుతోన్న ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం

### రాబోయే ఐపీఎల్ సీజన్‌పై ఆందోళనలు

### ఇప్పటికే శ్రీలంక-అఫ్గానిస్థాన్ సిరీస్ వాయిదా

**ముంబై:** పశ్చిమాసియాలో ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న యుద్ధ వాతావరణం క్రీడా రంగాన్ని కలవరపెడుతోంది. ఇటీవల ముగిసిన టీ20 ప్రపంచ కప్ 2026 అనంతరం వెస్టిండీస్, దక్షిణాఫ్రికా జట్లు స్వదేశం వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడటంతో.. రాబోయే ఐపీఎల్ సీజన్‌పై కూడా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. విదేశీ క్రికెటర్ల ప్రయాణంపై ఫ్రాంచైజీలు ఆందోళనలో ఉన్నాయి. వాయు మార్గాల మూసివేత కారణంగా డారెన్ సామి, క్వింటన్ డికాక్ వంటి దిగ్గజ ఆటగాళ్లు కోల్‌కతాలో చిక్కుకుపోయారు. ఇంగ్లాండ్ జట్టును ముందుగా పంపి.. తమను ఆలస్యం చేయడంపై ఐసీసీపై వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతం దుబాయ్, దోహా వంటి కీలక రవాణా కేంద్రాల్లో విమానాలపై ఆంక్షలు ఉండటంతో.. ఈ నెల 28న ప్రారంభం కానున్న ఐపీఎల్ కోసం విదేశీ ఆటగాళ్లు సమయానికి చేరుకోవడం కష్టంగా మారింది. ఇప్పటికే శ్రీలంక-అఫ్గానిస్థాన్ సిరీస్ వాయిదా పడటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ముఖ్యంగా వెస్టిండీస్, దక్షిణాఫ్రికా ఆటగాళ్ల రాకపై ఫ్రాంచైజీలు ఆందోళన చెందుతున్నాయి. విమాన ఛార్జీలు భారీగా పెరగడం యాజమాన్యాలపై అదనపు ఆర్థిక భారాన్ని మోపుతోంది. అయితే చెన్నై సూపర్ కింగ్స్ సీఈఓ కాశీ విశ్వనాథన్ మాత్రం అకీల్ హోసేన్, బ్రెవిస్ వంటి ఆటగాళ్లు సకాలంలో జట్టుతో కలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మరోవైపు వంట గ్యాస్ కొరత కారణంగా జట్లకు ఆతిథ్యమిచ్చే హోటళ్లు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ప్రస్తుత పరిస్థితులను పర్యవేక్షిస్తున్న బీసీసీఐ.. కేవలం మొదటి 20 మ్యాచ్‌లకు మాత్రమే షెడ్యూల్‌ను ప్రకటించింది. దేశంలోని వివిధ రాష్ట్రాల ఎన్నికలు మరియు అంతర్జాతీయ ఉద్రిక్తతలను దృష్టిలో ఉంచుకుని మిగతా షెడ్యూల్‌ను ఖరారు చేయనుంది. ఐపీఎల్ 2026 ప్రారంభ మ్యాచ్ ఈ నెల 28న డిఫెండింగ్ ఛాంపియన్ ఆర్సీబీ, సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య జరగనుంది. రెండో మ్యాచ్ వాంఖడే స్టేడియంలో జరగనుండగా.. ముంబై, కోల్‌కతా ఢీకొట్టనున్నాయి. టోర్నీ వాయిదా పడుతుందనే ప్రచారాన్ని బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా కొట్టిపారేశారు. షెడ్యూల్ ప్రకారమే ఐపీఎల్ జరుగుతుందని, ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి బోర్డు సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.

# పాకిస్థాన్ ప్లేయర్ కొనుగోలు ఎఫెక్ట్..

## సన్‌రైజర్స్ లీడ్స్ 'ఎక్స్' అకౌంట్ సస్పెండ్!

**ఢిల్లీ:** మరికొన్ని రోజుల్లో ఐపీఎల్ 2026 ప్రారంభం కానుంది. ఇప్పటికే అన్ని టీమ్‌లు మ్యాచ్‌లకు సంసిద్ధమవుతున్నాయి. ఈ సారి ఎస్ఆర్‌హెచ్ ఎలాగైన కప్పు కొట్టాలని ఫ్యాన్స్ ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఐపీఎల్ సన్‌రైజర్స్ ఫ్రాంచైజీపై అనేక విమర్శలు వచ్చాయి. కావ్యా మారన్‌పై ఫ్యాన్స్ ఫుల్ ఫైర్ అవుతున్నారు. ఎందుకంటే.. ఇంగ్లండ్ వేదికగా జరగనున్న 'ది హండ్రెడ్' ప్లేయర్ల వేలం పాటలో పాకిస్థాన్ మిస్టరీ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్‌ను ఐపీఎల్ ఫ్రాంచైజీ సన్‌రైజర్స్ హైదరాబాద్ అనుబంధ జట్టు అయిన సన్‌రైజర్స్ లీడ్స్ కొనుగోలు చేసింది. అబ్రార్‌ను ఏకంగా 1.90 లక్షల పౌండ్లకు (సుమారు □2.34 కోట్లు) దక్కించుకుంది. భారత యాజమాన్యం కలిగిన ఈ జట్టు పాక్ ఆటగాడిని కొనుగోలు చేయడం ఇదే తొలిసారి. ఇక ఈ వార్త సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను బహిష్కరించాలని.. ఫ్రాంచైజ్, సహ యజమాని కావ్యా మారన్ ఇద్దరూ తీవ్ర విమర్శలకు గురయ్యారు.

ఈ క్రమంలోనే సోషల్ మీడియా వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుపై, యజమాని కావ్యా మారన్‌పై నెటిజన్లు తీవ్రంగా విరుచుకుపడుతున్నారు. 'బాయ్‌కాట్ సన్‌రైజర్స్ హైదరాబాద్' హ్యాష్‌ట్యాగ్ వైరల్‌గా మారింది. ఇంతలో మరో ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. ఈ వివాదం మధ్య సన్‌రైజర్స్ లీడ్స్ ఖాతా సస్పెన్షన్‌కు గురవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ అకౌంట్‌ను ఓపెన్ చేస్తే.. "ఎక్స్ నిబంధనలను ఉల్లంఘించినందుకు ఈ ఖాతా సస్పెండ్ చేయబడింది" అనే సందేశం వినియోగదారులకు కనిపిస్తోంది. ఈ అంశంపై మేనేజ్‌మెంట్ నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఈ సస్పెన్షన్‌కు, అబ్రార్ అహ్మద్ కొనుగోలుకు గల సంబంధంపై ఎక్స్ యాజమాన్యం సైతం సరైన వివరణ ఇవ్వలేదు. దీంతో ఈ టాపిక్ కాస్త మరింత హాట్ హాట్‌గా మారింది. కాగా.. ప్రస్తుతం సన్‌రైజర్స్ యాజమాన్యం (సన్ గ్రూప్) ఇంగ్లాండ్‌లోని 'ది హండ్రెడ్' లీగ్‌లో సన్‌రైజర్స్ లీడ్స్ (గతంలో నార్తర్న్ సూపర్‌చార్జర్స్) పేరుతో కొత్త ఫ్రాంచైజీని కొనుగోలు చేసింది.




# వరల్డ్‌కప్ విజయం మీ అందరిది


## భారత్‌లో క్రికెట్ ఒక భావోద్వేగం..

టీ20 సంచలనంగా భారత జట్టులో పాతుకుపోయిన సూర్యకుమార్ యాదవ్ సారథిగానూ హిట్టయ్యాడు. పొట్టి క్రికెట్‌లో భారత్‌ను తిరుగులేని శక్తిగా మార్చిన సూర్య.. సొంతగడ్డపై భారత్‌కు పొట్టి ప్రపంచకప్ అందించిన తొలి కెప్టెన్‌గా చరిత్ర సృష్టించాడు. ప్రపంచకప్ గెలిచిన తర్వాత మైదానంలో భారత ఆటగాళ్లు కొందరు తమ ప్రియురాళ్లతో సంబురాలు చేసుకోవడంపై దుమారం రేగుతున్న వేళ.. ఈ విజయంలో అభిమానులకూ భాగముందని చెబుతున్నాడు సూర్య. నరేంద్ర మోడీ స్టేడియంలో మార్చి 8న న్యూజిలాండ్‌ను చిత్తు చేసిన భారత జట్టు వరుసగా రెండోసారి పొట్టి కప్‌ను ఒడిసిపట్టింది. మరే ఆతిథ్య జట్టుకు సాధ్యమవ్వని విధంగా.. సొంతగడ్డపై పొట్టి వరల్డ్‌కప్‌ను పట్టేసింది. సారథిగా దేశానికి వరల్డ్‌కప్ అందించిన సూర్యకుమార్ యాదవ్ దిగ్గజాల సరసన చేరాడు. డిఫెండింగ్ ఛాంపియన్‌గా ట్రోఫీని నిలబెట్టుకున్న మొదటి జట్టుగా టీమిండియా గుర్తింపు సాధించడంలో కీలకమైన ఈ మిస్టర్ 360 ప్లేయర్.. వరల్డ్‌కప్ విజయం అందరిదీ అంటున్నాడు. 'ప్రియమైన భారత జట్టు అభిమానులరా.. మొదటగా మీ అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నా. మీ మద్దతు, ఆశీర్వాదం వల్లనే మేము ఇక్కడ ఉన్నాం. ఈ వరల్డ్‌కప్ ట్రోఫీ యావత్ దేశానికి చెందుతుంది. మేము గెలిచినా.. ఇది మా ఒక్కరి విజయంమే కాదు. వరల్డ్‌కప్ గెలవాలనేది మనదేశంలో బ్యాట్ పట్టుకున్న ప్రతి చిన్నారి కల. స్టేడియానికి భారీగా తరలివచ్చే అభిమానులకు ఈ ట్రోఫీ చెందుతుంది.



# వరల్డ్‌కప్ స్టార్ బౌలర్‌కు బంపరాఫర్..
# ఇక ఐపీఎల్‌లో వికెట్ల వేటే!

పొట్టి వరల్డ్‌కప్‌లో వికెట్ల వేటతో అదుర్స్ అనిపించిన జింబాబ్వే పేసర్ బ్లెస్సింగ్ ముజరబని (దీశ్రీవంంఱఅస్త్ర వీబఓఘుతీఘుమ్ఘుఅఱ)కి బంపరాఫర్ వచ్చింది. సంచలన బౌలింగ్‌లో స్టార్ బ్యాటర్లను వణికించిన ఈ ఆఫ్రికా ఆటగాడికి ఐపీఎల్ అవకాశం వచ్చింది. మార్చి 28 నుంచి మొదలయ్యే19వ సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ (ఖశీశ్రీఎఝ్ఘు ఖఅఱఅస్త్రఫ్ట్ర =ఱఎవతీం) తరఫున ఈ పొడగరి పేసర్ ఆడనున్నాడు. జింబాబ్వే స్టార్ తమ గూటికి చేరాడనే విషయాన్ని శుక్రవారం కోల్‌కతా యాజమాన్యం ఎక్స్ వేదికగా పంచుకుంది. ఐసీసీ పురుషుల పొట్టి ప్రపంచకప్‌లో జింబాబ్వే విజయాల్లో కీలకమైన బ్లెస్సింగ్ ముజరబని ఇక ఐపీఎల్‌లో చెలరేగనున్నాడు. వరల్డ్‌కప్‌లో సత్తా చాటి13 వికెట్లతో రెండో స్థానంలో నిలిచిన ఈ పేసర్‌ను కోల్‌కతా నైట్ రైడర్స్ పట్టేసింది. విండీస్ పేసర్ షమర్ జోసెఫ్ స్థానంలో ముజరబనికి చోటు కల్పించినట్టు కేకేఆర్ వెల్లడించింది. పద్దెనిమిదో సీజన్‌లో బ్యాకప్‌గా రాయల్ ఛాలెంజర్స్ జట్టుతో చేరిన ముజరబని.. ఈసారి ఊదా, పసిడి రంగు జెర్సీతో మైదానంలోకి దిగనున్నాడు. ఐపీఎల్ తొలి దశ షెడ్యూల్ విడుదల కావడంతో మార్చి 17న ముజరబని కోల్‌కతా స్క్వాడ్‌లో కలువనున్నాడు. ప్రతిభావంతుడైన ఈ పొడగరి పేసర్ రాకతో కోల్‌కతా నైట్ రైడర్స్ పేస్ దళం పటిష్టంగా మారనుంది. ఎందుకంటే.. మినీ వేలంలో రూ.9.20 కోట్లకు ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను కొన్న కోల్‌కతా.. బంగ్లాదేశ్‌లో హిందువులపై హింసకు నిరసనగా అతడిని వదిలేసింది. ముస్తాఫిజుర్ స్థానంలో మరొకని తీసుకోలేదు. కానీ, వరల్డ్‌కప్‌లో 13 వికెట్లతో మెరిసిన ముజరబని ఈసారి తమ తురుపుముక్క అవుతాడని కోల్‌కతా భావిస్తోంది. ముజరబని, హర్షిత్ రానా, వైభవ్ రానా, ఉమ్రాన్ మాలిక్, ఆకాశ్ దీప్, కార్తిక్ త్యాగి, ప్రశాంత్ సోలంకీలతో కేకేఆర్ పేస్ దళం పటిష్టంగా కనిపిస్తోంది.





# ఏ బట్టలు వేసుకోవాలో మాకు తెలుసు

**- రాశి ఖన్నా**

'ఏ అమ్మాయికి అయినా తనకు కంఫర్ట్ గా ఉండే దుస్తులు ధరించే స్వేచ్ఛ ఉంటుంది. ఎలాంటి డ్రెస్ వేసుకోవాలనేది అమ్మాయి ఇష్టం. మేము ఏ దుస్తులు ధరిస్తే మీకేంటి' అంటూ ఫైర్ అయ్యారు నటి రాశి ఖన్నా. తాజాగా ఆమె నటించిన చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్'. పవన్ కల్యాణ్ హీరోగా దర్శకుడు హరీశ్ శంకర్ తెరకెక్కించిన ఈ సినిమా 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో దుస్తులకు సంబంధించి, పెళ్లి గురించి అడిగిన ప్రశ్నలకు రాశి ఇలా సమాధానమిచ్చారు. 'నా పెళ్లి ఎప్పుడో నాకే తెలియదు. ప్రేమ వివాహమా, పెద్దలు కుదిర్చిన పెళ్లా అన్నది కూడా తెలీదు. ప్రస్తుతం సినిమాలతో బిజీగా ఉన్నా. పెళ్లికి టైం లేదు' అన్నారు. పెళ్లి తర్వాత నటిస్తారా? అన్న ప్రశ్నకు 'పెళ్లి తర్వాత కూడా అమ్మాయిలు వర్క్ చేయాలి. నటనకు ఎందుకు దూరమవ్వాలి' అని ప్రశ్నించారు.

### నటనకు ప్రాధాన్యం కనిపిస్తుంది

'గత చిత్రాల ఫలితం గురించి ఇప్పుడు అనవసరం. ప్రస్తుతం నా దృష్టి అంతా 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాపైనే. ఇందులో నాతోపాటు శ్రీలీలే కూడా ఉంది. క్యారెక్టర్ లెంగ్త్ ఎవరిది ఎంత అనేది కరెక్ట్‌గా తెలియదుగానీ ఇద్దరం ఇందులో హీరోయిన్లమే. పాత్రలకు మంచి స్కోప్ ఉంది. ఇందులో మా ఇద్దరి నటనకు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది.



# కొడుకు కన్నా పదేళ్లు పెద్దోడితో బాలీవుడ్ హాట్ భామ డేటింగ్

బాలీవుడ్ స్టార్ మలైకా అరోరా వ్యక్తిగత జీవితం గురించి మరోసారి సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. తాజాగా జరిగిన ఒక వేడుకలో మలైకా తన రూమర్డ్ బాయ్‌ఫ్రెండ్ హర్ష్ మెహతాతో కలిసి కనిపించడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల జరిగిన నటి కృతికా కమ్రా -- టీవీ హోస్ట్ గౌరవ్ కపూర్‌ల గ్రాండ్ వెడ్డింగ్ రిసెప్షన్‌లో మలైకా సందడి చేశారు. అయితే, ఆమె ఒంటరిగా కాకుండా తన రూమర్డ్ ప్రియుడు హర్ష్ మెహతాతో కలిసి ఈ వేడుకకు హాజరుకావడం విశేషం. కానీ, అక్కడే ఒక ఆసక్తికరమైన సంఘటన చోటుచేసుకుంది.



### కెమెరా కళ్లకు చిక్కకుండా..

ఈ స్టార్-స్టడెడ్ పార్టీలో మలైకా అరోరా ఎప్పటిలాగే తన సిల్వర్ కలర్ స్టైలిష్ దుస్తుల్లో రెడ్ కార్పెట్ మీద కెమెరాలకు ఫోజులిచ్చారు. అయితే, ఆమె ప్రియుడు హర్ష్ మెహతా మాత్రం మీడియా కంటపడకుండా ఉండటానికి ప్రయత్నించారు. ఆయన మెయిన్ గేట్ నుంచి కాకుండా, బ్యాక్ డోర్ నుంచి వేదికలోకి ప్రవేశించినట్లు సమాచారం. హర్ష్ మెహతా కెమెరాల నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నించినప్పటికీ, అక్కడున్న ఫోటోగ్రాఫర్స్ ఆయన్ని వదల్లేదు. వేదిక లోపలికి వేగంగా వెళ్తున్న ఆయన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఒకే పార్టీలో ఉన్నప్పటికీ, మలైకా -- హర్ష్ కలిసి ఫోటోలకు పోజులు ఇవ్వకపోవడం పట్ల నెటిజన్లు రకరకాలుగా చర్చించుకుంటున్నారు.

### ఎవరీ హర్ష్ మెహతా?

మలైకా అరోరా గతంలో నటుడు అర్జున్ కపూర్‌తో డేటింగ్ చేసిన సంగతి తెలిసిందే. అయితే, ఇటీవల ఆమె ఒక వజ్రాల వ్యాపారి అయిన హర్ష్ మెహతాతో ప్రేమలో ఉన్నట్లు పుకార్లు వస్తున్నాయి. వీరిద్దరూ గతంలో కొన్ని మ్యూజిక్ కాన్సర్ట్‌లలో, ప్రైవేట్ ఈవెంట్లలో కలిసి కనిపించారు. ఇప్పటివరకు మలైకా తన రిలేషన్‌షిప్‌పై అధికారికంగా స్పందించనప్పటికీ, తాజా సంఘటనతో వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారనే వార్తలకు మరింత బలం చేకూరినట్లయిందని సోషల్ మీడియా కోడై కూస్తుంది. మలైకా అరోరా కొడుకు వయస్సు 23 అయితే, ఆమె రూమర్డ్ లవర్ వయస్సు 33, ఆమె వయస్సు 52 ఏళ్లు.. తన కొడుకు కంటే పదేళ్లు పెద్దవాడితో ఈ బాలీవుడ్ హాట్ భామ డేటింగ్ చేస్తుంది నెట్టింట జోరుగా చర్చ జరుగుతుంది.

# ఉస్తాద్ భగస్ సింగ్ టికెట్ ధరల పెంపు

## మొదటి పదిరోజులకు అనుమతించిన ఏపీ ప్రభుత్వం

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న భారీ ప్రతిష్టాత్మక చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్' విడుదల సమయం దగ్గరపడుతుండటంతో అభిమానుల్లో ఉత్సాహం తారస్థాయికి చేరింది. ఈ క్రమంలో, సినిమా విడుదల సందర్భంగా ప్రేక్షకులకు మెరుగైన థియేటర్ అనుభవాన్ని అందించేందుకు, డిమాండ్‌కు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టికెట్ ధరలను పెంచుకునేందుకు వెసులుబాటు కల్పించింది. సినిమా విడుదలైన తొలి 10 రోజుల పాటు ప్రత్యేక ధరలను అమలు చేసుకోవడానికి ప్రభుత్వం అనుమతులు జారీ చేసింది. సింగిల్ స్క్రీన్స్ సాధారణ టికెట్ ధరపై అదనంగా 100 రూపాయలు పెంచుకునే అవకాశం కల్పించారు. మల్టీప్లెక్స్‌లలో టికెట్ ధరపై అదనంగా 125 రూపాయలు పెంచుకోవచ్చు. సినిమా విడుదల రోజైన మార్చి 19న ఉదయం 4 గంటల సమయంలో అదనపు షోలు ప్రదర్శించుకోవడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ ప్రత్యేక షోలకు టికెట్ ధరను 500 రూపాయలుగా నిర్ణయించారు. ఈ ధరల పెంపు కేవలం మొదటి 10 రోజుల వరకు మాత్రమే వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. భారీ అంచనాల మధ్య వస్తున్న ఈ సినిమాను చూసేందుకు అభిమానులు ఇప్పటికే టికెట్ల కోసం క్యూ కడుతున్నారు. ధరల పెంపుపై ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల నిర్మాతలకు, థియేటర్ యజమానులకు కొంత ఊరట లభించనుంది.






# అనసూయపై అసభ్యకర పోస్టులు

నటి, యాంకర్ అనసూయ భరద్వాజ్‌పై గత కొంతకాలంగా సోషల్ మీడియా వేదికగా సాగుతున్న వేధింపుల పర్వంలో కీలక మలుపు చోటుచేసుకుంది. ఆమెపై అసభ్యకర పోస్టులు పెడుతూ, వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్న ఓ వ్యక్తిని సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఎట్టకేలకు కటకటాల వెనక్కి నెట్టారు. కడప జిల్లాకు చెందిన జనార్దన్ అనే వ్యక్తి అనసూయను టార్గెట్ చేస్తూ సోషల్ మీడియాలో వికృత చేష్టలకు పాల్పడ్డాడు. కేవలం తన సోషల్ మీడియా ఖాతాలకు వ్యూస్, ఫాలోయింగ్ పెంచుకోవాలనే దురాలోచనతో అనసూయకు సంబంధించిన ఫోటోలు, వీడియోలను మార్ఫింగ్ చేయడం లేదా అసభ్యకరమైన రీతిలో ఎడిట్ చేయడం వంటి పనులు చేశాడు. అభ్యంతరకరమైన వ్యాఖ్యలతో ఆమె ప్రతిష్టకు భంగం కలిగించేలా పోస్టులు పెడుతూ వికృతానందం పొందేవాడు. తనపై జరుగుతున్న ఈ డిజిటల్ దాడిని తీవ్రంగా పరిగణించిన అనసూయ, గతంలోనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు, సాంకేతిక ఆధారాల సాయంతో నిందితుడు జనార్దన్‌ను గుర్తించారు. కడపలో ఉన్న అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా, తనే ఆ పోస్టులు పెట్టినట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయింది. కేవలం ఆన్‌లైన్ రీచ్ కోసమే సెలబ్రిటీలను లక్ష్యంగా చేసుకున్నట్లు నిందితుడు అంగీకరించాడు. ప్రస్తుతం జనార్దన్‌పై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, లోతైన విచారణ జరుపుతున్నారు. ఈ ఘటన టాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది.



Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 9666052221**

# కోరుట్లలో ప్రజల ఆరోగ్యంతో చెలగాటం

- పాత వంట నూనె వినియోగంపై ఫిర్యాదు
- స్ట్రీట్ ఫుడ్ కేంద్రాల్లో పాత నూనె పునర్వినియోగమంటూ ఆరోపణలు
- మున్సిపల్ కమిషనర్‌కు మహమ్మద్ ముజాహిద్ వినతి పత్రం
- చాయ్ హోటళ్లలో గ్లాసులు సరిగా శుభ్రం చేయడంలేదని విమర్శలు



**నేటి సాక్షి - కోరుట్ల,( రాధారపు నర్సయ్య ):** కోరుట్ల పట్టణంలో కొన్ని స్ట్రీట్ ఫుడ్ కేంద్రాలు, టిఫిన్ సెంటర్లలో పాత వంట నూనెను పలుమార్లు వినియోగిస్తున్నారనే ఆరోపణలు వెలువడ్డాయి. ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని సమాజవాది పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ముజాహిద్ మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. కోరుట్ల పట్టణంలో కొన్ని స్ట్రీట్ ఫుడ్ విక్రేతలు, టిఫిన్ సెంటర్లలో ఒకే వంట నూనెను మూడు నుండి నాలుగు రోజుల వరకు మళ్లీ మళ్లీ ఉపయోగిస్తున్నారని సమాచారం అందిందని సమాజవాది పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, యునైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ ముజాహిద్ తెలిపారు. ఈ అంశంపై కొరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్‌తో కలిసి మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. పునర్వినియోగం చేసిన వంట నూనె ప్రజల ఆరోగ్యానికి తీవ్ర హానికరం కావచ్చని, దీని వల్ల అనేక రకాల అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణంలో ప్రజలతో మాట్లాడినప్పుడు ఈ విషయంపై పలువురు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వెంటనే మున్సిపల్ అధికారులు తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. ఇదే సందర్భంలో తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ టైగర్ అలీ నవాబ్ మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలోని కొన్ని చాయ్ హోటళ్లలో గ్లాసులను సరిగా శుభ్రం చేయకుండా కేవలం నీటితో కడిగి మళ్లీ వినియోగిస్తున్నారని ఆరోపించారు. అలాగే పట్టణంలో కల్తీ పాలు తయారీ కూడా ఎక్కువగా జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమస్యలపై మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకుని ప్రజల ఆరోగ్యాన్ని రక్షించాలని ఎంపీజే కోరుట్ల ఉపాధ్యక్షులు ఎం.ఏ. బారి కోరారు. పట్టణంలో ఆహార పరిశుభ్రతపై కఠిన తనిఖీలు చేపట్టాలని స్థానికులు కూడా కోరుతున్నారు.

# జగిత్యాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



- వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన మహిళలకు అవార్డుల ప్రధానం
- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, అదనపు కలెక్టర్లు ముఖ్య అతిథులు
- మహిళా సాధికారతపై పిలుపునిచ్చిన అధికారులు

**నేటి సాక్షి - జగిత్యాల,(రాధారపు నర్సయ్య):** జగిత్యాల జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన మహిళలను గౌరవిస్తూ అవార్డుల ప్రధానోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు హాజరై మహిళల సేవలను కొనియాడారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జగిత్యాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో విశేష సేవలు అందించిన మహిళలకు పురస్కారాలు అందజేశారు. ఈ వేడుకలకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాజ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. ఎం. సంజయ్ కుమార్ మాట్లాడుతూ మహిళలు స్వయం శక్తితో ఎదిగి సమాజానికి స్ఫూర్తిగా నిలవాలని అన్నారు. మహిళలలో అపారమైన ప్రతిభ, సామర్థ్యాలు ఉన్నాయని, వారికి సరైన ప్రోత్సాహం అందిస్తే అద్భుతాలు సృష్టిస్తారని పేర్కొన్నారు. ఈ ఏడాది మహిళా దినోత్సవ థీమ్ 'గివ్ టు గైన్' (ఇవ్వడం ద్వారా పొందడం)కు అనుగుణంగా మహిళలకు సహాయం చేస్తే సమాజం మొత్తం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అదనపు కలెక్టర్ బి.ఎస్. లత మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా దేశ పాలనలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి ఒకరికొకరు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక రంగంలో (ఎంట్రప్రెన్యూర్‌షిప్) మెట్ పల్లి మండలం మెట్ల చిట్టాపూర్‌కు చెందిన నాంపల్లి స్రవంతి నగల తయారీ కేంద్రం ద్వారా మహిళలకు ఉపాధి కల్పిస్తున్నందుకు అవార్డు అందుకున్నారు. కోరుట్లకు చెందిన అఫ్రోజ్ జ్యుట్ బ్యాగుల తయారీ కేంద్రం ఏర్పాటు చేసి పలువురు మహిళలకు స్వయం ఉపాధి కల్పించినందుకు సత్కరించారు. సాంస్కృతిక రంగంలో తిప్పన్నపేటకు చెందిన ఉపాధ్యాయురాలు ఎ. అనిత తెలుగు సాహిత్యంలో చేస్తున్న కృషికి గుర్తింపుగా అవార్డు అందుకున్నారు. సామాజిక సేవా రంగంలో కోట అనిత సంచార జాతుల అభివృద్ధికి చేసిన సేవలకు గాను పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి, ధర్మపురి మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి కె. రాజ్ కుమార్, బీసీ వెల్ఫేర్ అధికారి సునీత, మెప్మా ఏవో శ్రీనివాస్‌తో పాటు అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ఉత్తమ సేవలు అందించిన మహిళా ఉద్యోగులను ఘనంగా సత్కరించారు.

# లిక్కర్ కేసు రాజకీయ కుట్రే

## బీజేపీపై జాగృతి తీవ్ర విమర్శలు



**నేటి సాక్షి గజ్వేల్ :** జాగృతి వ్యవస్థాపకురాలు కవిత పై నమోదైన లిక్కర్ కేసులో ఎలాంటి ఆధారాలు లేవని ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్ట్ కాంప్లెక్స్ స్పష్టంగా పేర్కొన్నప్పటికీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మాత్రం రాజకీయ కక్షతో వ్యవహరిస్తోందని జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఆ సంస్థ లీగల్ సెల్ నేత కొట్టాల యాదగిరి ముదిరాజ్ తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, లిక్కర్ కేసులో పరువు పోగొట్టుకున్న బీజేపీ మళ్లీ (సీబీఐ)ను అడ్డం పెట్టుకుని హైకోర్టు పేరుతో నోటీసులు ఇవ్వడం సిగ్గుచేటని మండిపడ్డారు. కోర్టు స్పష్టంగా ఆధారాలు లేవని పేర్కొన్న తర్వాత కూడా అదే కేసును తిరిగి లేవనెత్తడం రాజకీయ వేధింపులకే నిదర్శనమని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రత్యర్థులపై ఒత్తిడి తేవడానికి ఉపయోగిస్తోందని ఆయన ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగ సంస్థలను ఇలా దుర్వినియోగం చేయడం ప్రమాదకరమని వ్యాఖ్యానించారు. కవితపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినప్పటికీ ఆమె నిర్దోషిగా బయటపడటం ఖాయమని యాదగిరి ముదిరాజ్ ధీమా వ్యక్తం చేశారు. కింది కోర్టుల తీర్పులతో ఉన్నత న్యాయస్థానాలు కూడా తరచూ ఏకీభవిస్తున్న నేపథ్యంలో, కవిత విషయంలో కూడా న్యాయం జరిగే అవకాశం ఉందని చెప్పారు. తమకు న్యాయవ్యవస్థ, రాజ్యాంగంపై పూర్తి విశ్వాసం ఉందని తెలిపారు. ప్రస్తుతం దేశం అనేక కీలక సమస్యలను ఎదుర్కొంటున్న సమయంలో ప్రజల దృష్టిని మళ్లించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ కేసును మళ్లీ ముందుకు తెస్తోందని ఆయన విమర్శించారు. సరిహద్దు భద్రత, అంతర్జాతీయ పరిస్థితులు, ఆర్థిక సమస్యలు వంటి అంశాలపై దృష్టి పెట్టాల్సిన కేంద్రం రాజకీయ ప్రత్యర్థులను టార్గెట్ చేయడంలోనే మునిగిపోయిందని అన్నారు. రాజ్యాంగ సంస్థలను వ్యక్తిగత లేదా రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించుకోవద్దని సుప్రీంకోర్టు ఇప్పటికే పలుమార్లు సూచించినప్పటికీ బీజేపీ అగ్రనేతలకు బుద్ధి రావడం లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కొందరు నేతలు బీజేపీతో కుమ్మక్కై కవితను వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి వేధింపులు కొనసాగితే దీనికి సంబంధం ఉన్న వారి బండారం బహిర్గతం చేస్తామని యాదగిరి ముదిరాజ్ హెచ్చరించారు. దేశాన్ని సర్వనాశనం చేస్తున్న బీజేపీ కుట్రలు, కుతంత్రాలను ప్రజల ముందుంచే క్రమంలో అన్ని రాజకీయ పార్టీలు కలిసికట్టుగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి:** చౌడేపల్లి మండలం ఎంఆర్సి ఆఫీస్ భవనం నందున అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని స్థానిక ఎం ఆర్ సి ప్రాంగణంలో చౌడేపల్లి మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సంఘాల సహకారంతో మహిళా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడమైనది. మండల విద్యాశాఖ అధికారులు శ్రీ కేశవరెడ్డి గారు మాట్లాడుతూ మహిళా విద్యాభివృద్ధి కోసం కృషిచేసి భారతదేశంలోని మొట్టమొదటి మహిపాధ్యాయురాలు అయిన శ్రీమతి సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకుని పనిచేయాలని మహిళా ఉపాధ్యాయులకు తెలియచేసారు. ఎంఈఓ 2 శ్రీమతి తిరుమలమ్మ గారు మాట్లాడుతూ మహిళల పైన జరుగుతున్న దాడులను అణచివేయుటకు చట్టాలు ఇంకా కట్టిన తరం చేయాలని సమాజంలో ఎదురయ్యే సమస్యలను ప్రతిఘటించే స్థాయికి మహిళలు ఎదగాలని చెప్పారు. ఉపాధ్యాయ సంఘం నాయకులు లింగమూర్తి, శ్రీనివాసులు మరియు వసంతమ్మ, సూర్య ప్రకాష్, వినోద్ కుమార్, గిరి మాట్లాడుతూ నేటి మహిళలు భూమి నుండి ఆకాశం వరకు అన్ని రంగాలలోనూ ముందున్నప్పటికి ఇంకా పూర్తిస్థాయిలో మహిళా సాధికారత సాధించాలని అందుకు అందరూ కృషి చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి తిరుమలమ్మ, సీనియర్ మహిళా ఉపాధ్యాయిని స్వరూపారాణి గార్లను సత్కరించడమైనది. ఈ కార్యక్రమంలో ఎస్టి యు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు లింగమూర్తి, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి సహదేవ, నాయకులు బాబు రమేష్, సుధాకర్ నాయుడు, మురళీమోహన్, నాగరత్నమ్మ, సుమిత్ర, స్రవంతి , గణేష్, కృష్ణవేణి, మురళి, జగన్నాథ రాజు, సబ్బీర్ అహమద్, అంజలి, శంకర ,రమేష్, తులసి రామ్ మరియు అధిక సంఖ్యలో మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# కరాటే ఫెడరేషన్ ఆఫ్ ఫోటో ఖాన్

**బెల్ట్ గ్రేడింగ్ అవార్డ్ ప్రతిభ కనబరిచిన వారికి సర్టిఫికెట్ల పంపిణీ....**



**నేటి సాక్షి నారాయణపేట( ఇమామ్ సాబ్ ):** నారాయణపేట జిల్లా లో ని మరికల్ రిషి స్కూల్లో శుక్రవారం విద్యార్థులు మరియు ధన్వాడ భారతి విద్యా నికేతన్ విద్యార్థులు వైట్ బెల్ట్ నుండి ఎల్లో బెల్ట్ 40 మంది విద్యార్థులు సాధించారు. గత మూడు నెలల నుండి ట్రెనింగ్ చేసి వైట్ బెల్ట్ నుండి ఎల్లో బెల్ట్ మరియు బ్రౌన్ బెల్ట్ సాధించారు. మాస్టర్ తాజుద్దీన్ కెఎఫ్ఎస్. తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రెటరీ మరియు నారాయణపేట జిల్లా. కె ఎఫ్ ఎస్. డిస్టిక్ సెక్రెటరీ గౌని శ్రీనివాస్ ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడింగ్ టెస్టులు జరిగాయి ఇట్టి కార్యక్రమంలో మరికల్ గ్రామ జి . చెన్నయ్య, సూర్యచంద్ర ఫౌండేషన్ కాంగ్రెస్ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, మరికల్ ఎస్సై మహేశ్వరి గారి చేతుల మీదగా సర్టిఫికెట్స్ ఎల్లో బెల్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాస్టర్ తాజుద్దీన్, గౌని శ్రీనివాస్ మాస్టర్ రిషి ప్రిన్సిపల్ సోజిస్ , హరీష్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ పేరి రామకృష్ణారెడ్డి పోలమోని రామకృష్ణ మరికల్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వార్డ్ నెంబర్ అశోక్ మరియు ఇన్‌స్ట్రక్టర్స్ హరికృష్ణ రవిచంద్ర వివేక్, మాసూమ్ బాబా, అబ్దుల్లా తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. విద్యార్థులకు ఎల్లో బెల్ట్ బ్రౌన్ బెల్ట్ సర్టిఫికెట్స్ అందజేశారు.

# ఎచ్ పి గ్యాస్ సరఫరా విధానం సక్రమంగా జరగాలి.

**జిల్లా కలెక్టర్ దీపక్ తివారి.**



**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ పట్టణంలోని హెచ్‌పీ గ్యాస్ సెంటర్‌ను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్యాస్ సిలిండర్ల నిల్వలు, పంపిణీ విధానం, బుకింగ్ ప్రక్రియ వినియోగదారులకు సకాలంలో గ్యాస్ సరఫరా జరుగుతున్నదా అనే అంశాలను కలెక్టర్ పరిశీలించారు. గ్యాస్ బుకింగ్ నుండి డెలివరీ వరకు నిర్వహిస్తున్న రికార్డులను తనిఖీ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్యాస్ సెంటర్‌లో భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా, అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన ఏర్పాట్లు ఉన్నాయా అనే అంశాలను కూడా పరిశీలించారు. వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్యాస్ సిలిండర్ల సరఫరా చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ పారదర్శకంగా సేవలు అందించాలని, ఎలాంటి అక్రమాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ హెచ్చరించారు. ఈ పరిశీలనలో డి ఎం సి ఎస్ మురళి కృష్ణ, డి ఎస్ ఓ సుదర్శన్, సంబంధిత శాఖ అధికారులు గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 BNSS అమలు

**జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా,**



**నేటి సాక్షి వికారాబాద్ :** జిల్లాలో మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించబడనున్న పదో తరగతి (రూజ) పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరఫున కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, తెలిపారు. పరీక్షలు జరిగే రోజుల్లో ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు జిల్లాలోని మొత్తం 69 పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 163 దీఛీూా (పాత సెక్షన్ 144 సిఆర్‌పిసి ) అమలులో ఉంటుందని ఎస్పీ వెల్లడించారు. ఈ ఉత్తర్వుల ప్రకారం పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో ఐదుగురికి మించి గుంపులుగా చేరడం నిషేధం. అలాగే పరీక్షా కేంద్రాల సమీపంలో ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు లేదా మైకులు, డిజేలతో ఊరేగింపులు నిర్వహించరాదని స్పష్టం చేశారు. పరీక్షల సమయంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు కేంద్రాల సమీపంలోని ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ షాపులు స్టేషనరీ దుకాణాలను తప్పనిసరిగా మూసివేయాలని సంబంధిత యజమానులకు సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీస్ అధికారులు సిబ్బందితో ప్రత్యేక బందోబస్త్ ఏర్పాటు చేయబడుతుందని, కేంద్రాల వద్ద అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచుతామని ఎస్పీ తెలిపారు. పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, బ్లూటూత్ పరికరాలు, నిషేధిత వస్తువులు తీసుకురావడానికి అనుమతి ఉండదని స్పష్టం చేశారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరీక్షలు రాసే విద్యార్థులందరూ ప్రశాంతంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి విజయవంతంగా ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షిస్తూ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, విద్యార్థులకు "ఆల్ ది బెస్ట్" తెలిపారు.

# విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**నేటి సాక్షి ,మంచిర్యాల జిల్లా :** విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ లో, నస్పూర్ మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను ఆకస్మికంగా సందర్శించి భోజనశాల, వంటశాల, అత్యవసర సామాగ్రి నిల్వలు, విద్యార్థుల హాజరు పట్టిక, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అనేక చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులు, విద్యుత్, త్రాగునీరు, విద్యార్థిని విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందిస్తుందని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య ఈ సంవత్సరం 3 శాతం పెంపొందిందని, మరింత పెంపొందించేలా ఉపాధ్యాయులకు కృషి చేయాలని తెలిపారు. ఉపాధ్యాయులు విధుల పట్ల సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలు తీరును మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్ తో కలిసి పరిశీలించారు. కార్యక్రమం అమలుపై గ్రామపంచాయతీ సర్పంచ్ లు, మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీ మేయర్, చైర్ పర్సన్ లు, డిప్యూటీ మేయర్, వైస్ చైర్ పర్సన్ లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లకు శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. జూన్ 12వ తేదీ వరకు 99 రోజుల పాటు గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిలలో కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుధ్యం, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్ తదితర అంశాలపై కార్యాచరణ, సమాజ హిత అంశాలపై ప్రణాళికలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. సామాజిక సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, కార్యక్రమంలో భాగంగా 2, 3 వార్డులలో 3, 4 రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రజా ప్రతినిధులు కార్యక్రమాలలో పాల్గొని ప్రజలను భాగస్వామ్యులను చేయాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణలో భాగంగా ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ నిరంతరాయంగా కొనసాగించాలని తెలిపారు. అనంతరం మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని సందర్శించి జిల్లాలో జాతీయ రహదారి విస్తరణ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన భూసేకరణకు సంబంధించి అందిన దరఖాస్తుల పరిష్కారం వివరాలను పరిశీలించారు. అభివృద్ధిలో భాగంగా భారత జాతీయ రహదారుల సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన 63, 163జి రహదారుల ఏర్పాటులో భాగంగా జిల్లాలోని దేవులవాడ, మందమర్రి, తిమ్మాపూర్, కోటపల్లి ప్రాంతాలకు సంబంధించిన దరఖాస్తుల పరిష్కార చర్యలను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.

# జైన్ ఇరిగేషన్‌ను సందర్శించిన కస్తూర్బా పాఠశాల విద్యార్థులు





**నేటి సాక్షి జూపాడుబంగ్లా:** నంద్యాల జిల్లా జూపాడు బంగ్లా మండలంలోని తంగడంచ గ్రామంలోని జైన్ ఇరిగేషన్ పరిశ్రమను శుక్రవారం రోజున పాములపాడు ప్రభుత్వ కస్తూర్బా గాంధీ పాఠశాల స్కూల్ విద్యార్థులు సందర్శించారు. ప్రభుత్వం ఈ సంవత్సరం 6 నుంచి 9 తరగతుల విద్యార్థులకు పాలిటెక్నిక్ లాంటి నూతనంగా సాంకేతిక విద్య కోర్సులను ప్రీ వొకేషనల్ ఎడ్యుకేషన్ ద్వారా ప్రవేశ పెట్టట్టింది. దీనికి అణుగుణంగా పాఠ్యంశాలలో ప్రధానంగా మొదటి అధ్యాయంలోనే వ్యవసాయ, అనుబంధ విషయాలపై ప్రత్యేక పాఠ్యాంశాన్ని చేర్చింది. ఈ మేరకు వ్యవసాయంపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు పాములపాడు కస్తూర్బా గాంధీ పాఠశాల స్కూల్ వొకేషనల్ ఎడ్యుకేషన్ ట్రైనర్స్ ఆధ్వర్యంలో జైన్ పరిశ్రమలోని వ్యవసాయ అనుబంధ క్రింద బిందు, తుంపర్ల సేద్యంపై అవగాహ న కార్యక్రమానికి సుమారు 72మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జైన్ పరిశ్రమ ఇంచార్జి మహేష్, లైజనింగ్ ఆఫీసర్ మౌలాలి, జైన వ్యవసాయ నిపణులు శ్రావణ్ కుమార్, షాపిర్ భాష, చైతన్య, రఫీ రాఘవేంద్ర విల్సన్, రాజు మరియు కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ యం. రాజ్యలక్ష్మి. మరియు పాఠశాల ఉపాధ్యాయులు మనీషా, జి.శ్యామల, శశికళ పి.ప్రవీణ, మేషత్, వై.అనురాధ, పీవీ.రవణమ్మ, విద్యార్థినులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బందులు లేకుండా గ్యాస్ సిలిండర్ల నిల్వలు


### రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



**నేటి సాక్షి ,మంచిర్యాల జిల్లా:** ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్రంలో ఎల్ పి జి సిలిండర్ల నిల్వలు అందుబాటులో ఉన్నాయని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్ ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాలు, వ్యవసాయ, నీటిపారుదల, సంబంధిత శాఖల అధికారులతో ఎల్ పి జి సిలిండర్ల నిల్వలు, సాగునీటి ప్రాజెక్టులలో నీటి నిల్వలు, రబీ పంటల సాగు, ధాన్యం కొనుగోలు కార్యచరణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో గ్యాస్ సిలిండర్ల కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అధికారులు ఆయిల్ కంపెనీలలో ప్రతిరోజు సమీక్షించాలని తెలిపారు. జిల్లాస్థాయిలో ఎల్ పి.జి డీలర్లతో సమావేశం నిర్వహించి జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీఏర్పాటు చేసి ప్రతిరోజు సమీక్షించాలని తెలిపారు. రాష్ట్రంలోని ప్రాజెక్టులలో సాగునీటికి, త్రాగునీటికి సరిపడా నీటి నిల్వలు ఉన్నాయని, సక్రమంగా వినియోగించుకునేలా కార్యచరణ రూపొందించాలని తెలిపారు. రబీ పంటల సాగులో భాగంగా వరి, మొక్కజొన్న, కూరగాయల పంటలు సాగు చేస్తున్నారని, ఈ క్రమంలో రైతులకు ఇబ్బందులు లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని తెలిపారు. రాష్ట్రంలో పంట మార్పిడి విధానంలో భాగంగా వాణిజ్య, ప్రత్యామ్నాయ పంటల సాగు, ఆయిల్ ఫామ్ సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని, ఆ దిశగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులకు పంటల సాగుకు అవసరమైన మెలకువలను అందించి పంట దిగుబడి పెంపొందించేలా సమన్వయంతో కృషిచేయాలని తెలిపారు. మాట్లాడుతూ ఎల్ పి జి సిలిండర్లపై మీడియాలో వచ్చే ప్రతికూల వార్తలపై జిల్లాల కలెక్టర్లు వెంటనే స్పందించాలని తెలిపారు. రబీ సీజన్ ధాన్యం కొనుగోలుపై ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, అవసరమైన గోనె సంచుల నిల్వలు, గోదాముల వివరాలు సమర్పించాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో శాఖల వారీగా చేపట్టే కార్యక్రమాలపై ప్రతిరోజు సమీక్షించాలని తెలిపారు. జిల్లాలో గ్యాస్ సిలిండర్ల నిల్వలు అవసరానికి సరిపడా అందుబాటులో ఉన్నాయని, సిలిండర్ల డీలర్లతో సమావేశం నిర్వహించి బుకింగ్, నిల్వలపై సమీక్షిస్తున్నామని, కృత్రిమ కొరత సృష్టించే వారిపై చర్యలు తీసుకుంటామని, జిల్లాస్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించి తగుచర్యలు తీసుకుంటామని తెలిపారు. రబీ సీజన్‌లో వరి, మొక్కజొన్న, కూరగాయల పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ప్రాజెక్టులలో సాగునీటికి, త్రాగునీటికి సరిపడా నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రబీ పంటల ధాన్యం కొనుగోలు కొరకు ముందస్తు ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నామని తెలి. ఈ కార్యక్రమంలో డీసిపి ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల ఎసిపి ప్రకాష్, నీటిపారుదల శాఖ ఈఈ విష్ణు ప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారి సురేఖ, పౌరసరఫలాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సన్న బియ్యం లబ్ధిదారులకు సక్రమంగా చేరేలా చూడాలి.

### జిల్లా కలెక్టర్ దీపక్ తివారి.





**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ పట్టణం లో గల చౌక ధరల పంపిణీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ షాప్‌లో బియ్యం, చక్కెర, తదితర అవసరమైన సరుకుల నిల్వలను పరిశీలించారు. అలాగే సరుకులు లబ్ధిదారులకు సమయానికి అందుతున్నాయా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. వేఇంగ్ మిషన్ లో కొలతలు పరిశీలించారు. ఇప్పటి వరకు ఎంత స్టాక్ వచ్చింది, ఎంత వరకు పంపిణి జరిగింది, ఇంకా ఎంత మిగిలి ఉంది అని పూర్తి వివరాలు డీలర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను కచ్చితంగా పాటించాలని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరుకులు పంపిణీ చేయాలని ఆదేశించారు. సరుకుల బరువు, విషయంలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని సూచించారు.

ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందరికీ చేరేలా అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మినారాయణ, డి.ఎం.సి.ఎస్ మురళి కృష్ణ, డి.ఎస్.ఓ. సుదర్శన్, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాకతి పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి భూమి పూజ



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** చౌడేపల్లి మండలంలోని పంచాయతీ కేంద్రం కాకతి ప్రాథమికోన్నత పాఠశాలకు సంబంధించిన ప్రహరీ గోడ నిర్మాణానికి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి, భూమి పూజ చేశారు గ్రామంలోని పాఠశాల చుట్టూ ప్రభుత్వం నుంచి రూ 15 లక్షలు మంజూర అయింది, గతంలో పాఠశాల ఆవరణమునందు క్షుద్ర పూజలు చేస్తున్నారని ఆరోపణల మధ్య అప్పట్లో గువ్వల రమేష్ రెడ్డి ప్రహరీ గోడ నిర్మాణానికి హామీ ఇచ్చారు ,దీంతో పుంగనూరు నియోజకవర్గ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి అదేవిధంగా జిల్లా కలెక్టర్ ను ఆయన సంప్రదించి, ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు తెచ్చారు, మాట నిలుపుకున్న గువ్వల రమేష్ రెడ్డికి ,నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి జిల్లా కలెక్టర్లకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు ,ప్రజలకు అవసరమయ్యే ఎలాంటి పనులనైనా చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలుగుదేశం సందర్భంగా ఆయన వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు

# రేషన్ షాప్ ఏర్పాటు చేయాలి



**నేటిసాక్షి, నల్లబెల్లి :** రేషన్ దుకాణం లేక వృద్ధులు, మహిళలు ఇబ్బంది పడుతున్న సంఘటన మండలంలోని అరవై పల్లి గ్రామంలో చోటు చేసుకుంది. దింతో అర్వయ్యపల్లి గ్రామంలో రేషన్ షాప్ (చౌకదారుల దుకాణం) ఏర్పాటు చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. కొత్తగా గ్రామపంచాయతీగా ఏర్పడినా ఇప్పటికీ రేషన్ దుకాణం ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో రామతీర్థం గ్రామంలోని రేషన్ షాప్‌పై ఆధారపడి సరుకులు తీసుకునే గ్రామస్థులు ప్రస్తుతం కూడా అక్కడికే వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు దూరప్రాంతానికి వెళ్లడం చాలా కష్టమవుతోందని స్థానికులు తెలిపారు. అర్వయ్యపల్లి గ్రామంలోనే రేషన్ షాప్ ఏర్పాటు చేస్తే ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని గ్రామస్థులు పేర్కొన్నారు. ఈ సమస్యపై అధికారులు తక్షణమే స్పందించి గ్రామంలో రేషన్ షాప్ ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని వారు కోరుతున్నారు.

# పరిశుద్యం చర్యలు చేపట్టాలి



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** చౌడేపల్లి మండలం దుర్గ సముద్రం గ్రామపంచాయతీ లో SWPC షెడ్ను తనిఖీ చేసి గ్రీన్ అంబాసిడర్లకు నిర్వహణ చేసే విధంగా తగు సూచనలు ఇవ్వడం జరిగినది. ప్రతిరోజు గ్రీన్ అంబాసిడర్లు ప్రతి ఇంటి నుండి తడి చెత్త పొడి చెత్త తీసుకొని వచ్చి షెడ్ నందు వర్మీ కంపోస్టు ఎరువును తయారు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తగు సూచనలు ఇవ్వడం జరిగినది . దుర్గ సముద్రంలో ఉన్న ఉర్దూ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో సమావేశమై ప్రతి ఒక్కరి ఇంటి నుండి తడి చెత్త పొడి చెత్తను గ్రీన్ అంబాసిడర్లులకు అందజేయవలెను.గ్రీన్ అంబాసిడర్లు ప్రతి ఇంటి నుండి తీసుకొని రావలెనని వారికి సూచనలు ఇవ్వడం జరిగినది అలాగే వారి తల్లిదండ్రులను ఐవిఆర్ఎస్ కాల్స్ వచ్చినప్పుడు ఒకటి నొక్కండి అని వారికి తెలియజేయడమైనది.తర్వాత సచివాలయాన్ని సందర్శించి సచివాలయం సిబ్బందిని తగు సూచనలు ఇచ్చి సచివాలయంలో ప్రతి పనిని సక్రమంగా నిర్వహించి అన్ని రికార్డు సక్రమముగా ఉంచుకోవాలని తగు సూచనలు ఇవ్వడం జరిగినది .DyMPDO SAGafoor పంచాయతీ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది మరియు సర్పంచు గ్రీన్ అంబాసిడర్లు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# బీఎస్పీ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జి గాకత్తుల కాన్షీరామ్



**నేటిసాక్షి, నల్లగొండ :** బహుజన్ సమాజ్ పార్టీ ఉమ్మడి నల్లగొండ జిల్లాల పర్యవేక్షకులు శ్రీరామ్ కృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంచాల శ్రీకాంత్ సూచలనల మేరకు, బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రం శేఖర్ నూతనంగా పార్లమెంట్ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జి గా కత్తుల కాన్షీరామ్ ను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కత్తుల కాన్షీరామ్ మాట్లాడుతూ, తన మీద నమ్మకంతో అందించిన ఈ బాధ్యతతో బిఎస్పీ పార్టీ బలోపేతం చేసేందుకు, ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని అన్నారు.

# రైతులకు ఎరువులు సమయానికి అందించాలి.

## జిల్లా కలెక్టర్ దీపక్ తివారి.

**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ సమీపంలో ఉన్న ఎరువుల దుకాణాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎం,ఎస్ గుల్షన్ బ్రదర్స్, ఎం,ఎస్ శ్రీ లక్ష్మీ నారాయణ ఏజెన్సీస్ ఎరువుల దుకాణాలను సందర్శించి అక్కడ ఎరువుల విక్రయ విధానం, నిల్వలు రికార్డులను పరిశీలించారు. దుకాణాల్లో ఉన్న యూరియా, డి.ఏ.పీ, పొటాష్ తదితర ఎరువుల నిల్వలను పరిశీలించారు. రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయిస్తున్నారా, సరైన బిల్లులు ఇస్తున్నారా అనే విషయాలను తనిఖీ చేశారు. దుకాణదారులు స్టాక్ రిజిస్టర్, విక్రయాల రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎరువులను సరఫరా చేయాలని, అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు అవసరమైన ఎరువులు సరిపడా నిల్వ ఉంచాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. .ఈ తనిఖీలో భాగంగా ఎరువుల విక్రయం ఈ-పాస్ (e□POS) యంత్రం ద్వారా జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్, ఎరువుల బుకింగ్ యాప్‌లో నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించి సంబంధిత రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు.



దుకాణాల్లో ఉన్న ఎరువుల వాస్తవ నిల్వలను (గ్రౌండ్ బ్యాలెన్స్) కూడా పరిశీలించి రికార్డులతో సరిపోల్చి తనిఖీ చేశారు. అదేవిధంగా పురుగుమందుల విక్రయానికి సంబంధించిన లైసెన్సులు ప్రిన్సిపల్ సర్టిఫికేట్లను కూడా పరిశీలించారు. రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే ఎరువులు పురుగుమందులు విక్రయించాలని, ప్రతి విక్రయాన్ని తప్పనిసరిగా ఈ-పాస్ యంత్రంలో నమోదు చేయాలని దుకాణదారులకు సూచించారు.

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరఫరా వ్యవస్థను సక్రమంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్ల వ్యవసాయ అధికారి రాజా రత్నం, రెగ్యులర్ ఎ డి ఎ సందీప్ కుమార్, ఎంఎ ఓ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# "నేను..నా మిర్యాలగూడ అనే నినాదం"..అందరి అభిమతం కావాలి



- "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" లో సమస్యలు గుర్తించి, పరిష్కరించాలి : ఎమ్మెల్యే బిఎల్ఆర్
- అందరం కలిసి ఈ 99రోజుల కార్యక్రమాలను విజయవంతం చేద్దాం

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని నందిపాడు టిఎన్ఆర్ గార్డెన్ లో శుక్రవారం నియోజకవర్గ స్థాయి ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక అమలుపై సన్నాహక సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా జిల్లా కలెక్టర్ చంద్ర శేఖర్, స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా నిర్వహించే పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి దూరదృష్టితో, పల్లెలను, పట్టణాలను మండలాలను, అభివృద్ధి పరంగా ఉన్నతంగా ఉంచాలనే సంకల్పంతో నూతనంగా శ్రీకారం చుట్టిన ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉన్నదని అన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో, మండలాల్లో, మున్సిపాలిటీల్లో, నెలకొన్న సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు. అంతేగాక మూడు నెలల పాటు ప్రజా ప్రతినిధులను, అధికారులను ప్రజలకు దగ్గర చేసి, అభివృద్ధి, సంక్షేమ పథకాలలో భాగస్వామ్యం చేసే ఈ కార్యక్రమం చాలా ఉన్నతమైందని అన్నారు. కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ప్రజా సేవ చేసే అవకాశం ఉన్న కార్యక్రమం ఇది అని, ప్రభుత్వం నిర్దేశించిన విధంగా 99 రోజులపాటు చేపట్టాల్సిన ప్రజాహిత కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించేందుకు అందరం కట్టుబడి ఉండాలన్నారు, సమస్యలు ఎక్కడ ఉన్నా వాటిని గుర్తించి, పరిష్కారానికి అయ్యే ఖర్చును అంచనావేసి ప్రభుత్వానికి నివేదికలు సమర్పించాల్సి ఉందన్నారు. తద్వారా ప్రభుత్వ నిధులతో సమస్యలను సమూలంగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాల్సి ఉందని, ఎన్నుకున్న ప్రజలకు జవాబుదారీగా ప్రజాప్రతినిధులు ఉండాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అందరం కలిసి విజయవంతం చేద్దాం అన్నారు. రాజకీయాలు, పార్టీలు ఎన్నికల వరకే, అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు విషయంలో అందరూ సమానమే అని, మిర్యాలగూడ అభివృద్ధి విషయంలో ఏ పార్టీ వాళ్ళైనా... ఎవరైనా సరే నేరుగా సంప్రదించవచ్చని, ఎవరు ఏమనుకున్నా, ఎన్ని అనుకున్నా, మిర్యాలగూడ అభివృద్ధి మనందరి లక్ష్యం కావాలన్నారు. ముఖ్యంగా వేసవికాలం వచ్చినందున ఎక్కడ కూడా తాగునీటి సమస్య ఏర్పడకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిన కర్తవ్యం మనందరిపై ఉన్నదని, నీటి ఎద్దడి ఏర్పడిన ప్రాంతాలను ముందస్తుగానే గుర్తించి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని, వోల్టేజ్ సమస్యలు లేకుండా చూడాలని, మున్సిపాలిటీ కార్మికులు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు దోమల నివారణకు మెరుగైన పారిశుధ్యం కోసం ప్రత్యేకంగా కృషి చేయాలని, కనీస సౌకర్యాలైన రోడ్లు, విద్యుత్, పారిశుద్ధ్య, డ్రైనేజ్ వంటి అంశాలకు ముందుగా ప్రాధాన్యతనిచ్చి ఒక్కొక్కటిగా అభివృద్ధి చేసుకోవాలని, అంతేగాక కోతులు కుక్కల బెడద నుంచి ప్రజలను రక్షించేందుకు అవంతీపురం గ్రామం వద్ద ఏర్పాటు చేసిన ఏబీసీ సెంటర్ నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేసి, అందుబాటులోకి తీసుకురావాలి అని ఆదేశించారు నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి విద్యా, వైద్యం అందించేందుకు అందరం సమిష్టిగా కృషి చేద్దాం."నేను..నా మిర్యాలగూడ "అనే నినాదం.. అందరి అభిమతం కావాలని ఆకాంక్షిస్తున్నాను. 99 రోజులపాటు జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలందరూ సహకరించాలి అని అన్నారు. ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, ప్రభుత్వం సూచించిన విధంగా ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని సూచించారు. మిర్యాలగూడ అభివృద్ధికి, ప్రాంత ప్రజల సంక్షేమానికి సహకరించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ సర్పంచ్ లు, కౌన్సిలర్స్, ఉపసర్పంచ్‌లు, వార్డ్ మెంబర్స్, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# పోలీస్ స్టేషన్లో సిఐ ఎస్ఐ కానిస్టేబుల్‌కు శిక్షణ కార్యక్రమం

## జిల్లా ఎస్పీ స్నేహమెహ్రా ఆదేశాల మేరకు.

**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఆదేశాల మేరకు డీటీసీ డీస్పీ శ్రీనివాసులు వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం (డీపీవో) కాన్ఫరెన్స్ హాల్‌లో సీడీర్ ఐపీడీర్ అనాలిసిస్‌పై ఒకరోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న జజుబీూ పోలీస్ కానిస్టేబుళ్లు, సీఐ రైటర్లు, ాణూూ రైటర్లు కు ఆధునిక దర్యాప్తు విధానాలపై అవగాహన పెంపొందించేందుకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. శిక్షణలో భాగంగా సీడీర్ (కాల్ డీటెయిల్ రికార్డు) ఐపీడీర్ (ఇంటర్నెట్ ప్రోటోకాల్ డీటెయిల్ రికార్డు ) విశ్లేషణ విధానాలు, నేర విచారణలో వీటి ప్రాధాన్యత, అనుమానితుల కాల్ డేటా విశ్లేషణ, ఇంటర్నెట్ వినియోగం ఆధారంగా నేరస్తులను గుర్తించే పద్ధతులు వంటి అంశాలపై సమగ్రంగా వివరించారు. అలాగే ఆధునిక సాంకేతికతను ఉపయోగించి కేసుల దర్యాప్తును వేగవంతంగా, ఖచ్చితంగా ఎలా నిర్వహించాలి అనే విషయాలపై కూడా సిబ్బందికి ప్రాక్టికల్ కేస్ స్టడీస్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, మాట్లాడుతూ, నేటి కాలంలో నేరాలు ఎక్కువగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆధారంగా చేసుకుని జరుగుతున్నందున పోలీస్ సిబ్బంది కూడా అదే స్థాయిలో సాంకేతిక పరిజ్ఞానంపై నైపుణ్యం సాధించాల్సిన అవసరం ఉందన్నారు. సీడీర్ ఐపీడీర్ విశ్లేషణ వంటి పద్ధతులు నేరస్తులను త్వరగా గుర్తించడానికి కేసులను త్వరితగతిన ఛేదించడానికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకుని దర్యాప్తు నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని, ఈ విధమైన శిక్షణ కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్‌బి డిఎస్‌పి జానయ్య, సిసిఎస్ ఇన్స్పెక్టర్ బల్వంత్ రాయ్, మోమిన్ పేట్ ఇన్స్పెక్టర్ వెంకట్ , ఐటిసిటి ఎస్ఐ మీనాక్షి , నవాబ్ పేట్ ఎస్ఐ పుడ్లిక్ లు,ఐటిసిటి సిబ్బంది, సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.




# ప్రజ్ఞాపూర్‌లో ఘనంగా ఇఫ్తార్ విందు

**నేటి సాక్షి గజ్వేల్ :** మత సామరస్యానికి ప్రతీకగా పవిత్ర రంజాన్ మాసాన్ని ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలతో కొనసాగిస్తున్నారని, ప్రపంచంలో శాంతి నెలకొల్పాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నామని ప్రజ్ఞాపూర్ మజీద్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ రఫీ తెలిపారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ మహమ్మదీయ మసీదులో ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రఫీ మాట్లాడుతూ ప్రపంచ మానవాళి అంతా ఒక్కటేనని, సోదర భావంతో జీవించాలని కోరారు. చిన్న దేశాలపై ఆధిపత్యం కోసం దాడులు చేయడం సమంజసం కాదని అభిప్రాయపడ్డారు.

పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాస దీక్షలతో పాటు పవిత్ర ఖురాన్ పఠిస్తూ దైవ చింతనలో ఉంటారని ఆయన పేర్కొన్నారు. మసీదుల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు తగిన నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ ఉపాధ్యక్షులు బాబుమియా, ఆజామ్, బాబా, ఉస్మాన్, ఖాజా మైనుద్దీన్, జలాలుద్దీన్, మహమ్మద్ యూసుఫ్, అఫ్రోజ్, నయీమ్ ఖాన్, హుస్సేన్, సుభాన్, షరీఫ్, యూనుస్, మజార్ తదితరులతో పాటు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసిన సుభాన్ కుటుంబ సభ్యులకు ప్రజ్ఞాపూర్ ముస్లిం సోదరులు కృతజ్ఞతలు తెలిపారు.



# ముగిసిన వార్డు సభ్యుల శిక్షణ

## గుల్లకోట రైతు వేదికలో శిక్షణ -సర్టిఫికెట్లు అందజేత

## గ్రామాభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకం: ఎంపీడీవో దొండ కృపాకర్



**నేటి సాక్షి, ఎండపల్లి:** గ్రామ పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో వార్డు సభ్యుల పాత్ర కీలకమని ఎంపీడీవో దొండ కృపాకర్ పేర్కొన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ముందుండాలని, గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆయన సూచించారు. మండలంలోని వార్డు సభ్యుల కోసం గత మార్చి 4న గుల్లకోట రైతు వేదికలో ప్రారంభమైన శిక్షణ కార్యక్రమంలో మొత్తం 146 మంది వార్డు సభ్యులకు రెండు విడతలుగా శిక్షణ అందించారు. ఒక్కో బ్యాచ్‌కు ఐదు రోజుల చొప్పున శిక్షణ నిర్వహించి, శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న వార్డు సభ్యులకు శుక్రవారం నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో దొండ కృపాకర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా వార్డు సభ్యులు కృషి చేయాలని అన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య, తాగునీటి సరఫరా, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజలతో సమన్వయం పెంపొందిస్తూ గ్రామాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. శిక్షణ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస రావు (గుల్లకోట), రమేష్ (పాతగూడూరు), సంజయ్(గోవింద్ పల్లి), మహేష్ (వెంగమట్ల) శిక్షకులుగా పాల్గొని పంచాయతీ పరిపాలన, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గ్రామ సభల నిర్వహణ, పారదర్శక పాలన వంటి అంశాలపై వార్డు సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారులు, వార్డు సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కలం రత్న జాతీయ ఉత్తమ జర్నలిస్టు శ్రీనివాస్ గౌడ్

## ఈనెల 26న హైదరాబాద్ రవీంద్రభారతిలో అవార్డు అందజేత.



**నేటి సాక్షి, గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండలంలోని గునుకుల కొండాపూర్ గ్రామానికి చెందిన దిశ దినపత్రిక మండల రిపోర్టర్ గుడాల శ్రీనివాస్ గౌడ్ జర్నలిజంలో చేస్తున్న విశేష కృషికి గాను ఈ ఏడాది కలం రత్న జాతీయ ఉత్తమ జర్నలిస్టు అవార్డుకు ఎంపికైనట్లు వైద్యుల గ్లోబల్ ఫౌండేషన్ వసుంధర విజ్ఞాన వికాస మండలి వ్యవస్థాపకులు వైద్యుల మధు కర్ ఒక ప్రకటనలో తెలిపారు .ఈనెల 26వ తేదీన హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమంలో పురస్కారం అందజేస్తామని సంస్థ సభ్యులు సుమలత ,కొత్త రాజేష్ తదితరులు తెలిపారు .వసుంధర విజ్ఞాన వికాస మండలి 33 వ. వార్షికోత్సవం సందర్భంగా వైద్యుల గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ రంగాలకు చెందిన ప్రతిభావంతులకు పురస్కారాలను అందజేస్తున్నట్లు వారు తెలిపారు. కలం రత్న అవార్డు అందుకోబోతున్న దిశ రిపోర్టర్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డబ్ల్యూ జే ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడాల శ్రీనివాస్ గౌడ్ కు మండల ప్రెస్ క్లబ్ సభ్యులు అభినందనలు తెలిపారు.

# యువతి అదృశ్యం కేసు నమోదు

## కన్నీరు మున్నీర వుతున్న తల్లిదండ్రులు.



**నేటి సాక్షి, కొడిమ్యాల :** కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామానికి చెందిన కనికరపు శ్రీనివాస్. తండ్రి. రాజనర్సు,50సం,మేదరి కులస్తుడు, కొడిమ్యాల పోలీస్ స్టేషన్ నందు చేసిన దరఖాస్తు.తన కూతురు కనికరపు పావని.తండ్రి.శ్రీనివాస్,23సం, అనునామే నిన్న. 12.03.2026 గురువారం. రాత్రి సమయంలో ఎవరికి చెప్పకుండా ఇంట్లో నుండి బయటకి వెళ్ళి. ఇంటికి తిరిగి రాలేదు అని, చుట్టుపక్కల ఇళ్లలో బంధువుల ఇళ్లలో వెతికిన గానీ తన ఆచూకి లభించలేదని ఫిర్యాదురారుడు తెలిపాడు. పావని ఇంటి నుండి వెళ్లేటప్పుడు ఎరుపు రంగు పంజాబీ డ్రెస్ ధరించినది. తన ఎత్తు 5’ 7 చామనఛాయ రంగులో ఉన్నది.ఆచూకీ తెలిసిన వారు ఈ క్రింది మొబైల్ నెంబర్ కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరు. కొడిమ్యాల ఎస్సై సందీప్ 8712656831.

# సీసీ కెమెరాల కోసం లక్ష విరాళం.



**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డ్ కౌన్సిలర్ గా ఎన్నికైన లంక లక్ష్మీకాంత్ రెడ్డి నేర నివారణ కు తన వంతు బాధ్యత గా వికారాబాద్ పట్టణంలో కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు నిమిత్తం ఒక లక్ష రూపాయలు వికారాబాద్ సి ఐ కి ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ముందుకు రావాలనీ తెలిపారు.

# రోగ నిర్ధారణలో ల్యాబ్ టెక్నీషియన్ల పాత్ర కీలకం



**నేటి సాక్షి గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని జిల్లా ఆసుపత్రిలో అంతర్జాతీయ ల్యాబ్ టెక్నీషియన్స్ డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ల్యాబ్ టెక్నీషియన్ మహేందర్ ఆధ్వర్యంలో ఆసుపత్రి సిబ్బంది కలిసి కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డొడ్డి రమేష్ మాట్లాడుతూ రోగ నిర్ధారణలో ల్యాబ్ టెక్నీషియన్ల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. రోగులకు వేగవంతమైన, ఖచ్చితమైన వైద్య సేవలు అందించడంలో ల్యాబ్ టెక్నీషియన్లు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. వైద్యులకు, రోగులకు మధ్య వారధిలా పనిచేస్తూ నాణ్యమైన పరీక్షలు నిర్వహించడం తమ బాధ్యత అని తెలిపారు. ఈ వేడుకల్లో జిల్లా ఆసుపత్రికి చెందిన పలువురు ల్యాబ్ టెక్నీషియన్లు, వైద్య సిబ్బంది పాల్గొని ఉత్సాహంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.

# పేద కుటుంబాలకు న్యాయంజరగాలి



**నేటి సాక్షి మంచిర్యాల్,( శ్రీధర్ దమ్మ ):** బెల్లంపల్లి పట్టణంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అనర్హులకు కేటాయించకుండా నిజమైన అర్హులైన పేదలకు ఇవ్వాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం పేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే కేటాయించాలని కోరారు. కొన్ని చోట్ల అనర్హులకు ఇళ్లు కేటాయించబడుతున్నాయనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో పూర్తి స్థాయి పరిశీలన చేసి పారదర్శకంగా కేటాయింపులు చేయాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన పేద కుటుంబాలకు న్యాయం జరిగేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వారు సబ్ కలెక్టర్‌ను కోరారు.

# పదవ తరగతి వార్షిక పరీక్షలు

## పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు 1టౌన్ సీఐ కె శ్రీనివాసరావు

### పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులందరికీ పోలీసు వారి శుభాకాంక్షలు.



**నేటి సాక్షి , మంచిర్యాల్,( శ్రీధర్ దమ్మ):** విద్యార్థులందరూ కూడా ఈ 365 రోజులు ఎంతో కష్టపడి చదువుకున్న చదువును రేపటి నుంచి జరిగే ఎగ్జామ్స్ లలో ఆ మూడు గంటల్లోనే ప్రజెంట్ ప్రజెంట్ ఇవ్వాల్సి ఉంటుంది కాబట్టి విద్యార్థులు అందరూ కూడా ధైర్యంగా కాన్ఫిడెంట్గా ప్రశాంతమైన వాతావరణంలో ఎగ్జామ్స్ రాసి మంచి ఫలితాలు సాధించాలని బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ వారు కోరుచున్నారు పదవ తరగతి పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ కె శ్రీనివాసరావు గారు తెలిపారు. పట్టణ పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల రక్షణ లో భాగంగా లిసెక్షన్ 163 దీఎూ (144 సెక్షన్) అమలు చేయనున్నట్లు తెలిపారు. బెల్లంపల్లి పరిధిలోని మొత్తం 3 పరీక్ష కేంద్రాల్లో రేపటి అనగా 14 మార్చి నుండి ఏప్రిల్ 16 2026 వరకు ఉదయం 09:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని సీఐ గారు తెలిపారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదు. సభలు, సమావేశాలు, ర్యాలీ లు, ధర్నాలు నిషేధం. పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు తేది రేపటి నుండి ఏప్రిల్ 16 నుండి 2026 వరకు ప్రతిరోజూ ఉదయం 06:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు మూసివేయాలని సీఐ శ్రీనివాస రావు గారు ఆదేశించారు. ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని సీఐ శ్రీనివాస రావు హెచ్చరించారు

# చర్లపల్లిలో ఫ్రైడే-డ్రైడే కార్యక్రమం

## డ్రైనేజ్ పూడికతీత పనుల పరిశీలన



**నేటి సాక్షి, ఎండపల్లి:** మండలం పరిధిలోని చర్లపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక, 99 రోజుల కార్యచరణలో భాగంగా శుక్రవారం "ఫ్రైడే-డ్రైడే" కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ పడిదం లావణ్య-మొగిలి ఆధ్వర్యంలో గ్రామంలో చేపట్టిన డ్రైనేజీ వ్యవస్థలో ఉన్న పూడికతీత పనులను పరిశీలించి, నీరు నిల్వ అవకుండా చర్యలు తీసుకున్నారు. చెత్తకెక్కి, అడ్డుపడ్డ పూడికతీతను శుభ్రం చేయడంతో, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా నివారించ వచ్చునని తెలిపారు. దీనికి ముందుగా పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ప్రత్యేక సమావేశం నిర్వహించి గ్రామంలో ప్రధాన సమస్యగా మారిన పశువుల మందను మందోటకు తరలించేందుకు నాయకులతో కలిసి చర్చించి ఈ నెల చివరి వరకు వేలంపాట నిర్వహించి తరలిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కో-ఆప్షన్ సభ్యులు మహ్మద్ రియాజ్, పంచాయతీ కార్యదర్శి కె.తిరుపతి రెడ్డి, ఉప సర్పంచ్ అల్లం తిరుపతి, వార్డు సభ్యులు జెల్ల శ్రీనివాస్, నాయకులు జక్కుల మహేష్, పత్తిపాక శ్రీధర్, మెరుగు శ్రీనివాస్, మాదాసు శ్రీనివాస్, జంజుపెల్లి నరేష్, బుర్రి మహిపాల్, సిగిరి మహేష్, పంచాయతీ కారోబర్ ఉరగొండ శోభన్, ఆశా కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉమెన్ అచీవర్స్ పురస్కారానికి ఎంపికైన ఉపాధ్యాయురాలు



**నేటి సాక్షి-మేడిపల్లి:** జగిత్యాల జిల్లా భీమారం మండలం పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకట్రావుపేటలో గణిత ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న భోగ రజిత జిల్లాస్థాయిలో ఉమెన్ అచివర్స్‌గా ఎంపికయ్యారు. పాఠశాల నుండి జిల్లాస్థాయి ఉమెన్స్ అచివర్‌గా ఎంపిక కావడం పట్ల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి,గ్రామ సర్పంచ్ కానుగంటి శ్రీనివాస్,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ పల్లి స్వప్న, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయరాలికి అభినందనలు తెలిపారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న దండే విఠల్



**నేటి సాక్షి కొమరం భీమ్ ఆసిఫాబాద్:** కాగజ్ నగర్ పట్టణం లోని సంతోష్ ఫంక్షన్ హాల్ లో ప్రజా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి కొమురం భీమ్ జిల్లా కలెక్టర్ హరిత మరియు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసం పరస్పర ప్రేమ, సోదరభావానికి ప్రతీక అని సమాజంలో ఐక్యత, సామరస్యంతో కలిసి ముందుకు సాగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు...

- మండల వైద్యాధికారిని నాగలక్ష్మి దేవి జాతీయ ఒలింపియాడ్ సైన్స్‌లో శ్రీ వివేకానంద విద్యా విహార్ విద్యార్థుల ప్రతిభ
- జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్స్ సాధన - అభినందనల వెల్లువ





**నేటి సాక్షి పాములపాడు:** నంద్యాల జిల్లా పాములపాడు మండల కేంద్రానికి చెందిన శ్రీ వివేకానంద విద్యా విహార్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇంటర్నేషనల్ ఒలింపియాడ్ సైన్స్ పరీక్షల్లో జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్స్ సాధించారు. పాఠశాలలో 4వ మరియు 6వ తరగతులు చదువుతున్న తోయ జాక్షి, నాగేంద్రుడు, షిందు జాతీయ స్థాయిలో ఉత్తీర్ణత సాధించి గోల్డ్ మెడల్స్ పనింద్ర సరిత మధుప్రియ వైష్ణవి విజయ రాజేంద్రప్రసాద్ జాతీయ సైన్స్ ఒలంపియాడ్ ప్రశంస పత్రాలు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో మండల వైద్య అధికారిణి డాక్టర్ నాగలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని విజేత విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ ప్రధానం చేసి అభినందించారు. అలాగే అదే పాఠశాలకు చెందిన మరో ఎనిమిది మంది విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రశంసా పత్రాలు మరియు బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు కూడా కృషి, పట్టుదలతో జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు. పాఠశాల నిర్వహణ, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ అనెటెడ్ ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ నంద్యాల జిల్లా నాయకులు క్రీస్తు దాసు మాట్లాడుతూ కార్పొరేట్ స్కూళ్లలో నిర్వహించే సైన్స్ ఒలంపియాడ్ పరీక్షలు గ్రామీణ ప్రాంతమైన వివేకానంద హై స్కూల్ లో నిర్వహించడం గుణాత్మక విద్య కు నాంది పలుకుతుందన్నారు . పరీక్షలు మూడు గోల్డ్ మెడల్స్ ఎనిమిది మందికి పైగా జాతీయస్థాయిలో సైన్స్ ఇంగ్లీష్ మ్యాథమెటిక్స్ లలో వరుసగా అత్యున్నత ప్రతిభ సాధించారన్నారు. కరస్పాండెంట్ ఆర్ఎస్ఆర్ గోపాల్ మాట్లాడుతూ సైన్స్ ఒలంపియాడ్ ఫెడరేషన్ ద్వారా 70 దేశాల్లో నిర్వహించే ఐ ఎస్ ఓ ఐ ఎం ఈ ఎన్ ఎస్ ఓ వంటి నేషనల్ సైన్స్ ఒలంపియాడ్ పోటీల్లో శ్రీ వివేకానంద హై స్కూల్ విద్యార్థులు పాల్గొని అత్యున్నత స్థాయి పురస్కారాన్ని పొందడమే కాకుండా మూడు గోల్డ్ మెడల్స్ 8 కి పైగా ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలంపియాడ్ నేషనల్ ఒలంపియాడ్స్ లో జాతీయస్థాయి ప్రశంసా పత్రాలు విద్యార్థుల ప్రతిభ పాటలకు సంబంధించిన సర్టిఫికెట్లను అందజేయడం జరిగిందన్నారు. రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు చల్లా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో శ్రీ వివేకానంద హై స్కూల్ స్థాపించి ఎంతోమంది గ్రామీణ విద్యార్థులను జాతీయస్థాయికి తీసుకెళ్లాల ప్రతిభను వెలికితీస్తూ నేషనల్ ఒలంపియాడ్ పరీక్షలలో గోల్డ్ మెడల్స్ సాధించేలా కృషి చేసిన ఆర్ఎస్ఆర్ గోపాల్ ని అభినందించారు. భవిష్యత్తులో కాంపిటీటివ్ ఎగ్జామ్స్ ని తట్టుకునేలా ఇలాంటి పరీక్షలు విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉంటాయన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ పిల్లలను జాతీయస్థాయి ఒలంపియాడ్ పరీక్షల్లో గోల్డ్ మెడల్స్ ప్రశంసా పత్రాలు వచ్చేలా కృషిచేసిన వివేకానంద పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు రాయపాటి శ్రీదేవి ఉపాధ్యాయులు బాలకృష్ణ మా షాజహాన్ సురేంద్ర రామస్వామి హబీబుల్లా విజయ్ నారాయణ చారి జయలక్ష్మి చంద్రకళ గాయత్రి నసీమా పుష్పలత రాణి శ్రీలక్ష్మి తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నిన్ను నీవు నమ్ముకుంటే ఏ పరీక్ష అయినా సులభమే

- కాంగ్రెస్ పార్టీమండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు



**నేటి సాక్షి-మేడిపల్లి:** విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించాలి మేడిపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ స్టెసనరీ ని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, అందించారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్, రేపటినుండి జరగబోయే పరీక్షల్‌నిన్ను నీవు నమ్ముకుంటే ఏ పరీక్ష అయినా సులభమే అవుతుంది క్రమశిక్షణ తో ఉంటు ప్రతి విద్యార్థి 100%మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటూ మిరు చదువుతున్న పాఠశాలలకు ఉపాధ్యాయులకు మి తల్లి తండ్రులు కు మంచి పేరు తేవాలంటూ విద్యార్థులకు సూచించారు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు గత రెండు సంవత్సరాలుగా సుమారు 400 వందల మంది విద్యార్థులకు ఎగ్సామ్స్‌కి కావలసిన ప్యాడ్స్ మరియు స్టెస్నరీని అందిస్తున్న చేపూరి నాగరాజు గారిని వారి కుంటుంబ సభ్యుల ను అభినందిస్తూ భవిషత్తులో మరెన్నో మంచిపనులు చేయాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బలగం రాజేష్,ప్యాక్ డైరెక్టర్ గడ్డం శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపు రాజారెడ్డి, యువ నాయకులు మధుకర్, చందు, నవీన్, రాజేందర్, హన్మశీడ్లు, ఆశోక్, శ్యామ్, మల్లేష్, శ్రీనివాస్,భూమేష్,శ్రీనివాస్, రామస్వామి, సురేష్, నరేష్, ప్రిన్సిపల్ మేడమ్స్ నాగసుధారాణి, యస్ ఓ. నిషత్, షాహిదా, గంగజల, రాజుకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

## సర్పంచ్ వేమూరి సతీష్ కుమాం



**నేటి సాక్షి ..చిలుకూరు:** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మత సామరస్యానికి ప్రతికని చిలుకూరు మండలం రామాపురం సర్పంచ్ వేమూరి సతీష్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా రామాపురం గ్రామంలో ముస్లిం సోదరులు ,సోదరిమణులకు సతీష్ కుమార్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో వారు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. రంజాన్ పండుగ వారి జీవితాలలో సుఖసంతోషాలను నింపాలని ఆ అల్లాహ్ ను కోరుకుంటున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు సభ్యులు గన్నా కోటేశ్వర వర్మ,ముస్లిం సోదరులు షేక్ అబ్దుల్ నభి, షేక్ మస్తాన్, పాషామియా, అజీజ్ మియా, గౌస్మియా, రంజాన్ అలీ, షేక్ మీరా (బిఆర్ఎస్),జానిమియ, నజీర్, ప్రభుత్వ ఉద్యోగులు షేక్ మస్తాన్, జబ్బార్, రఫి, సాదె నాగేశ్వరరావు, దూదిపాళ్ళ వెంకటేష్ మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు

# పదవతరగతి పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి



మండల విద్యాధికారి ఆకుల లక్ష్మీ నర్సయ్య

**నేటి సాక్షి-మేడిపల్లి :** మేడిపల్లి మండలం మండల కేంద్రం పరిధిలోని రెండు(02) సెంటర్లలో మార్చి 14, 2026 నుండి ప్రారంభమయ్యే ఎస్సెస్సీ పబ్లిక్ పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని మండల విద్యాశాఖ అధికారి ఆకుల లక్ష్మీనర్సయ్య తెలిపారు. పరీక్షలు సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు మండలంలోని ప్రతి పరీక్షా కేంద్రంలో ఫర్నిచర్, విద్యుత్, సీసీ కెమెరాలు, సీటింగ్ ప్లాన్ ప్రదర్శన, సరిపడ లైటింగ్, ఫ్యాన్లు తాగునీటి సదుపాయాలు కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ప్రాథమిక సౌకర్యాలు సిద్ధం చేసినట్లు తెలిపారు. అలాగే పరీక్షల నిర్వహణలో పాల్గొనే చీఫ్ సూపరింటెండెంట్లు (సిఎస్), డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు (డి ఓ) ఇన్విజిలేటర్లు తమ విధులను కచ్చితంగా పాటిస్తూ సమయానికి హాజరై పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ప్రశ్నాపత్రాల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పరీక్షా నియమాలను కఠినంగా అమలు చేయాలని, మాల్ ప్రాక్టీసులను పూర్తిగా నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకుని హాల్ టికెట్ తప్పనిసరిగా తీసుకువచ్చి పరీక్షా నియమాలను పాటిస్తూ ప్రశాంతంగా పరీక్షలు రాయాలని మండల విద్యాశాఖ అధికారి సూచించారు.



# ప్రజా ప్రభుత్వంతోనే పల్లెలు అభివృద్ధి చెందుతాయి

**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్:** బెజ్జూర్ మండలం ఉట్ సారంగపల్లి గ్రామ సర్పంచ్ ఎనుక శ్రీహరి మరియు లంబాడీ గూడ సర్పంచ్ ధారావత్ కవిత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికయ్యారు మరియు వార్డు సభ్యులు పలువురు గ్రామస్తులు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఇచిన హామీలు నెరవేరాలన్న గ్రామాలు అభివృద్ధి చెందాలన్న అది కేవలం కాంగ్రెస్ పార్టీ వల్లే సాధ్యమని కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు అర్షద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

# తల్లిదండ్రుల మృతితో మనస్తాపం..యువకుడి మృతి

**నేటి సాక్షి - మెట్‌పల్లి,( రాధారపు నర్సయ్య ):** మెట్‌పల్లి పట్టణంలో తల్లిదండ్రుల మృతితో తీవ్ర మనస్తాపానికి గురైన ఓ యువకుడు గడ్డి మందు తాగి ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన చోటుచేసుకుంది. మెట్‌పల్లి పట్టణానికి చెందిన బాస అక్షయ్ (24) ఇటీవల తల్లిదండ్రులు మరణించడంతో అక్షయ్ తీవ్రంగా మానసికంగా కృంగిపోయి ఒంటరితనాన్ని తట్టుకోలేకపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో జీవితంపై విరక్తి చెంది తీవ్ర మనస్తాపానికి గురయ్యాడని తెలిసింది. ఈ క్రమంలో మార్చి 10వ తేదీ సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో అక్షయ్ గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే అతడిని చికిత్స నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అక్షయ్ మార్చి 12వ తేదీ సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుని పెద్దనాన్న కొడుకు భాస మాధవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు మెట్‌పల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ పి. కిరణ్ కుమార్ తెలిపారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఏపీడబ్ల్యూజేఎఫ్ రాజీలేని పోరాటం



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి:** జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నట్లు రాయలసీమ జిల్లాల ఇన్‌చార్జ్ కవరకుంట్ల జయరాజ్ తెలిపారు. మదనపల్లెలో శనివారం జరిగిన అన్నమయ్య జిల్లా కన్వీనింగ్ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జర్నలిస్టులకు పెండింగ్‌లో ఉన్న ఇంటి స్థలాలు, మీడియా కమిషన్ ఏర్పాటు, పెన్షన్ సౌకర్యం, జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య వంటి హక్కుల సాధనకు ఏపీడబ్ల్యూజేఎఫ్ నిరంతరం పోరాటాలు కొనసాగిస్తోందని ఆయన చెప్పారు. మార్చి 4న నిర్వహించిన "చలో విజయవాడ" కార్యక్రమంలో వేలాదిమంది జర్నలిస్టులు పాల్గొని హక్కుల కోసం గళమెత్తారని తెలిపారు. ఆ కార్యక్రమానికి హాజరైన సమాచార శాఖ మంత్రి పార్థసారథి జర్నలిస్టుల సమస్యలపై సానుకూలంగా స్పందించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంస్థాగతంగా ఏపీడబ్ల్యూజేఎఫ్‌ను బలోపేతం చేయాలని నాయకత్వానికి పిలుపునిచ్చారు. మార్చి 31న మదనపల్లె నగరంలో అన్నమయ్య జిల్లా తొలి మహాసభ నిర్వహించాలని సమావేశం తీర్మానించింది. సభకు మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రతిపక్ష నాయకులను ఆహ్వానించాలని నిర్ణయించారు. కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ రమేష్ బాబు, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా కన్వీనర్ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో కో-కన్వీనర్లు రామకృష్ణ రెడ్డి, నాగరాజు, హిదాయతుల్లా, శ్రీనివాసులు, జాకీర్, చంద్రతో పాటు షేక్ సలీం, గిరిశేఖర్, సైఫుల్లా, డా. తల్లా శ్రీనివాసులు, మంజునాద్, కార్తీక్, రవి తేజ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తూ సంక్షేమ కార్యక్రమాలు అమలు

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**రాబోయే 3 సంవత్సరాలలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారానికి 99 రోజుల కార్యక్రమం చేపట్టాం**

**తిరుమలాయపాలెం మండలం దమ్మాయి గూడెంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి, జిల్లా కలెక్టర్**



**నేటి సాక్షి తిరుమలాయపాలెం,(రుద్రరాజు):** రాష్ట్రంలో ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తూ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిహౌశుక్రవారం తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి 2 సంవత్సరాల మూడు నెలలు గడిచిందని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ అభివృద్ధి పనులను కొనసాగిస్తున్నామని తెలిపారు.

గ్రామాలు, పట్టణాలలో రోడ్లు, డ్రైయిన్లు ఇతర మౌళిక వసతుల కల్పన పనులు ప్రాధాన్యతతో చేపట్టామని, క్షేత్ర స్థాయిలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం 99 రోజుల కార్యక్రమం చేపట్టిందని అన్నారు. దమ్మాయిగూడెం గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్య శనివారం వరకు పరిష్కారం అవుతుందని అన్నారు.

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికే నూతన రేషన్ కార్డులు జారీ, 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా వంటి అనేక హామీలను అమలు చేశామని అన్నారు. ఏప్రిల్ నెలలో మరో విడత ఇందిరమ్మ ఇండ్లు ప్రజలకు మంజూరు చేస్తామని, రాబోయే మూడు సంవత్సరాలలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు అందించే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుందని మంత్రి తెలిపారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా దమ్మాయిగూడెం గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని మంత్రి తెలిపారు.

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజా పాలన -ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల పాటు చేపట్టాల్సిన వివిధ కార్యక్రమాలపై ప్రజాప్రతినిధులకు శిక్షణ అందించామని, మొదట గ్రామంలో పారిశుద్ధ్య పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్ పై దృష్టి సారించినట్లు కలెక్టర్ తెలిపారు.


గ్రామ పంచాయతీకి విడుదలైన నిధులు వినియోగిస్తూ 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా రోడ్లను క్లిన్ చేయడమే కాకుండా అంగన్వాడీ కేంద్రాలు ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలను కూడా శుభ్రం చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్,

తహసీల్దార్ విల్సన్, ఎంపీడీఓ సిలారు సాహెబు, సర్పంచ్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు వాటర్ కూలర్ విరాళం

**ఎండపల్లి విద్యార్థులకు 'లైన్స్ క్లబ్' మద్దతు**



**నేటి సాక్షి, ఎండపల్లి:** మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఉమ్మడి జిల్లా లయన్స్ క్లబ్ గవర్నర్ సింహరాజు కోదండరాములు వాటర్ కూలర్‌ను విరాళంగా అందజేసి సేవాగుణాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ సమాజ సేవే లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యం అని, విద్యార్థులకు శుద్ధమైన తాగునీరు అందించడం ద్వారా పాఠశాల ఆరోగ్య పరిరక్షణకు సహకరిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా పాఠశాలకు అవసరమైన మద్దతును అందిస్తామన్నారు. ప్రధానోపాధ్యాయుడు దాశెట్టి రవీందర్ రెడ్డి, లయన్స్ క్లబ్ ద్వారా విద్యార్థుల ఆరోగ్యం కోసం శుద్ధమైన త్రాగునీరు కోసం వాటర్ కూలర్ విరాళం అందించినందుకు పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మారం సునీత- జలేంధర్ రెడ్డి, మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ, లయన్స్ క్లబ్ జిల్లా సభ్యులు సామ ఎల్లారెడ్డి, రీజియన్ చైర్మన్ డా.కామణి శ్రీనివాస్, జోనల్ చైర్మన్ డా. పి.మునీందర్ రెడ్డి, లయన్స్ క్లబ్ రాజారాంపల్లి అధ్యక్షుడు సత్యనారాయణ రావు, కార్యదర్శి దుంపేట తిరుపతి, ఉపాధ్యక్షులు తుమ్మల రమణ రెడ్డి, కోశాధికారి జీరెడ్డి మహేందర్ రెడ్డి, సభ్యులు నందిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో కూడిన విద్యను సాధించాలి

**జిల్లా కాంగ్రెస్ నాయకులు బండి జగదీష్.**



**నేటిసాక్షి న్యూస్,ఖమ్మం ( రుద్రరాజు ):** మండలంలోని కె.జి.బి.వి. పాఠశాలలో 10వ తరగతి పరీక్షకు హాజరవుతున్న 55 మంది విద్యార్థినిలకు పరీక్ష ఫ్యాడు లు పెన్నులు స్కేలు సామగ్రిని అందజేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు, మాజీ రూరల్ మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు బండి జగదీష్, రూరల్ మండల కాంగ్రెస్ నాయకులు పప్పుల రమణ అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు విలువలతో కూడిన విద్యని అభ్యసించినప్పుడే, మంచి మార్కులు తెచ్చుకొని, మీరు కోరుకున్న లక్ష్యాన్ని చేరుకొని మీ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, మంచిపేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. అలాగే పేద విద్యార్థులకు ప్రభుత్వం నాణ్యమైన విద్యా, వసతిసౌకర్యాలను అందిస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మీ భవిష్యత్తుకు మంచి పునాదులు ఏర్పరచుకోవాలని ప్రతి ఒక్కరూ ఈ పాఠశాల ద్వారా మంచి గౌరవప్రదమైన హోదాలో ఉండాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులకు దీవెనలను అందించి మంచిగా చదివే పేద విద్యార్థులకు మా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియపరిచారు . ఈ కార్యక్రమంలో మీసాల నాగేశ్వరరావు , కందుల భాస్కర్ , పాఠశాల స్పెషల్ ఆఫీసర్ రమా కుమారి , పాఠశాల ఉపాధ్యాయినిలు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కన్నోజు రవీంద్ర బాబు జ్ఞాపకం పరీక్ష ప్యాడ్స్, పెన్నులు పెన్సిల్ స్కేల్స్ పంపిణీ




**నేటిసాక్షి, తిరుమలాయపాలెం (రుద్రరాజు ):** తిరుమలయపాలెం మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సమయం లో ఉపయోగపడే విధంగా పరీక్ష ప్యాడ్స్, పెన్నులు స్కేల్స్ పంపిణీ మండల పరిధిలోని వెదుళ్ల చెరువు గ్రామానికి చెంది న తిరుమలాయపాలెం భవాని హోటల్ అధినేత కన్నోజు రవీంద్రబాబు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు కన్నోజు శ్రీనివాసరావు ఆధ్వర్యం లో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్ లు పిన్నులు పంపిణీ చేశారు అంగన్వాడి పిల్లలకు పలకలు పంపిణీ తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని అంగన్వాడి వన్ సెంటర్లో పిల్లలకు కన్నోజు రవీంద్రబాబు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు కన్నోజు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అంగన్వాడి పిల్లలకు పలకలు బలపాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా తిరుమలాయపాలెం భవాని హోటల్ యజమాని కన్నోజు శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు బోర్డు పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు, విజయ కుమారి కన్నోజు శ్రీనివాసరావు అంగన్వాడి టీచర్ ఇప్పల గీత, చీమ రామకృష్ణ ఉపాధ్యాయులు, విద్యార్థులు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎస్ఎస్సి పరీక్షలు



**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** గున్నేరువరం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సమావేశం నిర్వహించినారు. సమావేశానికి హాజరైన ఇన్విజిలేటర్లను ఉద్దేశించి చీఫ్ సూపరింటెండెంట్ మహేశ్వర్ మాట్లాడుతూ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించబడేలా ప్రతి ఒక్క ఇన్విజిలేటర్ సహకరించాలని కోరారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఎలాంటి మాస్ కాపీయింగ్ కు తావు లేకుండా విధులు నిర్వహించాలని సూచించారు. పరీక్షా కేంద్రంలో అవసరమైన మౌలిక వసతులు అన్నిటిని కల్పించినట్టుగా తెలిపినారు. అదేవిధంగా ఏ విద్యార్థికైనా ఇబ్బంది ఎదురైనట్లయితే అత్యవసర చికిత్స అందించడానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ఏఎన్ఎం కూడా అందుబాటులో ఉన్నట్లుగా తెలియజేసినారు. విద్యార్థులు ఉదయం 8 గంటల వరకు చేరుకోవాలని ఇన్విజిలేటర్లు కూడా సమయపాలన ఖచ్చితంగా పాటించాలని సూచించినారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంటల్ ఆఫీసర్ శ్రీనివాస్ లతో పాటుగా ఇన్విజిటేర్లు శ్రీమతి రజిత శ్రీలత అమర్నాథ్ యాదవ్ మల్లేశం కిరణ్ ఇఫ్తకార్ అలీ తదితరులు పాల్గొన్నారు

# పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**మండల ఎస్సై హనుమాన్ నాయక్**



**నేటి సాక్షి-చిలుకూరు ( మొక్క వెంకన్న గౌడ్):** చిలుకూరు మండల కేంద్రం పరిధిలోని రెండు(02) సెంటర్లలో మార్చి 14, 2026 నుండి ప్రారంభమయ్యే ఎస్సెస్సీ పబ్లిక్ పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని మండల ఎస్సై హనుమాన్ నాయక్ తెలిపారు. పరీక్షలు సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు మండలంలోని ప్రతి పరీక్షా కేంద్రంలో ఫర్నిచర్, విద్యుత్, సీసీ కెమెరాలు, సీటింగ్ ప్లాన్ ప్రదర్శన, సరిపడ లైటింగ్, ఫ్యాన్లు తాగునీటి సదుపాయాలు కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ప్రాథమిక సౌకర్యాలు సిద్ధం చేసినట్లు తెలిపారు.అలాగే పరీక్షల నిర్వహణలో పాల్గొనే చీఫ్ సూపరింటెండెంట్లు (సిఎస్), డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు (డి ఓ) ఇన్విజిలేటర్లు తమ విధులను కచ్చితంగా పాటిస్తూ సమయానికి హాజరై పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ప్రశ్నాపత్రాల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పరీక్షా నియమాలను కఠినంగా అమలు చేయాలని, మాల్ ప్రాక్టీసులను పూర్తిగా నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకుని హాల్ టికెట్ తప్పనిసరిగా తీసుకువచ్చి పరీక్షా నియమాలను పాటిస్తూ ప్రశాంతంగా పరీక్షలు రాయాలని మండల ఎస్సై హనుమాన్ నాయక్ సూచించారు..

# నిరుపేదల సొంతింటి కల సాకారం


**నియోజక వర్గ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్**



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ :** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల సొంతింటి కలను నిజం చేస్తోందని ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎన్జీఓ కాలనీలో లబ్ధిదారులు బాలే రావు రేణుక బాయి. భారత్ దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటిని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ డిసిసి అధ్యక్షుడు విశ్వప్రసాద్, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ అబ్దుల్లా, మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ, మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గౌడ్ , పట్టణ అధ్యక్షుడు రప్పు,లబ్ధిదారులతో కలిసి ఆయన రిబ్బన్ కట్ చేసి గృహ ప్రవేశం చేయించారు. అనంతరం శ్యామ్ నాయక్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు అందుతుందని హామీ ఇచ్చారు. త్వరలోనే రెండు, మూడు విడతల్లో మరిన్ని ఇళ్లు మంజూరు కానున్నాయని, పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యూఐ జిల్లా నాయకుడు ఆసిఫ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు వైరగడే గోవింద్, నిఖిల్,ఆసిఫ్, సఫాన్ పార్టీ కార్యకర్తలు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కోటకొండలో ముగిసిన మెగా ఉచిత వైద్య శిబిరం....

**డాక్టర్ నర్సింగ్ రావు.....**



**నేటి సాక్షి నారాయణపేట, (ఇమామ్ సాబ్):** నారాయణపేట మండలశీ కోటకొండ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కోటకొండ గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైందని తెలియజేశారు డాక్టర్ నర్సింగ్ రావు, ఉదయం 10 గంటలకు గ్రామ సర్పంచ్ ఈ.వెంకట్ రాములు గౌడ్, ఉప సర్పంచ్ చెన్నప్ప యాదవ్, గ్రామపంచాయతీ కార్యదర్శి చాణిక్య రెడ్డి, వార్డు మెంబర్ పేరపళ్ళ రఫీ, కాశీనాథ్, ఎడ్ల రాజు ప్రభంజన్ రావు, రామకృష్ణ, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు వార్డు మెంబర్లు కలిసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు, అనంతరం ప్రజలకు వైద్య శిబిరంలో ఏ రకమైన వైద్యం అందిస్తున్నారో డాక్టర్ల దగ్గరికి వెళ్లి ప్రజాప్రతినిధులు డాక్టర్లు పరిశీలించారు, కోటకొండ గ్రామంలో ఇలాంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం నిజంగా గొప్ప విషయమని ప్రజలందరూ కూడా ఇలాంటి ప్రభుత్వ వైద్యం క్యాంపులను ఉపయోగించుకొని తమ ఆరోగ్యాన్ని మెరుగుగా ఉంచుకోవాలని వారు ప్రజలకు సూచించారు, ప్రభుత్వాలు ప్రభుత్వ డాక్టర్లు ప్రజల కోసమే ఉంటారని వారితో వైద్యం చేయించుకోవడం మన బాధ్యత అని ప్రజలకు, సూచించారు, ఉచిత మెగా వైద్య శిబిరంలో ఎన్నో రకాలైన రోగాలకు టెస్టులు చేసి వారికి ఇక్కడే మందులు ఇవ్వడం జరుగుతుందని డాక్టర్ నర్సింగ్ రావు వారికి,తెలియజేశారు. డెంటల్ గైనలజిస్ట్, జనరల్ మెడిసిన్స్, ఈఎన్టి ప్రత్యేక డాక్టర్ల బృందం క్యాంపులో ప్రజలకు టెస్టులు చేసి వారికి ఇక్కడే మందులు ఇవ్వడం జరిగిందని అన్నారు, ఓపి 100 నుంచి 150 మంది ఓపీ నమోదు అయ్యింది,, ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని తాజా మాజీ ప్రతినిధులు డాక్టర్లు , మొహమ్మద్ మంజూర్, డాక్టర్ చందన, డాక్టర్ శృతి, డాక్టర్, విరోజా, డాక్టర్ వినోద్, సూపర్వైజర్ సరస్వతి, ల్యాబ్ టెక్నీషియన్ దశరథ్, ఏఎన్ఎం లు అనురాధ, సావిత్రమ్మ, అరుణ సుజాత, ఆశ వర్కర్లు రాధిక అంజమ్మ కల్పనా, వెంకటేశ్వరి, జయమ్మ, రేణుక మంజుల, స్టాఫ్ నర్స్ నిర్మల, చుట్టుపక్కల గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

TGTEL/25/A1737 | NETI SAKSHI

బ్రహ్మోత్సవ ఫ్లెక్సీలో 'తక్కళ్లపల్లి గ్రామ సర్పంచ్'కు అవమానం..?

ఫోటో పెట్టి పేరు, హోదా ప్రస్తావించకపోవడంపై విమర్శలు

ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన సర్పంచ్‌ను కింద భాగంలో చూపించారంటూ ఆగ్రహం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫ్లెక్సీ

# ఇది కాదా. కులవివక్ష.

**నేటి సాక్షి - కథలాపూర్,( రాధారపు నర్సయ్య ):** జగిత్యాల జిల్లా కథలపూర్ మండలం తక్కలపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ బోర్డు వివాదానికి దారితీసింది.!గ్రామ సర్పంచ్ ఫోటోను 'అగ్రవర్ణాల వారి కాళ్ల కింద' భాగంలో ఉంచి, అతని పేరు,హోదా ప్రస్తావించకపోవడంపై గ్రామంలో చర్చానీయాంశమైంది. ఈ ఘటనను కొందరు అవమానకరంగా అభివర్ణిస్తూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.!

### 'తక్కళ్లపల్లి'లో ఫ్లెక్సీపై వివాదం.!

తక్కలపల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వాహకులు భారీ ఫ్లెక్సీ బోర్డులను ఏర్పాటు చేశారు. అయితే వాటిలో ఒక ఫ్లెక్సీలో గ్రామ సర్పంచ్ ఫోటోను మాత్రమే 'కాళ్ల కింద' భాగంలో ఉంచి, పేరు-హోదా ప్రస్తావించకపోవడం గ్రామస్తుల దృష్టిని ఆకర్షించింది. సాధారణంగా ప్రజాప్రతినిధుల ఫోటోలతో పాటు వారి పేరు, పదవిని ప్రస్తావించడం ఆనవాయితీగా ఉండగా, ఇక్కడ అది లేకపోవడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

### 'దళిత' సర్పంచ్‌పై అవమానమన్న ఆరోపణలు

గ్రామ సర్పంచ్ 'దళిత సామాజిక' వర్గానికి చెందిన వ్యక్తి కావడంతోనే, కావాలనే ఇలా చేశారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఇతరుల పేర్లు, హోదాలు స్పష్టంగా ఉండగా సర్పంచ్ వివరాలు లేకపోవడం ఉద్దేశపూర్వకమేనని కొందరు గ్రామస్తులు అంటున్నారు. ప్రజాప్రతినిధిని పాదాల కింద ఉన్నట్టుగా కింద భాగంలో చూపించడం కొత్త రకమైన అవమానంగా భావిస్తున్నామని వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

### సోషల్ మీడియాలో వైరల్

ఈ ఫ్లెక్సీకి సంబంధించిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీనిపై గ్రామస్తులు, నెటిజన్లు వివిధ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కొందరు నిర్వాహకుల నిర్లక్ష్యంగా చూస్తుండగా, మరికొందరు ఇది సామాజికంగా అవమానించే చర్యగా విమర్శిస్తున్నారు.

### స్పష్టత ఇవ్వాలని డిమాండ్

ఈ ఘటనపై ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన నిర్వాహకులు




వెంటనే స్పందించి వివరణ ఇవ్వాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రజాప్రతినిధుల గౌరవాన్ని కాపాడే విధంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## పదోతరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నుల పంపిణీ

**నేటి సాక్షి - మెట్‌పల్లి,( రాధారపు నర్సయ్య ):** పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ప్రోత్సాహం అందించేందుకు మెట్ పల్లి పట్టణంలో ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. 10వ తరగతి వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మెట్ పల్లి పట్టణంలోని 15వ వార్డు చావిడి వద్ద ఉన్న ఉర్దూ మీడియం పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు 15వ వార్డు కౌన్సిలర్ అరిగెల అనూష - రాకేష్ సైనిక్ ఫౌండేషన్‌తో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సైనిక్ ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు అరిగెల రాకేష్ మాట్లాడుతూ విద్య నేటి సమాజంలో ఎంతో ముఖ్యమని తెలిపారు. చదువుతోనే వ్యక్తి జీవితంలో ముందుకు సాగి సమాజంలో గౌరవాన్ని పొందగలడని అన్నారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రణాళికాబద్ధంగా చదివి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని సూచించారు.ఇదే సందర్భంగా రంజాన్ మాసం ప్రారంభం కావడంతో ముస్లిం విద్యార్థులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటూ తమ లక్ష్యాలను




సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అరిగెల రాకేష్‌తో పాటు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, స్థానికులు పాల్గొన్నారు. విద్యార్థులకు అవసరమైన సహాయాన్ని అందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

## మెట్‌పల్లిలో జువెలర్స్ షాపులో చోరీ.!




- తాళాలు పగులగొట్టి షాపులోకి ప్రవేశించిన దొంగలు
- 20 గ్రాముల బంగారం, రూ. లక్ష నగదు అపహరణ
- సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

**నేటి సాక్షి - మెట్ పల్లి,( రాధారపు నర్సయ్య ):** మెట్‌పల్లి పట్టణంలో శుక్రవారం తెల్లవారుజామున 'రవి కుమార్ జువెలర్స్' షాపులో చోరీ ఘటన చోటుచేసుకుంది. షాపు తాళాలను పగులగొట్టి లోపలికి ప్రవేశించిన దొంగలు బంగారం, నగదు అపహరించడంతో స్థానికంగా కలకలం రేగింది. మెట్‌పల్లి పట్టణంలోని గ్రంథాలయం రోడ్డులో గల రవికుమార్ జువెలరీ షాపులో దొంగలు చోరీకి పాల్పడ్డారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం షాపు పట్రాను పగులగొట్టి లోపలికి ప్రవేశించిన దొంగలు అక్కడ ఉన్న బంగారు నగలను అపహరించారు. తెల్లవారుజామున ఈ ఘటన జరిగినట్లు అనుమానం వ్యక్తమవుతోంది. షాపు సెంటర్ తెరిచి ఉన్న సమయంలో స్థానికులు తాళం పగిలి ఉండటాన్ని గమనించి వెంటనే షాపు యజమానికి సమాచారం అందించారు. దీంతో అక్కడికి చేరుకున్న యజమాని పరిశీలించగా దాదాపు 20 గ్రాముల పైగా బంగారం దొంగిలించినట్లు గుర్తించారు. అదనంగా సుమారు లక్ష రూపాయల నగదు కూడా అపహరించినట్లు తెలిపారు. ఈ ఘటనపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. షాపులో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలిస్తూ దొంగలను గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఘటనపై పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## సరస్వతీ శిశు మందిర్‌లో స్వపరిపాలన దినోత్సవం





### విలువలతో కూడిన నైతిక విద్య, వికాస అభివృద్ధి శ్రీ సరస్వతీ శిశు మందిర్ తోనే సాధ్యం....ప్రధానోపాధ్యాయులు రవికుమార్


**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని "శ్రీ సరస్వతీ శిశు మందిర్" లో శుక్రవారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగ పాఠశాల చిన్నారులు వివిధ వేషధారణలో చక్కగా రాణించారు. ముఖ్యమంత్రిగా, విద్యాశాఖ మంత్రిగా, కలెక్టర్ గా, జిల్లా విద్యాశాఖ అధికారిగా, ఎంఈఓ తో పాటు ఉపాధ్యాయులుగా చిన్నారులు చక్కగా తమ పాత్రలను పోషించి, కోలాహలంగా సెల్ఫ్ డే ను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవికుమార్ మాట్లాడుతూ, విలువలతో కూడిన నైతిక విద్య వికాస అభివృద్ధి కోసం శ్రీ సరస్వతి విద్యా నిలయాలు పనిచేస్తున్నాయన్నారు. విద్యతోపాటుగా సమాజ పోషణ, కుటుంబాలతో సంపర్కాలు, మారుతున్న కాల పరిస్థితులకు అనుగుణంగా విద్యా వికాసానికి తమ పాఠశాల పునాది వేస్తుందన్నారు. ఆంగ్ల భాష నైపుణ్య వికాసం కోసం ప్రత్యేక శిక్షణను ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం వివిధ వేషధారణలో అలరించిన చిన్నారులకు బహుమతులను అందించారు. ముఖ్యమంత్రిగా తల్లం అకుల్, విద్యాశాఖ మంత్రిగా రిషిక, కలెక్టర్ గా తల్లం మహదేవ్, డీఈఓ గా శివమాన్ సింగ్, ఎంఈఓ గా హాసినిలు చక్కగా రాణించాలన్నారు. కార్యక్రమంలో మాతాజీలు నాగమణి, స్వాతి, మానస, శ్రావణి, జయ, నాగలక్ష్మి, సత్యవతి, పార్వతి, పాఠశాల కార్యాలయ ప్రముఖ్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## బొజ్జగూడెం తండా కోదండరామ స్వామి ఆలయ కమిటీ ఎన్నిక



**నేటి సాక్షి అనంతగిరి:** సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల పరిధిలోని బొజ్జగూడెం తండా గ్రామ శ్రీ కోదండరామ స్వామి ఆలయ నూతన కమిటీనీ శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా ధారావత్ రమేష్,వైస్ చైర్మన్‌గా ధారావత్ లచ్చిరాం, ట్రెజరీగా గుగులోతు రవి,కార్యదర్శిగా ధారావత్ ఠాగుర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేవాలయ కమిటీ సభ్యులుగా ధారావత్ శంకర్ (మేస్త్రి), భూక్యా మత్రు,ధారావత్ సుక్యా, ధారావత్ సైదులు, మండాన్ బాబు, మండాన్ బాలాజీ, భానోత్ రాజేష్, ధరావత్ సైదులు, భానోత్ సైధా, ధారావత్ బాలాజీ, ధారావత్ సూక్యా, గుగులోతు వస్రాం, ధారావత్ వెంకట్రాం, గుగులోతు హరియా, ధారావత్ వీరన్న, ధారావత్ రాజీవ్, ధారావత్ రామ, భానోత్ కీసు, ధారావత్ కృష్ణా, ధారావత్ వినోద్,భానోత్ రెడ్యా, ధారావత్ నాగేంద్ర, ధారావత్ రాంకోటి, వాంకడోతు గొబ్రీ, ధారావత్ శేఖర్,ధారావత్ రాంప్రసాద్, ధారావత్ రాము, మాళి తులసిరాం, ధారావత్ రామోజీ, భానోత్ హరియ లను ఎన్నుకున్నారు.ఈ చైర్మన్ ధారావత్ రమేష్ మాట్లాడుతూ కోదండరామస్వామి ఆశీస్సులతో దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రానున్న సీతారామచంద్రస్వామి కల్యాణం కమిటీ సభ్యుల సహకారంతో అంగరంగవైభవంగా నిర్వహిస్తామని అన్నారు. అదేవిధంగా సుమారు70 లక్షల విలువ చేసే 12 కుంటల స్థలాన్ని ఆలయం కోసం దానం చేసిన ఆలయ స్థల దాత మాజీ సర్పంచ్ భానోత్ వెంకటేశ్వర్లు లక్ష్మిభాయి దంపతులు, వారి కుటుంబ సభ్యులకు ఆయన కమిటీ తపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## మొల్ల స్ఫూర్తితో మహిళలు ఉన్నత విద్యలో ముందుకు రావాలి



**నేటి సాక్షి గజ్వేల్:** సుప్రసిద్ధ తెలుగు కవయిత్రి అటుకూరి మొల్ల స్ఫూర్తితో కుమ్మరి కులానికి చెందిన మహిళలు చదువులో ముందంజలో ఉండి ఉన్నత స్థానాలను అధిరోహించాలని గజ్వేల్ మండల కుమ్మరి సంఘం అధ్యక్షుడు నాగపురి బాబు అన్నారు. గజ్వేల్ పట్టణంలో కవయిత్రి మొల్ల జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగపురి రమేష్, గజ్వేల్ మండల అధ్యక్షుడు నాగపురి బాబు మాట్లాడుతూ మొల్ల తెలుగు సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచే కవయిత్రి అని తెలిపారు. సాధారణ కుటుంబంలో జన్మించినప్పటికీ తన ప్రతిభతో మొల్ల రామాయణం రచించి తెలుగు సాహిత్యంలో ప్రత్యేక గుర్తింపు పొందిన గొప్ప కవయిత్రి మొల్ల అని పేర్కొన్నారు. ఆమె జీవితం మహిళలకు గొప్ప స్ఫూర్తి అని అన్నారు. కుమ్మరి కులానికి చెందిన మహిళలు కూడా మొల్లను ఆదర్శంగా తీసుకొని విద్యలో రాణించి సమాజంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబం అమ్మాయిల విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి యాదగిరి యూత్ అధ్యక్షుడు నాగపూర్ చందు లతోపాటు సంఘ సభ్యులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కవయిత్రి మొల్లకు ఘనంగా నివాళులు అర్పించారు.

## ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన ప్రజాప్రతినిధులు

"కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం"...ఎమ్మెల్యే బిఎల్ఆర్



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ళను శుక్రవారం ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైనా రెండున్నర సంవత్సరాల లోనే నిరుపేదలకు సన్నబియ్యం, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు, లాంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి, ప్రజా ప్రభుత్వం గా ప్రజల ఆశీర్వాదాలు పొందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్, సర్పంచ్ రాధ రామలింగయ్య యాదవ్, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పశువుల ఆరోగ్య రక్షణకు టీకాలు

గాలికుంటు వ్యాధి నివారణకు చర్యలు



**నేటి సాక్షి, ఎండపల్లి:** మండలం పరిధిలోని చర్లపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచితంగా గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని పశువులను ప్రమాదకర వ్యాధుల నుండి రక్షించేందుకు చేపట్టిన టీకాల కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పడిదం లావణ్య-మొగిలితో కలిసి పశు వైద్యాధికారి డాక్టర్ పి. శ్రీప్రియ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశువుల ఆరోగ్యం కాపాడేందుకు ప్రభుత్వం చేపడుతున్న టీకాల కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాగా 63 ఆవులు, ఎద్లు మరియు 71 గేదెలకు పశు వైద్య సిబ్బంది టీకాలు వేసి, వివరాలను పాడి రైతుల ఆధార్ కార్డు ఆధారంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసి, పశువులకు ప్రత్యేక ట్యాగ్‌లు అమర్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అల్గం తిరుపతి, కార్యదర్శి తిరుపతి రెడ్డి, వార్డు సభ్యుడు జెల్ల శ్రీనివాస్, నాయకులు మెరుగు శ్రీనివాస్, జక్కుల మహేష్, పత్తిపాక శ్రీధర్, మాదాసు శ్రీనివాస్, జంజుపెల్లి నరేష్, సిగిరి మహేష్, బుర్రి మహిపాల్, పశు వైద్య సిబ్బంది ఎస్.రాజేందర్, జి.నవీన్, కుమార్, కె.పి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.